
02-02Pg1exHMNWJQE.qxd:02-02Pg1exHMNWJQE.qxd 01/01/01 10:38 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
2-2-2025 ఆదివారం సంపుటి: 31
సంచిక: 1 పేజీలు: 12 వెల: 8.00
ఒంగోలు,
: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam




**గురజాడ కవిత**

దేశమంటే
మట్టికాదోయ్..
దేశమంటే
మనుషులోయ్..

కవితతో బడ్జెట్ ప్రసంగం ఆరంభించిన విత్త మంత్రి నిర్మలమ్మ




## మధ్యతరగతిపై
# పన్నీటిజల్లు




అనేక బడ్జెట్లలో ఎదురు చూసిన ఆదాయ వర్గాలకు ఒకేసారి పన్నీటి జల్లు కురిసినట్లయింది. రూ.12 లక్షలు దాకా ఆదాయం పన్ను నుంచి మినహాయించడం బడ్జెట్ హైలైట్

## మొత్తం పద్దు 50,65,345 కోట్లు

### వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్మలమ్మ కొత్త బడ్జెట్
### వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట
### రక్షణ రంగానికి పెరిగినకేటాయింపులు
### మౌలిక వనరుల అభివృద్ధి, ఉపాధి కీలకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తం 50,65,345 కోట్లతోకూడిన కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలోప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లు 34,20,408 కోట్లుగా అంచనావేస్తే మూలధన వసూళ్లలో మొత్తం 16,44,936 కోట్లుగా ఉంటున్నట్లు బడ్జెట్‌ప్రకటించారు. మొత్తం వివరాలను పరికిస్తే రెవెన్యూ వసూళ్లు 34,20,409 కోట్లు కాగా, పన్నువసూళ్లు 28,37,409 కోట్లుగా ఉంది. పన్నేతర వసూళ్లు 5,83,000కోట్లు అని ఆర్థికమంత్రి వివరించారు. ఇక మూలధనంపై వసూళ్లు రూ.16,44,936 కోట్లుగా ఉంది. రుణాల రికవరీద్వారా రూ.29వేలకోట్లు, ఇతర వసూళ్ల రూపంలో మొత్తం 47వేల కోట్లు రాగలవని అప్పులు, ఇతర వసూళ్లపరంగా రూ.15,68,936కోట్లు ఉంటాయని అంచనావేసారు. దీనితో మొత్తం ఆదాయవనరులు రూ.50, 65,345కోట్లుగా ఉంటే మొత్తం వ్యయం కూడా 50,65,345కోట్లుగా ఉంది. రెవెన్యూ ఖాతాలో వ్యయం 39,44,255కోట్లు, వడ్డీచెల్లింపులకు రూ.12,76,338 కోట్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. మూలధన ఆస్తులకోసం కేటాయించిన గ్రాంట్లు రూ.4,27,192 కోట్లుకాగా మూలధన ఖాతా వ్యయం 11,21,090 కోట్లుగా ఉంది. దీనితో వాస్తవ మూలధన వ్యయం రూ.15,48,282 కోట్లు అని తేలింది. కాగా రెవెన్యూ లోటు ఇప్పటికీ రూ.5,23,846 కోట్లు అని ఆర్థిక మంత్రి వెల్లడించారు. రెవెన్యూలోటు నికరంగాచూస్తే రూ.96,654కోట్లు ద్రవ్యల లోటు 15,68,936కోట్లు కాగా ఇక ప్రాథమిక లోటు రూ.2,92,598 కోట్లుగా అంచనావేసారు. ఆర్థికలోటును జిడిపిలో4.8శాతంగా అంచనావేసినట్లు ఆర్థికమంత్రి వివరించారు. మార్కెట్లనుంచి

>>2

## రూ.12 లక్షల దాకా
# నోటాక్స్

### స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు
### వేతన జీవులకు భారీ ఊరట
### 7 శ్లాబ్‌లుగా ఐటి వసూళ్ల కేటగిరీలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితులు ఒకేసారి పెంచుతూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అటు వ్యక్తిగత ఆదాయండున్న పౌరులకు, ఇటు వేతన జీవులకకు కూడా భారీ ఊరటనిచ్చారు. కొత్తపన్ను విధానంలో రూ.12 లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని తెలిపారు ప్రామాణిక తగ్గింపుతో కలుపుకుంటే

>>2



| కేటాయింపులు |
| --- |
| రూ. కోట్లలో |
| రక్షణరంగం: రూ.4,91,732 |
| గ్రామీణాభివృద్ధి: రూ.2,66,817 |
| హోంశాఖ: రూ.2,33,211 |
| వ్యవసాయం: రూ.1,71,437 |
| విద్యారంగం: రూ.1,28,650 |
| ఆరోగ్యరంగం: రూ.98,311 |
| పట్టణాభివృద్ధి: రూ.96,777 |
| ఐటి, టెలికాం: రూ.95,298 |
| ఇంధనరంగం: రూ.81,174 |
| పారిశ్రామికరంగం: రూ.65,553 |



| పెరిగేవి | తగ్గేవి |
| --- | --- |
| • పాదరక్షలు • సిగరేట్లు | • ఔషధాలు • మొబైల్‌ఫోన్లు |
| • టీవీలు • స్మార్ట్‌మీటర్లు | • ఇవిలు • దిగుమతి కార్లు |
| • బ్యాటరీలు • పడవలు | • దిగుమతి బస్సులు |
| • పివిసి ఉత్పత్తులు | • బొమ్మల విడిభాగాలు |

# సీమలో ప్రతి ఎకరాకు నీరు

### 2047 నాటికి పేదల రైతు రాష్ట్రమే లక్ష్యం
### ప్రజల కోసం వాట్సప్ గవర్నెన్స్
### నాడు ఐటి, నేడు ఎఐ రంగాలకు చేయూత: సిఎం చంద్రబాబు



శనివారం కడప జిల్లాలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త బ్యూరో కడప ఫిబ్రవరి 1:** మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. గోదావరి - గనకచర్ల ద్వారా గోదావరి జలాలు తరలించి రాయలసీమలోని ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే ఆయన ముందుకు తీసుకెళ్లినట్లు సిఎం చెప్పారు. రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, తాము అధికారంలో ఉండి ఉనింటే హంద్రీనీవా నీటిని ఈ ప్రాంతానికి అందిందిఉండేవారమన్నారు. త్వరలోనే శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు టెండర్లు పిలిచి హంద్రీనీవా పూర్తి చేస్తామన్నారు. 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుని పది లక్షల కోట్లు అప్పు మిగిల్చారని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. వర్క్‌ఫ్రం హోంతో మానవ వనరుల సమర్ధ వినియోగం జరుగుతుందని, భవిష్యత్తులో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ ఇచ్చి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని, ఫలితంగానే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆక్సిజన్ ఇచ్చినట్లు అయిందని అభిప్రాయపడ్డారు. పోలవరం నిర్మాణానికి 12వేలకోట్లు మంజూరు చేయగా అమరావతి, విశాఖ, కొప్పర్తి,

>>2

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐపిఎస్ అధికారి ఎబివి



**విజయవాడ. ఫిబ్రవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కాలాన్ని సైతం క్రమబద్ధీకరిస్తూ జనవరి 28వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా వైఎస్సార్సీపీ హయాంలో ఏబీవీపై రెండు దఫాలుగా జగన్ సర్కార్ సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. 2020 ఫిబ్రవరి 2వ

>>2



## పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో
# 5,936 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి 5 వేల 936 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం అంచనా సవరణకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేందుకు సవరించిన అంచనాల మేరకు రూ.30,436.95 కోట్లతో నిర్మాణానికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో తన బడ్జెట్ ప్రసంగం సందర్భంలో ప్రకటించారు.

అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో 54 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారు. పోలవరం సవరించిన అంచనాలు రూ. 30,436.95 కోట్లకు ఆమోదం తెలిపారు. పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ 12,157.53 కోట్ల రూపాయలుగా కేంద్రం తెలిపింది. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.5936 కోట్లు కేటాయించినట్లు వివరించింది. గతేడాది కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేల కోట్లు కేటాయించింది. పోలవరం ప్రాజెక్ట్‌ను 2028నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ కు మరిన్ని నిధులను కేటాయించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు కేటాయింపు కేంద్ర బడ్జెట్‌లో విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయింపు రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162

>>2



02-02pg2exHMNWJQE.qxd:02-02pg2exHMNWJQE.qxd 01/01/01 10:34 AM Page 1





బడ్జెట్ సందర్భంగా శనివారం ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము



శనివారం పాట్నాలోని ఓ టివి షోరూంలో బడ్జెట్ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రజలు

## ఎపి ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి ఆర్పీ ఠాగూర్

**విజయవాడ.ఫిబ్రవరి1.ప్రభాతవార్తప్రతినిధి,:**ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మాజీ డీజీపీ రామప్రవేశ ఠాగూర్(ఆర్పీ ఠాగూర్) నియమితులయ్యారు.ఆ మేరకు ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖా ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జార చేసారు.ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా ఠాకూర్ విధులు నిర్వహిస్తారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆర్పీ ఠాగూర్ డీజీపీగా పని చేసారు.2018 జూన్ వరకు ఆయన ఏసీబీ డీజీగా వ్యహరించారు.ఆ సమయంలో డీజీపీగా పనిచేస్తున్న మాలకొండయ్య పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో ఠాగూర్‌ను డీజీపీగా చంద్రబాబు నియమించారు. జగన్ ప్రభుత్వంలోను ఆయన ఆర్టీసీ ఎండిగాను పని చేసారు.

# బడ్జెట్ ప్రభావంతో పెరిగేవి.. తగ్గేవి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోపలురాయితీలు, ప్రోత్సాహకాలు ఉండటంతో మార్కెట్లపై ప్రభావంపడుతోంది. దీనితో కొన్ని రకాల వస్తువులధరలు పెరగడం, మరికొన్ని ఉత్పత్తులదరలు తగ్గడం వంటివి సూచిస్తున్నాయి. వచ్చే ఏప్రిల్‌నుంచి ఈ ధరల్లోప్రభావం కనిపిస్తుందని అంచనా. ధరలు పెరిగే వాటిలో ఇంటరాక్టివ్‌ఫ్లాట్‌ప్యానెల్ డిస్‌ప్లేపై సుంకం 10 నుంచి 20 శాతానికి పెంచారు. దీనితో టివిలధరలు పెరుగుతాయి. దేశీయ టెక్స్‌టైల్ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు అల్లికలుదుస్తులపైక స్టమ్స్ సుంకాన్ని పదినుంచి 20శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసమైన పడవలపైనా సుంకాలుపెరిగాయి. పీవీసి ఉత్పత్తుల అంటే పాలి వినైల్‌క్లోరైడ్ ఉత్పత్తులు ఉంటాయి. దిగుమతిచేసుకునే పాదరక్షలు, స్మార్ట్‌మీటర్లుసోలార్ బ్యాటరీలధరలు కూడా పెరిగే అవకాశం ఉంది.

**ధరలు తగ్గే ఉత్పత్తుల్లో..**

కేన్సర్ దీర్ఘకాల వ్యాధులనునయంచేసే 36 రకాల ఔషధాలనుబేసిక్ కస్టమ్స్ డ్యూటీనుంచి పూర్తిగా మినహాయించారు. దీనితో ఈమందులధరలు దిగిరానున్నాయి. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో ఉపయోగించే ఓపెన్‌సెల్స్, ఇతరపరికరాల బేసిక్‌కస్టమ్స్ సుంకాన్ని ఐదుశాతానికి తగ్గించారు. కోబాల్ట్‌పౌడర్, లిథియం అయాన్‌బ్యాటరీ తక్కు, లెడ్, జింక్ సహా 12 రకాల క్రిటికల్‌మినరల్స్‌ను కస్టమ్స్ సుంకంనుంచి మినహాయించారు. ఈవీబ్యాటరీ తయారీలో ఉపయోగించే 35 రకాల ముడిపదార్థాలు, మొబైల్‌ఫోన్ తయారీ బ్యాటరీలో వినియోగించే 28 అదనపు పరికరాలను పన్నుమినహాయింపు జాబితాలోచేర్చారు. దీనితో ఈవీలు, మొబైల్స్ ధరలు తగ్గుతాయి. వెట్‌బ్లూ లెదర్‌ను కస్టమ్స్ సుంకంనుంచి మినహాయించారు. లెదర్ బూట్లు, బెల్ట్‌లు,జాకెట్లధరలు తగ్గుతాయి. శీతలీకరించిన చేపలముక్కలపై కస్టమ్స్‌స ఉంకం 30నుంచి ఐదుశాతానికి తగ్గించారు. నిర్మాణరంగంలో ఉపయోగించే పాలరాయి, ట్రావర్టిన్ వంటివాటిపై కస్టమ్స్ సుంకం 40 శాతం నుంచి 20శాతానికి తగ్గించారు. ముడిగ్రానైట్ ముక్కల గ్రానైట్‌పై సుంకాన్ని 40 నుంచి 20 శాతానికి కుదించారు.ఆహారపదార్థాలు శీతలపానీయాల ఉత్పత్తిలో వినియోగించే సింథటిక్ ఫ్లేవరింగ్ ఉత్పత్తులపై సుంకం 100నుంచి 20శాతానికి తగ్గించారు. దిగుమతిచేసకుఉనే ఖరీదైన కార్లు, ఖరీదైన మోటారుసైకిళ్లు, దిగుమతిచేసకునే వ్యాన్లు, బస్సులు, 1600 సిసిసామర్థ్యం ఉన్న బైక్‌లు, ఎలక్ట్రానిక్ బొమ్మల విడిభాగాలు,ఆ భరణాలు స్వర్ణకారుల ఉత్పత్తులకు ధరలు తగ్గుతాయి.

# సీమలో ప్రతి ఎకరాకు నీరు

>> ఓర్వకల్లు పారిశ్రామిక వాడల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఐటిశాఖ మంత్రి ఆలోచనల నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్ అని, దీని ద్వారా పౌరులకు 161 రకాల సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో వంట చేసేందుకు తన తల్లి పడ్డ కష్టం ఏ ఆడబిడ్డకు రాకూడదన్న లక్ష్యంతోనే దీపం పథకం పెట్టి గ్యాస్ అందించామన్నారు. ప్రస్తుతం మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, అంతేకాకుండా త్వరలోనే తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం అందించే నిధులతో కలిపి 20 వేలు రైతు భరోసా అందిస్తామన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా 4.50లక్షల మందికి ఉద్యోగ అవకాశం లభిస్తుందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగం విస్తరించేందుకు పెద్దపీట వేశానని, అప్పుడు ఐటి అంటే పెద్దగా తెలియకపోగా తనను ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుతం అమెరికన్స్ తలసరి ఆదాయం 60వేల డాలర్లు ఉంటే అక్కడి మన తెలుగువారి తలసరి ఆదాయం 1.20 లక్షల డాలర్లగా ఉంది. అందుకు మనం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల జీతభత్యాలతో పాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామని, పింఛన్లు ఇవ్వడంలో దేశంలోనే ఏపి అగ్రగామిగా ఉందని తెలిపారు. ప్రతి నెలా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం ఏడాదికి 32వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఒకవైపు ఐటి మరోవైపు వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. సీమలో ఉద్యాన పంటలు విరివిగా సాగు చేస్తున్నారని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రాససింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, జెసి రాజేంద్రన్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో 5,936 కోట్లు

>> కోట్లు కేటాయింపు రాష్ట్రంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు కేటాయింపు, రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయింపు. ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఏపీకి సంబంధించి ఇతర రంగాలకు కేటాయింపుపై ఆర్థిక ప్రణాళికలో ప్రస్తావన రాలేదు పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం ఆరంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్"దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుష్యులోయ్" అన్న తెలుగు అభ్యుదయ కవి గురజాడ అప్పారావు రచించిన జాతీయ గీతం "దేశమును ప్రేమించమన్న" లోని చరణాలను ప్రస్తావించారు.అన్ని వర్గాల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగ పాఠంలో ప్రస్తావించారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఐపిఎస్ అధికారి ఎబివి

>> తేదీ నుంచి 2022 ఫిబ్రవరి 7వ తేదీ వరకూ మొదటి సారి, రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరోసారి సస్పెన్షన్ వేటు వేసింది. ఇటీవలే ఏబీవీపై నమోదైన అభియోగాలను సైతం ప్రభుత్వం ఎత్తివేసింది. ఏబీవీపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని, విచారణను వెనక్కు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఏబీవీ ఉద్యోగ విరమణ చేయటంతో, గత ప్రభుత్వంలో జరిగిన రెండు విడతల సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్ కాలంలో ఏబీవీకి చెల్లించాల్సిన వేతనాన్ని, అలవెన్సులను చెల్లించనుంది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంత సొమ్ము ఇవ్వాలో ఆ మేరకు ఏబీవీకి ప్రభుత్వం చెల్లించనుంది. కాగా ఏబీ వెంకటేశ్వరరావుని గత ప్రభుత్వం సస్పెన్షన్‌లో ఉంచిన విషయం తెలిసిందే. గత ఏడాది మే 31వ తేదీన ఏబీవీ పదవీ విరమణ చేశారు. అదే రోజు ఉదయమే సర్వీస్‌లోకి తీసుకోవడం గమనార్హం. దీంతో ఏబీవీ విధుల్లో చేరడం, సాయంత్రానికి పదవీ విరమణ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏబీవీపై ఉన్న అభియోగాలను ఎత్తివేయడంతోపాటు సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించింది. తాజాగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కీలక పోస్టింగ్ ఇచ్చింది.

## రూపాయిరాక. పోక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేపెట్టిన బడ్జెట్‌లో ప్రతి రూపాయి ఎలా రాబడి వస్తుందని ప్రతి రూపాయి ఎలా వ్యయం అవుతుందన్న వివరాలను ఆర్థికశాఖ అధికారులు చూపించారు. రూపాయి రాకపరంగా ప్రతి రూపాయిలో ఆదాయపన్ను 22 పైసలు, ఎక్సైజ్‌సుంకం ఐదు పైసలు, అప్పులు, ఆస్తులు 24పైసలు, పన్నేతర ఆదాయం తొమ్మిది పైసలు,మూలధన రసీదులరూపంలో ఒకపైసా, కస్టమ్స్ ఆదాయవనరులు నాలుగు పైసలు, కార్పొరేషన్ ట్యాక్స్ 17 పైసలు, జీఎస్టీ ఇతర పన్నుల రూపంలో 18 పైసలు సమకూరుతుందని అంచనావేసారు.

ఇక రూపాయి పోక పరంగా చూస్తే పింఛన్లకోసం ప్రతి రూపాయిలో నాలుగు పైసలు, వడ్డీ చెల్లింపులకు 20 పైసలు ఖర్చవుతోంది. కేంద్రపథకాలపై 16 పైసలు,ప్రధాన సబ్సిడీలకోసం ఆరుపైసలు, రక్షణరంగంలో ఎనిమిది పైసలు, రాష్ట్రాలకు తిరిగి చెల్లించే పన్నులు 22 పైసలు, ఆర్థిక సంఘానికి చెల్లింపులు ఎనిమిది పైసలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు 8 పైసలు, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలపై 8 పైసలు ఖర్చులుంటాయని బడ్జెట్‌లో పొందుపరిచారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### మరో 8 మంది మావోయిస్టులు హతం

**చర్ల : ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులకు వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే.. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా 202 సిఆర్‌పిఎఫ్ 222 బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు.కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి. ఇన్సాస్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్లు సహా అనేక ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఇంకా అడపాదడపా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం.

# ప్రజానుకూల ప్రగతిశీల బడ్జెట్

### కేంద్ర ఆర్థిక ప్రణాళికను స్వాగతిస్తున్నా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి1.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీకి ప్రాధాన్యతను కల్పించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను ఇవాళ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని అన్నారు.మహిళలు, పేదలు, యువత రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్న సీఎం, రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు వైపు కీలక అడుగులు సూచిస్తోందని తెలిపారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆర్థిక అసమానతలు, పేదరికం నిర్మూలన, స్థిరమైన ఆర్థిక వృద్ధిని పెంచడం ద్వారా ఉపాధి కల్పన వంటి ప్రధాన సవాళ్లను పరిష్కరించే ప్రయత్నం స్వాగతించదగినదని అభిప్రాయపడ్డారు. సామాన్యులు, రైతుల అంచనాలు కొంత మేరకు నెరవేరాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలమైన అంశాలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, సామాన్యుల ఆదాయానికి దోహదపడే తయారీ రంగాన్ని నెలకొల్పేందుకు మన రాష్ట్రానికి భారీ ఆర్థిక ప్రోత్సాహం లభించేలా బడ్జెట్ ఉందని తెలిపారు. ఉపాధి కల్పనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ ఆర్థిక ఏకీకరణ, ద్రవ్యోల్బణం సవాళ్లను అధిగమించడానికి ఒక ప్రారంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు..మహిళలు, పేదలు, యువత రైతుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు వైపు కీలక అడుగులు సూచిస్తోందని చెప్పారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు గానూ కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కి సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# వికసిత్ భారత్ వైపు నడిపించే బడ్జెట్

### డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్ ను ప్రకటించారు. ఆయన బాటలో 2025- 26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉందని ఆయన అన్నారు.శనివారం కేంద్ర బడ్జెట్‌పై పవన్ కళ్యాణ్ తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం అన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇదే కనిపించింది. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది. అదే విధంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయి. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**కేంద్ర బడ్జెట్ రైతు పక్షపాత ప్రభుత్వమని రుజువు చేసింది - మంత్రి అచ్చెన్నాయుడు**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఋజువయ్యిందని వ్యవసాయ మంత్రి అచ్చెంనాయుడు వ్యాఖ్యానించారు. ఈ రోజు ప్రతిపాదించిన రూ.50,65,345 కోట్లుబడ్జెట్ లో వ్యవసాయ రంగానికి రూ, 1,71,437 కోట్లను కేటాయించి వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్‌గా నిలిచి రైతుల మన్నలను పొందిందని తెలిపార.

# మధ్యతరగతిపై పన్నీటిజల్లు

>> నిధుల సమీకరణ రుణాలరూపంలో మొత్తం 14.82 లక్షలకోట్లు వస్తాయని అంచనావేసింది. ఇకమూలధన వ్యయం చూసేనత జిడిపిలో 3.1శాతంగా ఉంది. అంటే 11.21 లక్షలకోట్లుగా ఉంది. ఈ కేటాయింపులు అత్యధికంగామౌలికవనరుల రంగానికే కేటాయించడంవల్ల ఉపాధి మరింత వేగంగా వృద్ధిచెందుతుందని కేంద్రం భావిస్తోంది. కాగా బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణరంగానికి ప్రాదాన్యతను పెంచారు. 4.92 లక్షలకోట్లుకేటాయించగా ఆ తర్వాత గ్రామీణాభివృద్ధి కోసం 2.67 లక్షలకోట్లు కేటాయించారు. ఇక వ్యవసాయం అనుబంధ రంగాలకు మొత్తం 1.71 లక్షలకోట్లకుపైగా కేటాయింపులు జరపడంతో ఎక్కువగా ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలతోపాటుగ్రామీణాభివృద్ధికి కూడా ఎక్కువప్రాధాన్యతనిచ్చినట్లయింది. అంతేకాకుండా బడ్జెట్‌ల్లో క్లీన్‌టెక్‌మిషన్‌కింద సోలార్, ఈవీ, బ్యాటరీపరిశ్రమలకు ప్రోత్సాహం ప్రకటించారు. పరిశ్రమలకోసం నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్‌మిషన్, రూ.30వేల పరిమితితో పట్టణ పేదలకోసంయుపిఐ లింక్డ్ క్రెడిట్‌కార్డులు, వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్తమెడికల్‌సీట్లు, అన్ని జిల్లాల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్లు ఐదేళ్ల వ్యవధిలో వడ్డీలేని రుణాలు, జల్‌జీవన్‌మిషన్‌కింద 15కోట్లమందికి రక్షిత మంచినీరు వంటివి అందించినట్లు నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలతో ఒప్పందంద్వారా నూరుశాతం నల్లాలు, పీఎం ఆరోగ్యయోజనకింద గిగ్‌వర్కర్లకోసం హెల్త్‌కార్డులు, 8 కోట్లమందిచిన్నారులు, కోటిమంది బాలింతలకోసం అంగన్వాడీ 2.0 దేశవ్యాప్తంగా 50 వేలపాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, పప్పుధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధిపథకం, బీహార్‌లో మఖానాబోర్డు ఏర్పాటు, కంది మినుములు, మసూర్‌లకొనుగోలుకు కేంద్రం సంసిద్ధత, పండ్లు కూరగాయలకోసం ప్రత్యేకపథకం, కిసాన్‌క్రెడిట్‌కార్డుల రుణపరిమితి మూడునుంచి ఐదులక్షలకు పెంపు, ధన్‌ధాన్యయోజన కార్యక్రమం తొలిసారిగా ప్రవేశం, వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం వంటివి కల్పించారు. గోదాములు నీటిపారుదల రుణసౌకర్యాల కల్పనకు 1.7 కోట్లగ్రామీణ రైతులకు లబ్ధి. ఎంఎస్‌ఎంఇలకిచ్చేరుణాలు రూ.5కోట్లనుంచి రూ.10 కోట్లకుపెంపు, స్టార్టప్‌లకు రూ.10 కోట్లనుంచి రూ.20 కోట్లకుపెంపు, బొమ్మల తయారీకి ప్రత్యేకపథకం. అధికోత్పత్తి వంగడాలకు ప్రత్యేక జాతీయ మిషన్ ఇక రాష్ట్రాలకు 1.5 లక్షలకోట్ల రుణాలు, 50 ఏళ్లకు వడ్డీరహిత రుణాలు, వంటివి ప్రకటించడంపట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# రూ.12 లక్షల దాకా నోటాక్స్

>> రూ.12.75 లక్షలవరకూ ఒకనకరూపాయి కూడా పన్ను కట్టనవసరంలేదన్నారు కొత్తపన్ను విధానంలో శ్లాబులను కూడా సవరించారు. 12 లక్షలవరకూ పన్నులు చెల్లించనవసరం లేదంటూనే శ్లాబుల్లో వేరుగాచూపించారు. రూ.4 లక్షలవరకూ ఎలాంటి పన్నులు లేవు. అదే రూ.4 లక్షలనుంచి రూ.8 లక్షలవరకూ ఆదాయంపై 5శాతం పన్ను వర్తిస్తుందని చెపుతున్నారు. దీనితో అందరికీ అయోమయం కలుగుతోంది. కొత్తపన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి మినహాయింపులుండవు. ఒక ఏడాదిలో వచ్చే స్థూల ఆదాయంపై పన్ను చెల్లించాలి. ఒక ఉద్యోగి వేతనం ఏడాదికి రూ.12.75 లక్షలు అనుకుంటే అందులోప్రామాణిక తగ్గింపు రూ.75 వేలు తొలగిస్తారు.అప్పుడు 12 లక్షలను పన్ను ఆదాయంగా పరిగణిస్తారు. ఈపరిమితివరకూ వర్తించే పన్నును ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ఎ కింద రిబేట్‌ను మినహాయిస్తారు. అంటే మాఫీచేసినట్లే. తాజా బడ్జెట్‌లో ఈరిబేట్‌ను రూ.60వేలుగా నిర్ణయించారు. అందువల్ల వేతన జీవులు రూ.12.75 లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన పనిలేదు. అయితే స్థూల ఆదాయం 12.75 లక్షలనుంచి ఒక్కరూపాయి దాటినా ఈ రిబేటు వర్తించదు. పన్నుశ్లాబులప్రకారం పన్నులుచెల్లించాలి. ప్రస్తుత కొత్తపన్ను విదానంలో ట్యాక్స్ వర్తించని ఆదాయం రూ.7.75 లక్షలుగా (ప్రామాణిక తగ్గింపు రూ.75వేలతోకలిపి) ఉంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ రూ.25వేలుగా ఉంది. ఇక రూ.12 లక్షల ఆదాయంపై పన్ను లెక్కింపును సులభంగా అర్థంచేసుకోడానికి చూస్తే వ్యక్తి ఆదాయం రూ.12.75 లక్షలుగా భావిస్తే రూ.75 వేలుప్రామాణికతగ్గింపుమినహాయిస్తే ఆదాయం 12 లక్షలవుతుంది. శ్లాబ్‌ప్రకారంపన్నులు వేస్తే రూ.60వేలవరకూ చెల్లించాలి. అంటే నాలుగులక్షలను మినహాయించి 4నుంచి 8 లక్షలవరకూ ఐదుశాతం అంటే 20 వేలు, 8-12 లక్షలు పదిశాతం అంటే 40 వేలు, అంటే మొత్తం రూ.60వేలు వాస్తవానికి పన్ను చెల్లించాలి. సెక్షన్ 87ఏకింద రిబేట్‌మినహాయిస్తే పన్ను చెల్లింపు సున్నా అవుతుంది.

ఇపుడు కొత్తపనున్నవిధానంలో ఈ మార్పులవల్ల రూ.12 లక్షల ఆదాయం ఉన్నవారికి రూ.80వేల మేర ఆదాయపు పన్ను లబ్దిచేకూరుతుందని ఆర్థికమంత్రి తెలిపారు. రూ.18 లక్షల ఆదాయం ఉన్నవారికైతే రూ.70వేలవరకూ మేలు జరుగుతుంది. అదే రూ.25 లక్షల ఆదాయం వున్నవారికి సవరించిన శ్లాబుల ప్రకారం సుమారు రూ.1.10 లక్షలుమేలుచేకూరుతుందని, దీనివల్లప్రత్యక్ష పన్ను వసూళ్లరూపంలో లక్షకోట్లరూపాయలు, పరోక్షపన్నుల రూపంలో రూ.2600 కోట్లుప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. అయితే ఈసవరించినపనున్నశ్లాబులు 2025-26 సంవత్సరానికి వర్తిస్తాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 పాతపన్ను విధానం ప్రకారమే పన్నులుచెల్లించాల్సి ఉంటుంది. సవరించినపన్ను శ్లాబులను బేరీజువేస్తే ఈ విధంగా ఉన్నాయి.

**2024-2025 పన్నుశ్లాబ్ రేట్‌లు**

| | |
|---|---|
| రూ.03 లక్షలవరకూ | నిల్ |
| రూ.3నుంచి రూ.7 లక్షలవరకూ | 5% |
| రూ.7 లక్షలనుంచి రూ.10 లక్షలవరకూ | 10% |
| రూ.10లక్షలనుంచి రూ.12 లక్షలవరకూ | 15% |
| రూ.12 లక్షలనుంచి రూ.15 లక్షలవరకూ | 20% |
| రూ.15 లక్షలు ఆపైబడిన మొత్తానికి | 30% |

సాలుసరి ఆదాయం రూ.7 లక్షలకు మించకుండా ఉంటే రూ.25వేలు పన్ను రిబేటు వర్తిస్తున్నది.

**2025-2026 పన్ను శ్లాబులు**

| | |
|---|---|
| రూ.4 లక్షలవరకూ | నిల్ |
| రూ.4 లక్షలనుంచి రూ.8 లక్షలవరకూ | 5% |
| రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలవరకూ | 10% |
| రూ.12 లక్షలనుంచి రూ.16 లక్షలవరకూ | 15% |
| రూ.20 లక్షలనుంచి రూ.24లక్షలవరకూ | 25% |
| రూ.24 లక్షలు ఆపైబడిన మొత్తానికి | 30% |

## వారం - వర్జ్యం

తేదీ : 02-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.15
ఉత్తరాభాద్ర రా.12.51
వర్జ్యం : ఉ.11.28 - 12.57
దు.సా.4.36 - 5.22
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.32-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పుణ్యక్షేత్రాల సందర్శనం. ఉద్యోగాలలో ఆకస్మిక మార్పులు పొందుతారు. వ్యాపార వృత్తిలో లాభాలు.

**వృషభం :**కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనయోగం. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం. ప్రయాణాలు.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** విలువైన పత్రాలు పోగొట్టుకుంటారు. బంధువుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** ప్రముఖుల సలహాలు పొందుతారు. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు. ఇంటాబయటా అనుకూలం.

**తుల :** దైవదర్శనాలు.వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. మిత్రుల కలయిక. వాహనాల కొనుగోలు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. శుభవార్తలు వింటారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. రుణాలు చేస్తారు. జీవిత భాగస్వామి నుండి సాయం అందుతుంది.

**మకరం:** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కుంభం:** కొన్ని సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆరోగ్యం మందగిస్తుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :**క్రయ విక్రయాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## బడ్జెట్ వేళ పద్మశ్రీ అవార్డు గ్రహీత గిఫ్ట్‌గా ఇచ్చిన చీరెలో నిర్మలాసీతారామన్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ లోకసభకు సమర్పించారు. ఆమె బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదో సారి కావడం విశేషం. ఇక పార్లమెంట్‌లో ఆమె చేసే ప్రసంగాలే కాదు సందర్భానుసారంగా ఆమె ధరించే వస్త్రాలు కూడా అందరినీ ఆకర్షిస్తాయి. ప్రతి యేడు ఈ ప్రత్యేక సందర్భంలో సమావేశాలకు నిరాడంబరంగా హాజరయ్యే కేంద్ర మంత్రి ఈ యేడాది కూడా అదే తీరును అనుసరించారు. ఈసారి కూడా నిర్మలమ్మ చీర ఎంపికలో తన మార్క్‌ను చూపించారు. యేటా బడ్జెట్ రోజున ధరించే చీరల విషయంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండేలా చూసుకుంటారు. ఇక స్వతహాగా చేనేత చీరలను ఇష్టపడే ఆమె 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి బడ్జెట్ సమావేశాలకు ఆమె చేనేత చీరనే ధరిస్తూ వస్తున్నారు. ఈసారి కూడా ఆమె ఇదే సంప్రదాయాన్ని అనుసరించారు. బంగారు అంచుతో ఉన్న గోధుమరంగు చీర, ఎరుపు బ్లౌజ్‌తో మెరిశారు. ఈ చీర పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీ దేవి కానుకగా ఇచ్చినట్లు తెలిసింది. బీహార్‌లోని మధుబనికి వెళ్లినప్పుడు ఆ చీరను నిర్మలకు గిఫ్ట్‌గా ఇచ్చారట. ఈ చీరను దులారీనే స్వయంగా డిజైన్ చేయడం విశేషం. అంతేకాదు బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ఈ చీరను ధరించాలని ఆమె నిర్మలమ్మన కోరారు. దీంతో ఆమె కోరిక మేరకే ఆ స్పెషల్ శారీని ఇవాళ ధరించినట్లు తెలిపారు.

2-02Pg3exHMNWJQE.qxd:2-02Pg3exHMNWJQE.qxd 01/01/01 9:07 AM Page 1





# రాయలసీమను రతనాల సీమగా చేస్తా

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

### అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ అనంతరం ప్రజావేదికలో ప్రసంగం

**రాయచోటి జనవరి 1 ప్రభాతవార్త** రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చి.. రాష్ట్రంలో.ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో.. లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే.. ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హోమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హోమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాస్త్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి ఫలితంగానే రాష్త్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు. ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హోమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు. ఇదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిందన్నారు. తీరి రాష్ట్రాన్ని 6 నెలల్లోనే సస్యశ్యామలం చేసుకోగలిగాం అంటే.. మీరిచ్చిన అవకాశమే అన్నారు. రాయలసీమలో ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలో ఊహించని విజయాన్ని అందించారన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీటి వనరును కల్పిస్తే.. ఇక్కడ బంగారు పంటలు పండుతాయన్నారు. ఆ దిశగా.. రాష్టంలో పెండింగా ప్రాజెక్టును పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాయలసీమకు నీరిచ్చిన నందమూరి తారక రామారావు రాయలసీమను రతనాల సీమాగా మార్చే దిశగా అడుగులేశారని...అదే బాటలో ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికినది అప్పటి మన ప్రభుత్వమే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాస్త్ర రాజధాని అమరావతికి కూడా ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకు వస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు.. గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్ లో భాగంగా.. వాట్సాప్ ద్వారా.పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు. ఉచిత వంట గ్యాసు, నిరంతర సోలార్ పవర్ సదుపాయాలను అందించడంతో పాటు.. పెన్షన్ల మొత్తాన్ని పెంచి 1వ తేదీనే పంపిణీ వంటి చేస్తున్నామన్నారు. అధికరంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులను ఆచరణలోకి తెచ్చామన్నారు. నా ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని చెబుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం.. అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాం. వాటిని ఆచరించి.. ఫలితాలను అనుభవించాల్సి బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. చెప్పినట్లుగానే.. మన ప్రభుత్వం వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు.రాష్ట్రంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు.ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్ల మొత్తాన్ని పెంచామంటే పేదవారిపై మన ప్రభుత్వానికి వున్న బాద్యత, విశ్వాసాన్ని తెలుపుతోందన్నారు. వంటింటి మహిళలకు దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్యాసు సిలిండర్ సదుపాయాన్ని, దీపం2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అందించిన ఘనత మనదే అన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్థిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాద్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను సృష్టించామన్నారు. తెలివితేటలతో పనిచేస్తే.. ఏదయినా సాధ్యం అని.. అమలాపురం కంటే అనంతపురం ఆధాయాన్ని పెంచగలిగామన్నారు. రాయలసీమలో ప్రతి ఏకరాకు నీరందించి సస్యమమలం చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

# తిరుమల సమాచారం

## అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించండి

### - బూందీపోటులో భక్తిభావంతో విధులు నిర్వహించాలి
### - పరకామణిలో కరెన్సీలెక్కింపుపై ఛైర్మన్ నాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాత వార్త ప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడులుగా హుండీకి సమర్పించుకునే కానుకల విభజన,లెక్కింపు ప్రక్రియలో పరకామణి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆదేశించారు. ఇక్కడ పరకామణిభవనంలో సిసిటివి నిఘా, భద్రత ఏర్పాట్లు



పకడ్బందీగా ఉండాలని ఆయన సూచించారు. చిన్నపాటి పొరబాట్లు కూడా జరగకుండా చూడాలని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలోని అధునాతన పరకామణిభవనాన్ని ఛైర్మన్ బిఆర్నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇక్కడ కానుకలుగా వచ్చిన నాణేలు, నోట్లు, బంగారు,వెండి, విదేశీ కరెన్సీ ఇతర కానుకల విభజన చేసే తీరును గమనించారు. హుండీ లెక్కింపులో పాల్గోనే సిబ్బందిని తనిఖీ చేసే విధానంపై ఆరా తీశారు. పరకామణి భవనంలో నిరంతరాయంగా సిసిటివి నిఘా ఉండాలన్నారు. భక్తులు ఎంతో విశ్వాసంతో, భక్తితో దేవునికి సమర్పించుకున్న కానుకలు దేవుని సేవకే వినియోగించేలా సార్థకం కావాలన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ వింగ్ వీఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, పరకామణి సిబ్బంది పాల్గోన్నారు. తిరుమలలోని బూందీపోటులో ఇటీవల అధునాతన పరికరాలు ఏర్పాటు చేయడంతో,పోటులో పరిస్థితులను తెలుసుకునేందుకు ఛైర్మన్ బిఆర్నాయుడు తనిఖీ చేశారు. అక్కడ బూందీతయారీ, నెయ్యివినియోగం, పిండిమిక్సింగ్, ముడిపదార్థాలు పోటుకు తరలించే విషయం. పోటు సిబ్బంది భక్తితో, విశ్వాసంతో బూందీతయారీలో నిమగ్నంకావాలని సూచించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు. లడ్డూ వితరణశాలలోని కౌంటర్లను ఆయన తనిఖీ చేసి, ఇండియన్‌బ్యాంకు లడ్డూకౌంటర్‌లో లడ్డూబరువును తూకంవేసి పరిశీలించారు. లడ్డూలను విక్రయించే విషయంలో భక్తులకు సేవలందించాలని సూచించారు.

## ఎల్లుండి మినీబ్రహ్మోత్సవం

### - ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్పకటాక్షం
### - రథసప్తమికి భక్తులకు సకల సౌకర్యాలు

**తిరుమల.ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాసం సప్తమితిధి 4వతేదీ మంగళవారం ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై మలయప్పస్వామి దర్శనమివ్వనున్నారు. రథసప్తమి వేడుకలకు అశేష సంఖ్యలో 3లక్షలమంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉంది. నాలుగు మాఢవీధుల్లో విశాలంగా గ్యాలరీలు, జర్మన్‌షెడ్లు సిద్దం చేశారు. భద్రత పరంగా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం ఏర్పాటు చేస్తున్నారు. మాఢ వీధుల్లో గ్యాలరీల్లోనికి భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు సాఫీగా ఉండేలా ఏర్పాటు జరిగింది. భక్తులకు వసతి, పార్కింగ్ చక్కగా ఏర్పాట్లు చేశారు. అన్ని ప్రత్యేక దర్శనాలు ,ఆర్జితసేవలు రద్దయ్యాయి. 4న ఉదయం 5.30గంటలకు తొలి వాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. గంటకో వాహనం వరుసగా తొమ్మిదివాహనాలపై మలయప్పస్వామి భక్తులను కటాక్షిస్తారు. ఉదయం 5.30 గంటలకు తొలివాహనంగా సూర్యప్రభ వాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9 గంటల నుండి 10గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ నిర్వహిస్తారు.

## ఆంధ్ర క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ,ఫి బ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరంలో జరిగిన రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయం సొంతం చేసుకున్న ఆంధ్ర క్రికెట్ జట్టును ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. ఈ మేరకు ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర క్రికెట్ జట్టు సాధించిన ఈ అద్భుత విజయం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ఈ ఏడాది ఆరంభాన్ని గెలుపుతో ప్రారంభించటం చాలా ఆనందంగా వుందన్నారు జట్టులోని ప్రతి ఒక్కరూ అద్భుతమైన తమ ప్రతిభ చూపించటంతో పాటు కృషి, నిబద్ధత ఈ విజయానికి కీలక కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. అలాగే ఈ మ్యాచ్‌లో విశేష ప్రతిభ కనబరిచి రెండు ఇన్నింగ్స్ లో కలిపి పది వికెట్స్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన త్రిపురాణ విజయ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆంధ్ర క్రికెట్ జట్టు తమ సత్తా చాటుతూ విజయాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఏసీఏ అధ్యక్షుడు ఎంపికేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.

## కేటాయింపులు ఆశించినట్లు లేకపోయినా ఆమోదకరంగానే ఉన్నాయి: రాష్ట్ర చాంబర్స్ నిపుణులు

**విజయవాడ, ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ - 2025-26 ఏపీ విషయంలో ఆశించిన స్థాయిలో సంతృప్తికరంగా లేనప్పటికి, మొత్తమ్మీద అందరికి ఆమోద్యకరంగాను. హర్షదాయకంగా ఉందని వాణిజ్య,వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు చెందిన ప్రముఖులు అభిప్రాయపడ్డారు.ఏపీ చాంబర్స్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయా వర్గాల ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ, "ఇది ఒక పురోగామి బడ్జెట్. దేశీయ వినిమయం తగ్గిన నేపథ్యంలో, దానిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఆర్థిక వ్యవస్థను నడిపించే ప్రధాన 56 రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారున్నారు. మధ్య తరగతికి ఊరట "కొత్త ఆదాయపు పన్ను స్లాబ్స్ ను స్వాగతిస్తున్నా మన్నారు. పన్ను మినహాయింపు ..12 లక్షలకు పెంచినందుకు మేము సంతోషిస్తున్నాం. ఇది మద్దతు అర్హులైన మధ్య తరగతి ప్రజలకు మేలు చేస్తుంది. వినిమయ శక్తి పెరగడం ద్వారా ఆర్థిక వ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుంది."

క్రెడిట్ గ్యారంటీ కవరేజ్ ..10 కోట్ల నుండి ..20 కోట్లకు పెంచారు. మైక్రో ఎస్ఎంఇల కోసం రూ. 5 లక్షల పరిమితి గల ప్రత్యేక క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు10,000 కోట్ల నిధులను ఏర్పాటు చేశారు. ఫుట్‌వేర్ లెదర్ పరిశ్రమకు ప్రత్యేక పథకం ప్రకటించడంతో 22 లక్షల ఉద్యోగ అవకాశాలు రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా ఏ విధమైన ప్రణాళికలు ప్రకటించలేదు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక కేటాయింపును ప్రకటించాల్సిఉంది.ఆంధ్రప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్ రంగంలో రెండో స్థానంలో ఉంది. లాంటి జాతీయ స్థాయి సంస్థను ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా కోరుతున్నాం, కానీ దీనిపై ప్రకటన లేదు. అలాగే కొబ్బరి, అరటి మామిడి బోర్డులను ఏర్పాటు చేయాల్సిఉందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించాం, కానీ దీనిపై కూడా స్పందన లేదు. ఇది కొంత నిరాశను కలిగిస్తోంది.ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్.వి. స్వామిమాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా 50 ప్రధాన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించడం మంచి పరిణామం. హోం స్టే వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ముద్రా రుణాలను అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ వైద్య పర్యాటకాన్ని పోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోంది. మోడిఫైడ్ ఉడాన్ పథకం కింద 120 కొత్త గమ్యస్థానాలనుదేశవ్యాప్తంగా కనెక్ట్ చేయడం పర్యాటక రంగ అభివృద్ధికి దోహదం చేస్తుంది.ఏపీ సూక్ష్మ,చిన్న,మధ్యతరహా ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బయన వెంకటరావు మాట్లాడుతూ, "ఎంఎస్ఎంఇల ఎగుమతులను ప్రోత్సహించడమే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యంగా ఉంది. క్రెడిట్ గ్యారంటీ కవరేజ్‌ను రూ. 10 కోట్ల నుండి రూ. 20 కోట్లకు పెంచడం అభినందనీయమన్నారు.ఆహార ప్రాసెసింగ్ మిరప ఎగుమతులకు మేలు

ఆల్ ఇండియా చిల్లీస్ ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు వి. శంభశివ రావుమాట్లాడుతూ, "ఆహార ప్రాసెసింగ్ మిరప రంగాలకు కేంద్రం ప్రోత్సాహకాలు అందించిందని చెప్పవచ్చు. దీనివల్ల విలువ ఆధారిత ఉత్పత్తులు పెరిగి ఎగుమతులు పెరుగుతాయి."

కుశలవా ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎ.ఆర్.కె. చౌదరి మాట్లాడుతూ, "12 కొత్త క్రిటికల్ మినరల్స్ ను బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు జాబితాలో చేర్చడం, విద్యుత్ వాహనాల ఉత్పత్తికి మినహాయింపులు ఇవ్వడం, నగర అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆటోమొబైల్ రంగానికి ఉపశమనం కలిగిస్తాయి."

పన్ను సరళీకరణకు శుభపరిణామన్నారు.విజయవాడ చాప్టర్ ఛైర్మన్ నిట్టా రవి కిషోర్ మాట్లాడుతూ, "పన్ను విధానాన్ని సరళీకరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ట్యాక్స్ స్ట్రక్చర్‌ను సమర్థవంతంగా పునర్వ్యవస్థీకరించడం సత్కార్యం. ఏపీ చాంబర్స్ కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడుమాట్లాడుతూ, "మధ్య తరగతిని దృష్టిలో ఉంచుకుని ఆదాయపు పన్ను మినహాయింపును.12 లక్షలకు పెంచారు. ఇది వినియోగ దారుల చేతుల్లో డబ్బు పెరగడానికి దోహదం చేస్తుంది. పన్ను చెల్లింపుదారులకు ఐటీ రిటర్న్లు దాఖలు చేసేందుకు అదనపు సమయం ఇచ్చారు. ఇప్పుడు 2 ఏళ్ల స్థానంలో 4 ఏళ్ల వరకు అప్‌డేటెడ్ ఐటీ రిటర్న్లు ఫైల్ చేసుకోవచ్చునన్నారు.

## ఐర్లాండ్ రోడ్డు ప్రమాదంలో జగ్గయ్యపేట విద్యార్థి దుర్మరణం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉన్నత చదువు పూర్తిచేసి మరి కొద్ది రోజుల్లో ఉద్యోగంలో చేరి జీవిత గమనానికి రాచబాటను తీర్చి దిద్దుకున్న యువకులు రెప్పపాటులో జరిగిన ప్రమాదం కారణంగా ప్రాణాలు కోల్పోయి కన్నవారికి, తోడబుట్టిన వారికి జీవిత కాల దుఃఖ్ఖాన్ని మిగిల్చారు. ఉన్నత చదువుతో ఉన్నత ఉద్యోగం సాధించి విజేయుడిగా తిరిగి భారతదేశానికి భార్గవ్ వస్తాడని, మంచి కబురు చెపుతాడని నిరీక్షిస్తున్న కుటుంబానికి అందిన మరణ సమాచారం హతాసుల్నిచేసింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన రైతు చిట్టూరి సాయిబాబు పెద్ద కుమారుడు భార్గవ్ (25), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటిపాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (26) కారు చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే కన్ను మూశారు. సేకరించిన సమాచారం ప్రకారం ఐర్లండ్‌లో మంచు కురుస్తున్న సందర్భంలో కారులో నలుగురు స్నేహితులు ప్రయాణిస్తుండగా కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనటంతో ఈప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈప్రమాదంలో మీ కుమారుడు భార్గవ్ మృతి చెందాడని చిట్టూరి సాయిబాబుకు సమాచారం అందింది. సౌత్‌ఈస్ట్ టెక్నోలాజికల్ విశ్వవిద్యాలయంలో భార్గవ్ చదువుతున్నాడు. మరోక మృతుడు సురేష్ గత ఏడాది ఎంఎస్ చదివేందుకు ఐర్లాండ్ వెళ్ళాడు. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు యువకులు చికిత్స పొందుతూ విషమ పరిస్థితిలోవున్నట్లు సమాచారం. ప్రమాదం గురించి తెలుసుకున్న ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్గవ (ఫైల్‌ఫోటో)

## దుర్గమ్మ ఆలయంలో మెరుగైన తాగునీటి వసతి




**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంకు దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ ప్రాంగణమంతా తాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. ఇఓ కె రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు కూ ్యలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, తదితర అన్ని ప్రాంతాల్లోను నూతనంగా శనివారం శుద్ధిచేసిన తాగునీటి వసతిని శాశ్వత రీతిలో మొత్తం 15 పాయింట్లలో నూతనంగా కల్పిం చారు. అలాగే అక్కడ ఎటువంటి శానిటేషన్ ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకపైపులను ఏర్పాటు చేసి డ్రైనేజిలకు అనుసంధానించడం ద్వారా పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకున్నారు. ఈనెల 3వ తేదీన శ్రీపంచమి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సరస్వతి యాగం నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. పాఠశాల, కళాశాలల విద్యారు ్థలకు ఈ సందర్భంగా శ్రీమహాసరస్వతి దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారి దర్శనంతో పాటు శ్రీ సరస్వతి దేవి యాగంలో వుంచి పూజించిన కలం, శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఉదయం 6 నుండి సాయంత్రం 7 వరు అందిస్తామని ఇఓ తెలిపారు.విద్యార్థులు ఆయా పాఠశాల మరియు కళాశాలల వారి గుర్తింపుకార్డులను తీసుకుని , యూనిఫాంలో రావాలన్నారు.

## సూర్యనమస్కారాలతో రథసప్తమికి శ్రీకారం

### - ఆకర్షణగా నిలవనున్న హెలికాప్టర్ టూరిజం, లేజర్‌షో

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** ఆరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి జయంతి వేడుకలు రథసప్తమి సందర్భంగా మూడు రోజుల పాటు కన్నుల పండుగగా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలిరోజు ఆదివారం ఉదయం 6 గంటలకు సామూహిక నమస్కారాలతో ఉత్స వాలకు శ్రీకారం చుట్టనున్నారు. తొలిసారిగా హెలికాప్టర్ టూరిజం అందుబాటులోకి తెచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డచ్ బిల్డింగ్, కలెక్టర్ కార్యాలయం దగ్గర హెలికాప్టర్ రైడ్ ఉంటుంది. గ్రామీణ క్రీడాపోటీలు ఉదయం 10 గంటలకు ఎన్‌టిఆర్ మున్సిపల్ గ్రౌండ్స్ నందు ప్రారంభమవుతాయి. వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, కర్రసాము, సంగిడీలు, ఉలవల బస్తా లిఫ్టింగ్, పిల్లిమొగ్గలు వంటి పోటీలు నిర్వహిస్తారు. శోభాయాత్ర మధ్యాహ్నం 2.30 గంటలకు డే అండ్ నైట్ జంక్షన్ నుంచి అరసవిల్లి ప్రధాన ఆలయం వరకు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆర్ట్స్ కళాశాల మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఆరోహి స్కూల్ ఆఫ్ మ్యూజిక్, దుంపల ఈశ్వర్ బృందం, యామినీ కృష్ణ బృందం, పరిమళ బృందం, అనురాధ బృందం, లక్ష్మీ గణపతి శర్మ బృందం తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు. హైపర్ ఆది, ఫైమా, ఢీ భూమిక, రేలారే రేలా టీమ్, మిమిక్రీ ఆనంద్, జోష్ శివ, పిన్నీ



సాంగ్ ఫేమ్ షన్ముఖ, సురేష్, రేష్మ, బాలాజీ వంటి ప్రముఖులు ధూంధాం కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆహుతులను అలరించేలా లేజర్ షో ఏర్పాటు చేశారు. ఆంధ్రరాష్ట్రంలో పేరుపొందిన నటీనటులతో పంచరత్నాలు పౌరాణిక నాటకములు ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఉచితంగా వీక్షేంచేందుకు ఏర్పాట్లు చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫుడ్ కోర్టులు అందుబాటులో ఉంచారు. అందుబాటు ధరల్లోనే ఆహార పదార్థాలు లభించేలా చర్యలు తీసుకున్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంలో పార్కింగ్, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించారు. ఈ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ఆరసవిల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి జయంతిని రాష్ట్ర పండుగగా చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రథసప్తమికి ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్‌రథసప్తమి రాష్ట్ర వేడుకల ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. సూర్య నమస్కారాలు నిర్వహించబోయే 80 అడుగుల రోడ్డు వద్ద ఏర్పాట్లు, అక్కడే పార్కింగ్ ఏర్పాట్లుపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్పీ సిహెచ్.వివేకానందతో చర్చించారు. పలు సూచనలు జారీ చేశారు. నగరంలో మిల్లు జంక్షన్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులు, పాలకొండ రోడ్డులో జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను శనివారం పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లును పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో ముఖ్యులు, తదితరులు కూర్చునేందుకు సిటింగ్ ఏర్పాట్లుపై జెసి, ఆర్డీఓలతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.సాయిప్రత్యూష, ఎం.కృష్ణ మూర్తి, జిల్లా అధికారులు నగేష్, శ్రీనివాసరావు, త్రినాధస్వామి, సంప్రదా యం డైరెక్టర్ స్వాతి సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మూడు రోజుల పాటు జరిగే రథసప్తమి వేడుకలకు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, బందోబస్తు ఏర్పాట్లుపై జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి తుది పరిశీలన చేశారు.


NATA - 2025
ఆర్కిటెక్చర్‌లో నేషనల్ APTITUDE టెస్ట్

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్
ఆర్కిటెక్ట్స్ చట్టం 1972 క్రింద భారత ప్రభుత్వం యొక్క చట్టబద్ధమైన అథారిటీ

**అతిముఖ్యమైన బహిరంగ ప్రకటన**
**NATA-2025 APTITUDE టెస్ట్**
**నిర్వర్తించడం గురించిన ప్రకటన**

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (COA) ఈ సెషన్‌కు నమోదు చేసుకొన్న అభ్యర్థుల సంఖ్యను అనుసరించి మార్చి నుండి ప్రారంభించి జూన్ 2025కు (రెండు సెషన్స్‌లో) నిర్దేశించబడిన శుక్రవారాలు (మధ్యాహ్నం సెషన్‌లో) మరియు శనివారాలు, కౌన్సిల్‌చే ఆర్కిటెక్చర్‌లో జాతీయ స్థాయి Aptitude టెస్ట్ (NATA) 2025, నిర్వర్తించబడుతుందని ప్రకటించడానికి COA సంతోషిస్తోంది.

NATAకు హాజరవటానికి అర్హతా ప్రమాణ వివరాలు కలిగిన NATA-2025 బ్రోచర్, సిలబస్ మరియు రిజిస్ట్రేషన్, ఇతర ముఖ్య వివరాలతో సహా వెబ్‌సైట్స్ **www.nata.in** మరియు **www.coa.gov.in** పై అందుబాటులో ఉన్నాయి.

03.02.2025 నుండి NATA 2025 కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. 2025-2026లో COA ఆమోదం పొందిన ఆర్కిటెక్చురల్ సంస్థలలో 5-సంవత్సరాల B.Arch డిగ్రీ ప్రోగ్రాం యొక్క ఫస్ట్ ఇయర్‌లోకి ప్రవేశం తీసుకోవటానికి ఆసక్తి గల అభ్యర్థులు, NATA-2025 కొరకు వారు రిజిస్టర్ చేసుకోవలసి వుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

న్యూఢిల్లీ
తేది: 02.02.2025 రిజిస్ట్రార్

**ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో రెండు దశాబ్ధాలుగా అక్కడి ప్రభుత్వంతోపాటు సామాంతర పాలన సాగించిన మావో యిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. చత్తీస్‌గఢ్ లోని అబూజ్ మఢ్ ప్రాంతాన్ని సెఫ్ జోన్ మలుచుకొని మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. మావోయిస్టు అగ్ర నాయకత్వం ఈ ప్రాంతంలోనే ఉండి దేశ వ్యాప్తంగా తమ కార్యకలాపాలను సాగించింది.అబూజ్ మఢ్ ప్రాంతం గుగుల్ మ్యాప్ లో లేదంటే అతిశయోక్తి కాదు. నాలుగు సింగపూర్ లు కలిస్తే ఎంత భూ బాగం అయితే ఉంటుందో ఒక్క అబూజ్ మఢ్ ప్రాంతం ఒక్కటే అంత ఉంటుంది.అంతటి దట్టమైన దండకార ణ్యాన్ని మావోయిస్టులు షెల్టర్‌జోన్ గా మలు చుకున్నారు.నేడు అటువంటి ప్రాంతంలోకి భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. చత్తీస్‌గఢ్ రాష్టంలో రోజురోజుకు తీవ్రమ వుతున్న మావో యిస్టు ఉద్యమాన్ని అణిచి వేసేందుకు క్రేంద్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్టంలో కేంద్రం లో అధికారంలో ఉన్న బిజేపి డబుల్ ఇంజన్ సర్కాన్ నడిస్తూ ముళ్లును ముళ్లుతోనే తియ్యాలని పెద్దలు చెప్పిన సామెతను బిజేపి ప్రభుత్వం అక్షరాల పాటించింది. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టులను అణిచి వేసేందుకు అప్పటి సిపిపి అధ్యక్షుడు దివంగత నేత మహేంద్ర కర్మ సృష్టించిన సల్వాజుడుం మిశ్రమ ఫలి తాలను ఎదుర్కొంది.మాజీ మావోయిస్టులు యువత ను మావోలపై సల్వాజుడుం పేరుతో యుద్దానికి దింపారు.అయితే సల్వాజుడుం వ్యవస్థ రాజ్యాంగానికి విరుద్దం అని ఎటువంటి అనుభవం అర్హత లేని వారికి గన్నులు ఇచ్చి అడవులకు పంపడం వారు అటవి ప్రాంతంలో చేసిన కొన్ని వికృత చర్యల వలన కొందరు సుప్రీంకోర్టు ను ఆశ్రయించడంతో సల్వా జుడాన్ని బ్యాన్ చేసింది. సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ను మావోయి స్టులు మందుపాతర అమర్చి చంపివేసారు. ఈ ఘటనలో అప్పటి కేంద్ర మంత్రి ఒకరు ఉండటంతో దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో మా వోయిస్టుల పై కేంద్రంలో అధికారంలో ఉన్న అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధం విదించారు.తర్వాత అధికారంలోని వచ్చిన బిజేపి ప్రభుత్వం కూడా నిషేదాన్ని అమలు చేస్తూ మావోలను దేశ ద్రోహులుగా ప్రకటించారు.**

# మావోల ఖిల్లాపై తుపాకీ గురి

**కోనూరు రుద్రకుమార్**

**దే**శంలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలైన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒరిస్సా జార్ఖండ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మావోయిస్టు కట్టడికి అనేక రకాల చర్యలు చేపట్టింది. మావోయిజం నిర్మూలనకు ఉమ్మడి రాష్ట్రాలు సహాయ సహకారాలు అందిపుచ్చుకొంటు జాయింట్ ఆపరేషన్ చేపట్టి కొంతమేర సఫలీకృతం అయ్యారు. .కొన్ని రాష్ట్రాలలో మావోల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినా ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, చత్తీస్‌గఢ్ మహరాష్ట్ర చత్తీస్‌గఢ్ సరి హద్దు ప్రాంతాలలో మావోయిస్టు ఉద్యమం ఉదృతంగా సాగుతుంది.ప్రధానంగా చత్తీస్‌గఢ్ రాష్టాన్ని సేఫ్ జోన్ మలుచుకొని తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. చత్తీస్‌గఢ్ లో ప్రధా నంగా బీజాపూర్ సుకుమా దంతెవాడ నారాయణపూర్ కాంకేర్ జిల్లాలో మావోయిస్టు ఉణికి బాగా ఉన్నట్లు గుర్తించారు. రోజురోజుకు ఉధృతం అవుతున్న మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సమయంలో మావోయిజం అంతం అవుతుందా అన్న సవాలక్ష ప్రశ్నలు ఉత్పన్నం అయ్యాయి.ఈ క్రమంలో చత్తీస్‌గఢ్ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేంద్ర మరింత దూకుడు ప్రదర్శించి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ప్రతి మూడు కిలోమీటర్లు బేస్ క్యాంపులను నిర్మిం చింది.కూబింగ్ చేపట్టింది. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో గతంలో మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి లొంగిపొయి నవారిని సల్వాజుడుంలోను పనిచేసిన వారికి పొలీస్ శాఖలో ఉద్యోగాలు కల్పించి ప్రత్యేక శిక్షణ ఇచ్చి మావోయిస్టుల పై దాడులకు దింపారు.చత్తీస్‌గఢ్ ప్రధానంగా డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా మహిళా కమాండోలు బలగాలు ముఖ్యమైనవి మహరాష్ట్ర సి60 ఒరిస్సా స్పెషల్ ఫోర్స్ వంటివి ఈ కోవకు చెందినవి. వీరందరూ గతంలో మావోయిస్టు ఉద్యమంలో పనిచేసిన వారు కావడం గమనార్హం. అబూజ్ మఢ్ బస్తర్ ప్రాంతంపై వీరికి పట్టుఉండటంతోపాటు ముళ్లనుముళ్లతోనే తియ్యాలని మావోల పై యుద్దానికి వీరిని ఉసిగొల్పాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

మావోయిస్టులకు పట్టున్న బస్తర్ దండకారణ్యంలో అబూబ్ మఢ్ అటవి ప్రాంతంపై తుపాకీ గురిపెట్టింది..మావోయిస్టు ప్రాభావిత ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని వారికి పట్టున్న ప్రాంతాలైన సిలిగేరు బాసగూడెం పువ్వర్తి కొండపల్లి కవురుగట్ట పామేడు ధర్మారం జీడిపల్లి ప్రాంతాలలో నూతన బేస్ క్యాంపులను నిర్మించింది.ఆయా క్యాంపుల ద్వారా నిత్యం కూబింగ్ చేపట్టింది.ఈ క్రమంలో అనేక సార్లు ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి.2024లో మావోయిస్టు ఉద్యమానికి గడ్డుకాలంగా చెప్పవచ్చు ఏడాది కాలంలో వరుసగా జరిగిన ఎన్ కౌంటర్లలో 280మంది వరకు మావోయిస్టులు మృతిచెం దారు.



మరో నాలుగు ఎనిమిదివందల మంది లొంగిపొగా 400 మంది వరకు అరెస్టు చేసారు.2025 లో ఇప్పటి వరకు 54 మంది మృతిచెందగా 100 మంది వరకు లొంగిపొవడం జరిగింది.

**మృతుల్లో అగ్రనేతలు**

గడిచిన ఏడాది కాలంలో వివిధ ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందారు.మృతుల్లో కేంద్రకమిటీ సభ్యుడు చలపతి బాలన్న బాలకృష్ణ మనోజ్ చలపతి బార్యతో పాటు చత్తీస్‌గఢ్ కేడర్‌కి చెందిన అనేక మంది ఉన్నారు.అలాగే తెలంగాణకేడర్‌కి చెందిన మరికొంత మంది మావోయిస్టులు మృతి చెందారు. కరకగూడెం మండలంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ చెందిన లచ్చన్న తో పాటు మరో ఆరుగులు మృతిచెందగా ములుగు జిల్లా ఏటూరునాగారం అటవి ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో భూపాలపల్లి జిల్లా కేడర్‌కి చెందిన భద్రుతోపాటు మరో ముగ్గురు మృతిచెందారు. ఇటీవల పూజరికాంకేర్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 16మంది మావోయిస్టులు మృతిచెందగా అందులో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ ఉన్నట్లు మావోల పేరుతో లేఖ విడుదల కావడం వెనువెంటనే చత్తీస్‌గఢ్ పోలీసులు మృతిని దృవీకరిండం సంచలనం కలిగించింది.ఈ క్రమంలో మూడు రోజుల తర్వాత దామోదర్ సేఫ్ అంటు సమాచారం అందటంతో ఊపిరిపీల్చుకున్నారు ఆయన అబిమానులు సానుభూతిపరులు.

**కొంపముంచుతున్న టెక్నాలజీ**

మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది.మావోల స్ధావరాలు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టింది.డ్రోన్లు రాడార్ సాటిలైట్ సిగ్నల్ వంటి అధునాతన టెక్నాలజీ ఉపయోగించి ఉణికిని పసిగట్టి దాడులకు దిగుతుంది. మారోపైపు కొరియర్ వ్యవస్థను పట్టుదిట్టం చెయ్యడం ఇంటిలిజెన్సీ సహకారంతో దాడులకు దిగుతూ మావోల కట్టడికి పూనుకుంది.గడిచిన ఏడాది కాలంపాటు మావోయిస్టుల భద్రతా బలగాలే పట్టుసాదించాయి.

**త్వరలో మావోయిస్టు రహిత ఇండియా చూస్తాం..**
**కేంద్ర హోంమంత్రి అమిత్ షా**

2026 కల్లా మావోయిస్టు రహిత ఇండియా కూస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటిం చారు. అదే విధంగా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు డిజిపితో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేస్తున్నారు.మరో ముందడుగు వేసి మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత హిడ్మా ఇలాకాలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపును సందర్శించి భద్రతా బలగాలకు పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు చేది బలగాల్లో మనోధైర్యాన్ని కల్పించారు. చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఆ రాష్ట్ర హోం మంత్రి విజయ్ శర్మలు మావోయిస్టు నిర్మూలను కంకణం కట్టుకొని అణిచివేత మరింత ఊతం ఇస్తున్నారు.

**మనుగడపై మల్లగుల్లాలు**

దాదాపు రెండు దశాబ్దాలుగా చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో ఎదురులేని శక్తిగా పాలించిన మావోయిస్టులకను నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు.మునుపెన్నడూ లేని విధంగా వందలాది ప్రత్యేక బలగాలు జరుపుతున్న దాడులతో కాలవికలం అవుతున్నారు.మావోయిస్టు ఉద్యమంలో మెరికల్లాంటి పిఎల్ జిఏ బలగాలు భద్రతా బలగాల దాడులను తిప్పికొట్టలేకపొతున్నాయి.మారోవైపు బంకర్ల దాచిన ఆయుధ సంపత్తినీ ఆయుధ కర్మాగాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకుంటు పొతున్నాయి. నిత్యం జరుగుతున్న కూబింగ్ కొంత మంది ఆలోచనలో పడి స్వచ్ఛందంగా లొంగిపొతున్నట్లు తెలిసింది.బస్తర్ దండకారణ్యంలో జరుగుతున్నా దాడులను ఎదుర్కొనేందుకు మావోలు సవాలక్ష సవాళ్లను అదిగమించాల్సిన పరిస్ధతి నెలకొంది.కాగా మావోయిస్టులపై భద్రతా బలగాలు జరిపిన దాడుల్లో మావోయిస్టులకు పెద్దగా నష్టం వాటిల్లడంలేదని గ్రామాలపై బలగాలు దాడులు జరిపి అనేకమంది అమాయక ఆదివాసీలను పొట్టిన పెట్టుకుంటున్నారని మావోల వాదన.

**ఖనిజ సంపదనను దోచుకునేందుకే**
**ఆదివాసీలపై దాడులు: మావోయిస్టులు**

చత్తీస్‌గఢ్ ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదివాసీలపై దాడులకు పాల్పడుతుందని మావోయిస్టు అంటున్నారు.అటవి సంపదపై ఆదివాసీలకు మాత్రమే హక్కుఉందని జల్ జంగల్ జమీన్ అనే నినాదంతోనే మావోయిస్టు ఉద్యమం నడుస్తుందని అడవుల నుండి ఆదివాసీలను వెల్లగొట్టే చర్యలు మానుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ కార్యకలాపాలను మేధావులు ప్రజలు విద్యార్ధులు ప్రజా సంఘాలు ఖండించాలని పిలునిస్తున్నాయి.

**మావోయిజానికి అంతం లేదు**
**ఉద్యమ పంథా మార్పు ఆలోచనలో మావోయిస్టులు**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకుంటున్న విధంగా మావోయిస్టు ఉద్యమం అంతంకాదని మావోయిస్టు రహిత రాజ్యం ఉండబోదని మావోయిస్టు అగ్రనేతలు పలుమార్లు వెల్లడించిన దాఖలాలు ఉన్నాయి.భారతదేశంలో అటవి ప్రాంతం చాలచోట్ల అటవిప్రాంతం ఉందని ఒకప్పుడు నల్లమల నేడు చత్తీస్‌గఢ్ రేపు మరో అటవి ప్రాంతానికి మారే అవకాశం ఉంటుంది తప్ప ఉద్యమానికి వచ్చిన ధోకా ఏం లేదు అన్నట్లు తెలిసింది.ఉద్యమాన్ని మరోచోటి మర్చే అలోచనలో కేంద్ర నాయకత్వం అలోచిస్తున్నట్లు తెలిసింది.కాగా చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం జరుగుతున్న దాడులతో ఆ ప్రాంతంలో నివసించే ఆదివాసీల మనుగడ కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. ●

# విషాద 'సంగమం'

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

**అ**దొక పూనకం, అదొక పరవశం, ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ వాతావరణాన్ని పరిశీలిస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. అటువంటి చోట హఠాత్తుగా ఊహించని విషాదం సంభవించింది. హరహరమహాదేవ వంటి భగవన్నామ నినాదాలతో ప్రతిధ్వనిస్తున్న త్రివేణీ సంగమ ప్రాంతం అనుకోని విధంగా ఆర్తనాదాలు, హాహాకారాలతో హోరెత్తింది. అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి అటువంటి అటువంటి భీతావహ పరిస్థితి తలెత్తుతుందని ఎవరూ ఊహించలేకపోయారు. మౌన అమావాస్య (29,జనవరి) ఘడియలు ప్రారంభమవుతుండగా గంగలో మునిగితే సద్గతులు ప్రాపిస్తాయనే విశ్వాసం కొన్ని లక్షల మందిని ఒకేసారి 'సంగమ' ప్రాంతానికి తీసుకువచ్చింది. అందరిలోను కనిపించని తొందర. రెండు వారాలుగా అంతా ప్రశాంతంగానే సాగుతోంది. సాధారణ భక్తులు, అసాధారణ వ్యక్తులు అంతా చాలా జాగ్రత్తగానే పుణ్యస్నానాలు చేసి వెళుతున్నారు. కనివినీ ఎరుగనంతటి భద్రతా ఏర్పాట్లు జరగడంతో అంతా సజావుగానే సాగుతోంది. అటువంటి దశలో గత బుధవారం తెల్లవారుఝామున అనూహ్యంగా ఈ ఘోరకలి సంభవించింది. ఎందరు మరణించారనే అంకెల్లో తేడాలున్నా కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయారన్నది నిజం. దాదాపు 100 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. భక్తుల రద్దీ లక్షల నుంచి కోట్లకు చేరేసరికి 'సంగమం' క్రిక్కిరిసిపోయింది. సువిశాల గంగాతీరమే అయినా అన్నికోట్లమంది ఒక్కచోటుకు చేరితేవారికి నిలువనీడ ఎక్కడ ఉంటుంది? పైగా తొక్కిసలాట జరిగేసరికి సాధారణ భక్తులు, అసాధారణయోగులు అనే తేడాలేకుండా'సంగమ' మంతా విశాదమయమై పోయింది. మౌని అమావాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులురావచ్చని అధికారులు అంచనా వేశారు గానీ అంతకంటె చాలా ఎక్కువే వచ్చినట్లుతెలుస్తోంది. మహాకుంభ్ గంగలో మునగాలన్న ఏకైక కాంక్షతో పిల్లలు, వృద్ధులను తీసుకుని అంతాతీరం చేరేసరికి తొక్కిసలాటకు ఆస్కారం కలిగింది. తెల్లవారకుండా స్నానం ముగించాలనే తొందరలో ఆ చీకటిలోనే ఒకరినొకరు తోసుకుంటూ నీటిలోకి వెళ్లారు. కొందరు కిందపడిపోయారు. కొందరు నీటిలో మునిగిపోయారు.ఎవరితలపై ఎవరుఎక్కారో తెలియని విషాదకరపరిస్థితి. పిల్లలు తప్పిపోయారు. వృద్ధులు కిందపడి లేవలేకపోయారు. అన్ని కోట్ల మంది అలా తొందరపడేసరికి అక్కడి పోలీసులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఒకరినో, పదిమందినో, వందమందినో అయితే అదుపు చేయగలరు కానీ లక్షలు, కోట్లమందికి ఒకే పూనకం ఒకేసారి వస్తే ఎవరాపగలరు? కొందరు భక్తులు బారికేడ్లను విరగ్గొట్టి రెండోపక్కకి దూకడంతో, వారు లక్షల సంఖ్యలో ఉండటంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని అధికారులు వాదిస్తున్నారు. అదికూడా నిజమేకావచ్చు. వివిఐపిలకు 'ప్రత్యేకం'గా ఏర్పాట్లు ఏమీలేవని అధికారులు



తొక్కిసలాట దృశ్యం

అంటున్నా, వాస్తవానికి ఆ పరిస్థితిలేదు. వివిఐపి ఘాట్‌లు ప్రశాంతంగానే ఉన్నాయి. తొక్కసలాట జరిగినదంతా 'సాధారణ భక్తులు' నిండిపోయిన ప్రాంతంలోనే సంగమం ముఖద్వారంవద్ద పుణ్య స్నానాలు చేస్తే మరింత అధిక పుణ్యం వచ్చి స్వర్గంలో సీట్లు రిజర్వు అవుతాయనే ప్రచారం జరగడంవల్ల కాబోలు! ఈసాధారణ భక్తులందరు అక్కడికే తండోపతండాలుగా చేరడంతో తొక్కిసలాట కూడా అక్కడే జరిగింది. ఉత్తరదిశ నుంచి ప్రవహించే గంగానది, దక్షిణదిశ నుంచి వచ్చే యమునానది ఎక్కడైతే కలుస్తున్నాయో అదే 'సంగమ' ప్రదేశం. ఆ రెండింటిని అంతర్వాహినిగా ఉన్న సరస్వతీనది కలియడంతో 'త్రివేణిసంగమం'గా ఎప్పటినుంచో అందరి ఆదరణ పొందుతోంది. కుంభమేళా (12 సంవత్సరాలకు జరిగే పుష్కరాలు) అర్ధకుంభ మేళాలు ఎన్నోజరిగాయి. 12 కుంభమేళాలు అంటే 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాకుంభ్‌మేళా కావడంతో దీనికి మరింత ప్రత్యేకత ఏర్పడింది. ముఖ్యంగా సాధుసన్యాసులు, నాగసాధువులు ఈ మహాకుంభమేళాలో ఎక్కువ హల్‌చల్ చేయడంతో భక్తుల ఒత్తిడి మరింత పెరిగింది. సాధువులు జరిపే ఊరేగింపులు మరో ప్రత్యేకఆకర్షణ. ఇటు స్నానాలు, అటు ఊరేగింపులను చూడటానికి, సాధువుల ఆశీస్సులు అందుకోవడానికి పరుగులెత్తే భక్తులతో రోజు అదేరద్దీ కనిపించినా మౌనిఅమావాస్య సందర్భంగా అది అనేకరెట్లు పెరిగిపోయింది. సాధువులపై హెలికాప్టర్ల నుంచి కురిపించే పూలవర్షంలో తాము కూడా చేరాలనే తపన భక్తులందరిలో రోజూ 'తొక్కిసలాట' పరిస్థితినే సృష్టిస్తున్నా గత బుధవారం మాత్రం ఊహించలేని స్థాయికి చేరింది. గత కుంభమేళాలో కూడా తొక్కిసలాట జరిగినా అది గంగాతీరంలోకాదు. మౌని అమావాస్య రోజునే ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. స్టేషన్‌లోని ఫుట్ ఓవర్‌బ్రిడ్జి కూలడంతో జరిగిన తొక్కిసలాటలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికిముందు 1986 లో జరిగిన కుంభమేళాలో 200మంది తొక్కిసలాటలోనే ప్రాణాలుకోల్పోగా, అంతకంటెముందు 1954 కుంభమేళాలో దాదాపు 800 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలన్నీ తొక్కిసలాటలే. అది తొక్కిసలాటలు జరిగే సందర్భం గనుక జాగ్రత్త చర్యలు మరింత సమర్థంగా తీసుకొని ఉంటే ఇంత ప్రాణనష్టం ఉండేదికాదనిపిస్తుంది.ఆధునిక సాంకేతిక సౌకర్యాలనేకం అందుబాటులోకివచ్చాయి గనుక మరింతమెరుగ్గా నిర్వహణ చేయవచ్చు. కొన్ని వేలకోట్లు నిర్వ హణకు ఖర్చు పెడుతున్నారు. తొక్కిసలాటలు జరుగకుండా చేయగలిగితే భక్తులు బొందితో కైలాసం చేరినట్లేఅనుకోవాలి. వసంతపంచమి,మాఘపౌర్ణమి, శివరాత్రిరాబోతున్నాయి. ఆమూడు సందర్భాలలో పుణ్యస్నానాలకోసం కోట్లమంది పోటీపడతారు.మరోసారి తొక్కిసలాట జరగకుండాఆదిత్యనాథ్ ప్రభుత్వం మరింత పటిష్టచర్యలు తీసుకోవడం చాలాఅవసరం. గత 18రోజుల్లో 3 అగ్ని ప్రమాదాలు సంగమప్రాంతంలో సంభవించాయి. ఇది కూడా కలవరపరిచే విషయమే మరి. ●

# సంక్షోభం అంచున సెర్బియా

సెర్బియా

**గన్ని మోహన్**

**ఆ**గ్నేయ ఐరోపాదేశం సెర్బియాలో రాజకీయ సంక్షోభం ముదిరిపోతోంది. దీనికితోడు దేశంలో అవినీతి పెరిగిపోతోందన్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు పెరిగిపోయాయి. అధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిక్ పాలనపైసర్వత్రా నిరసనలు పెరిగిపోయాయి. పొరుగుననే ఉన్న కొసావోతో కూడా ఉద్రిక్తతలు రెచ్చగొట్టేవిధంగా దేశాధ్యక్షుడు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పెరిగిపోయాయి. ప్రాంతీయంగా అనిశ్చితి పెరిగిపోతోంది. జాతుల హింస కూడా రగులుకుంటుండటంతో సెర్బియా ప్రధానమంత్రిమిలియోస్ వ్యూసెవిక్ రాజీనామాచేయడంతో ఈ సంక్షోభం మరింత ముదిరిపోయింది. దేశంలోని ప్రధాన నగరం నోవిసాద్‌లో రైల్వేస్టేషన్ పైకప్పుకూలిపోవడం అందుకు కారణం అవినీతివల్లనే ఇలా నాసిరకం నిర్మాణం జరిగిందన్న నిరసనలతో దేశం అట్టుడికిపోతుండటంతో ప్రధాని రాజీనామాకు దారితీసింది. ముందు విద్యార్థులతో ప్రారంభం అయిన ఈ నిరసనలు రానురాను రైతులు, ఇతర అన్నివర్గాలుకూడా వచ్చిచేరాయి. రాజధాని బెల్‌గ్రేడ్‌లోని వీధులన్నింటినీ స్తంభింపచేసారు. ప్రస్తుత ప్రధాని ఒకప్పుడు నోవిసాద్ నగరానికి మేయర్‌గా వ్యవహరించిన వ్యక్తికావడం, దీనికితోడు దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ వూసిక్‌కు విధేయుడుగా కొనసాగుతుండటంతో రాజీనామా డిమాండ్‌కు తలొగ్గాల్సి వచ్చింది. అధ్యక్షుడు వూసిక్‌సైతం రాజీనామాచేయాలన్న డిమాండ్ మరోవైపు భారీగాపెరిగింది. 1968 తర్వాత మళ్లీ భారీ ఎత్తున జరిగిన నిరసన ప్రదర్శనలు దేశంలోరాజకీయ సంక్షోభానికి దారితీసాయి. ఫలితంగా పాలన మార్పిడి అనివార్యం అవుతోంది. ఆనాటి నిరసనలకే అప్పటి అధ్యక్షుడు స్లోబోదాన్ మిలోసెవిక్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అల్లర్లను అదుపుచేసేందుకు పోలీసులు వ్యవహరించిన తీరుతో 15మంది చనిపోయారు అనేకమంది తీవ్రగాయాలపాలయ్యారు. ఈ సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అధ్యక్షుడు, ప్రధాని రాజీనామాచేసి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్ వచ్చింది. మేం దేశ రాజకీయాలను ప్రక్షానచేయాలని భావించడం లేదని అదికారపార్టీ మాపై ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలని, రాజ్యాంగ బద్ధం కాదని చెపుతున్నా మేం మాత్రం అవినీతిరహిత పాలన అందించే ప్రభుత్వాన్నే కోరుకుంటున్నట్లు అక్కడి విద్యార్థినేతలు చెపుతున్నారు. మొత్తం వ్యవస్థ ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. ఇందుకు గతంలోజరిగిన సంఘటనలను కూడా ప్రస్తావిస్తూ ఆనాటి ప్రధాన మంత్రి జోరాన్ డిండిక్‌ను 2003లో హత్య చేసిన ఉదంతాన్ని గుర్తుచేస్తున్నారు. పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా ఉన్న సంస్కరణలు తీసుకురావడంతోపాటు వ్యవస్థీకృత నేరాలుకట్టడి, మాఫియాలను అంతం చేయాలన్న ప్రణాళికలతో ఆయనే అంతం అయ్యాడని ఆందోళనకారులు చెపుతున్నారు.అవినీతి క్రమేపీ మరింతగా పెరిగిపోతోందని, రాజకీయ జోక్యం మితిమీరిందని,




అలెగ్జాండర్ వూసిక్

అక్రమంగా ఎన్నికలుజరగడం, స్వతంత్రమీడియాపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించడంతో ప్రభుత్వ వ్యతిరేకత నానాటికీ పెరిగిపోయింది. నిరసనలను అణిచివేసేందుకు ప్రభుత్వ మద్దతుదారులు విద్యార్థులపై దాడులుచేయడం, నిరసనప్రదర్శనల్లోకి ముసుగులుధరించిన ఆగంతకులు కార్లను పోనివ్వడం వంటి పనులతో ఉద్రిక్తత మరింతగా పెరిగిపోయింది. అధ్యక్షుడు వూసిక్ నేతలందరినీ పిలిచి బుజ్జగించాలని చూసినా వ్యవస్థ మొత్తం ప్రక్షాళనకావాల్సిందేనని ఆందోళనకారులు స్పష్టం చేయడంతో ప్రధాననగరాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న నేతలందరినీ వూసిక్ ప్రభుత్వం అరెస్టులు చేయిస్తోంది. ఒక్క అవినీతి వ్యతిరేక ఉద్యమం మాత్రమే మేం చేపట్టలేదని వ్యవస్థను మొత్తం ప్రక్షాళన చేయాలన్నదే తమ అభిమతమని చెపు తున్న సెర్బియా నేతల నిరంతర నిరసనలతో ఇపుడు ఈ యూరోప్ దేశం అట్టుడికిపోతోంది. 250 స్థానాలున్న జాతీయ అసెంబ్లీలో ఇపుడు అధికార పార్టీలోనే దేశాధ్యక్షుడిపై అసమ్మతి పెరుగుతోంది. కేవలం రైల్వేస్టేషన్ పైకప్పు కూలినందుకే కాదని అవినీతి పెరిగిందనడానికి మాత్రమే ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. ఆనాడు మేయర్‌గా వ్యూసెవిక్ కొనసాగడం ఆపై అధ్యక్షుడు వూసిక్‌కు విధేయుడిగా మారడంతో సెర్బియా ప్రోగ్రెసివ్ పార్టీతరపున ప్రధానమంత్రికి ఎంపికయ్యారు. ఇపుడు విద్యార్థిరంగం నుంచి ఎగిసిన నిరసన ప్రదర్శనల్లో అన్ని వర్గాలు కూడా పాలుపంచుకోవడంతో ఇపుడు పాలక ప్రభుత్వానికి దిగిపోవాల్సిన అనివార్య పరిస్థితులు అలుముకున్నాయి. ఇపుడు అధ్యక్షుడు సామదానబేధ దండోపాయాలు ఉపయోగిస్తున్నా అవేమి ఫలించడంలేదనే చెప్పాలి. యుగోస్లేవియా, మాంటెనెగ్రోలతో కలిసి కింగ్‌డమ్ ఆఫ్ సెర్బియాగా కొనసాగిన ఈ దేశం రెండుదశాబ్దాల క్రితమే స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. కేవలం 67 లక్షలకు మించని జనాభా ఉన్న ఈ దేశ జిడిపి 191.6 బిలియన్ డాలర్లుగా ఉంది. తలసరిఆదాయం కూడా ప్రపంచంలో 67వర్యాంకుతోఉంది. 29,038 డాలర్లని నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. గతఏడాది డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో 47శాతం ఓట్ల మెజార్టీతో వూసిక్ అధ్యక్ష పదవిని చేపట్టారు. అయితే అంతర్జాతీయ ఎన్నికల పరిశీలక మిషన్‌మాత్రం అనేక తీవ్రస్థాయి అవకతవకలు జరిగాయని, ఓట్లు కొనుగోలు చేసారని, బ్యాలెట్ బాక్సులు ఎత్తు కెళ్లారన్న ఫిర్యాదులపై విచారణ జరపాలని, అందువల్ల ఈ ఎన్నికలను అంగీకరించబోమని వెల్లడించింది. 2012 నుంచి అధికారలో ఉన్న ఎస్ఎన్ఎస్ పార్టీ మరోసారి అధికారం అడ్డదారిలో చేపట్టిందన్న విమర్శలు ఎక్కువయిపోయాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అయితే మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, మీడియా స్వేచ్ఛను తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలు వూసిక్‌పై పెరిగాయి. ఈ పరిస్థితుల్లో సెర్బియా అధ్యక్షుడు వూసిక్ కార్యాచరణ ఎలా ఉంటుందన్నదే ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నలుగుతోంది. ●

# కృష్ణాజల వివాదానికి ఏదీ పరిష్కారం?

**బొల్లిముంత సాంబశివరావు**

కృష్ణా నదీ జలాల పరిష్కార బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2ఈనెల 16న జరిపిన సమావేశంలో తెలంగాణ అధికారులు విభజన చట్టంసెక్షన్ 89, 1956 చట్టంలోని సెక్షన్ 3పైన ఒకేసారి విచారణ జరపాలని కోరగా, ఏపీ అధికారులు మాత్రం సెక్షన్ 89పై జరగాలని కోరారు. రెండు వాదనల తర్వాత ముందుగా సెక్షన్3పై వాదనలు వింటామని చెప్పి సమావేశాన్ని ఏప్రిల్19కి వాయిదా వేసింది. రెండు రాష్ట్రాల జలవివాదాల నేపథ్యంలో హైద్రాబాద్‌లో కృష్ణానది యాజమాన్య బోర్డురెండు రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరిపింది. తెలంగాణ నీటిపారుదల అధికారులు 71శాతం తెలంగాణకు, 29శాతం ఏపీకి కేటాయింపులు చేయాలని కోరగా, ఏపీ నీటిపారుదల అధికారులు కృష్ణా ట్రిబ్యునల్ 1 కేటాయించిన విధంగా ఏపీ66శాతం, తెలంగాణకి 34శాతం కేటాయింపులు చేయాలని కోరారు. రెండు వాదనల తర్వాత నదీజలాల కేటాయింపు ట్రిబ్యునల్ 2 త్రిసభ్య కమిటీలో నిర్ణయించుకోవాల్సి ఉందని, అప్పటి దాకా ప్రస్తుతం అమల్లో ఉన్న 66:34 నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరుగుతాయని మేనేజ్‌మెంట్ బోర్డు పేర్కొంది. ప్రతిరాష్ట్రానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావటంతో రాష్ట్రాల మధ్య నీటిపంపకంలో తగవులు ముందుకువస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వాలు, ఆ తగవులను పెంచుతున్నాయే తప్ప పరిష్కారం చేయటంలేదు. కృష్ణానదీ జలాల పంపకంలోమోడీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిత్యతగవులుగా మార్చింది. కేంద్రమంత్రి వర్గం తెలుగురాష్ట్రాల కృష్ణా నది నీటిపంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్2కు మోడీ ప్రభుత్వం అప్పగించటం అందులోభాగమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణానది పెద్దనది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటిపంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల మధ్య నీటిపంపకం కోసం ఆనాటి కేంద్రప్రభుత్వం 1969 ఏప్రిల్లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. దీనికి ఆర్ఎస్ బచావత్ అధ్యక్షులు కాగా,డి.ఎం బండారి, డి.ఎం సేను సభ్యులుగా ఉన్నారు. ఇదే బచావత్ ట్రిబ్యునల్‌లాగా ప్రచారం పొందింది. కృష్ణానదీ నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్రప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చేనీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టీఎంసీల అంచనా వేసి, అందులో 25శాతం మహారాష్ట్రకు, 50 శాతం కర్ణాటకకు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25శాతం పేర్కొంది. మిగులు జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంట్ జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవటంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియటంతో, దాన్ని పొడిగించకుండా అది ఉండగానే, జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్‌ఎస్పి శ్రీవాస్తవ, జస్టిస్ డికెసేఠ సభ్యులుగా 2004 ఏప్రిల్లో కొత్తట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. శ్రీవాస్తవ మరణించగా ఆయన స్థానంలో బిపి దాసును నియమించింది. దీనిపేరు కృష్ణావాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ 2. దీన్నే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈట్రిబ్యునల్ 2007 జూలైలో పని ప్రారంభించి, రెండు రాష్ట్రాల వాదనలు తర్వాత గత కేటాయింపులను కొనసాగిస్తూనే మిగులు జలాల కేటాయింపులు కూడా చేసింది. కర్ణాటక ఆల్మట్టి ఎత్తుప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వ్యతిరేకించి సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. 2014లో రాష్ట్రవిభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్య ముందుకు వచ్చింది. నీటి కేటాయింపులలో అన్యాయం జరిగిందనే వాదనను తెలంగాణ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందునుంచి ఉన్న 811 టీఎంసీల నీటిలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు పంపకం చేయటం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఇంతకుముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దాని వాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ కావాలని తెలంగాణ కోరుతున్నది. దానికోసం 2014లోకేంద్రానికి లేఖ రాసింది. కొత్తట్రిబ్యునల్ గురించి మాట్లాడకుండా కేంద్రం మాత్రం పాతట్రిబ్యునల్‌ను రెండు సంవత్సరాలను పొడిగించింది. తిరిగి కేటాయింపులు కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి తగవులు పరిష్కరం కావటం ఇష్టంలేని కేంద్రప్రభుత్వం,వివాదం సుదీర్ఘకాలం కొనసాగేలా రెండు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది.ఇది కేంద్రప్రభుత్వ మోసపూరితనిర్ణయం. కృష్ణానది జలాలు నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలుండాలి. మహారాష్ట్ర, కర్ణాటకను మేనేజ్మెంట్ బోర్డు నుంచి మినహాయించటమంటే, వాటిని వివాదం నుండి తప్పించటమే. తెలంగాణ, ఏపీలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయటమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటితగవులు ప్రారంభమైనాయి. ఇదికేంద్ర ప్రభుత్వం సృష్టించినదే. కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కృష్ణా డెవలమెంట్ బోర్డును వ్యతిరేకించకపోవటం రెండురాష్ట్రాలు చేసిన తప్పిదం. కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పడినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండురాష్ట్రాలకు ఎంతనీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్పసమస్యల పరిష్కారంవైపు బోర్డువెల్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయి. అనేకసార్లు రెండురాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కృష్ణారివర్ మేనేజ్మెంట్ బోర్డును పక్కనపెట్టి రెండు రాష్ట్రాలు నీటిపథకాలను ప్రకటించటం ప్రారంభించాయి. కొత్తట్రిబ్యునల్ ఏర్పాటు చేసి నీటి పంపకం చేయాలని, పాతపంపకాలను పక్కనపెట్టి 50:50 శాతం నీటికేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం, డిమాండ్ చేస్తూ ఉన్నది. ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది.కేంద్రప్రభుత్వం కూడా తెలంగాణ ప్రతిపాదనకు ఆమోదంతెలపలేదు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ సమావేశంలో తెలుగురాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్2కు అప్పగించటం జరిగింది. విభజన చట్టంలోని సెక్షన్5 (1)( నియమిత తేదీనుంచి 10 సంవత్సరాలకుమించని కాలానికి నిర్ణయం)కింద తెలంగాణ,ఆంధ్రప్రదేశ్రాష్ట్రాల మధ్యప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌కు విభజన సెక్షన్లోని 89కిలోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది. ఈట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాలు సేకరించడంతోపాటు, అంతర్రాష్ట్ర నదీజలాల చట్టం 1956 సెక్షన్ (3)కి లోబడిపరిష్కారం చేస్తుదని చెప్పింది తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్1 ప్రకారమే నీటిపంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన కేంద్రప్రభుత్వం అకస్మాత్తు కృష్ణాజలాల పరిష్కార బాధ్యత కృష్ణావాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్2కి అప్పగించటం వెనక 2023లో తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో లబ్దిపొందటం కోసమే!కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నదీ జలాల పంపకం కోసం ఏర్పడిన ట్రిబ్యునల్ నాలుగు రాష్ట్రాలకు సంబంధించిందిగా ఉండాలి.దాన్ని ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితం చేసిన కేంద్రనిర్ణయం సైరందికాదు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల వివాదాన్ని సంవత్సరాల తరబడి నాన్చుతూ, కొనసాగేలా చేయటం కేంద్రం ప్రభుత్వ కుఠిలనీతికి నిదర్శనం. ఆల్మట్టి ఎత్తువిషయంలో కర్ణాటకకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అదే ట్రిబ్యునల్ నీటి పంపకాల విషయంలోతీసుకునే నిర్ణయాలు వివాదాస్పదంగానే ఉంటాయి. ●

## సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన హెచ్చరిక చేశారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ 11వ వార్డు ఏడో సచివాలయంలో అర్హులైన లబ్దిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, తాగునీటి సమస్య, అంతర్గత రహదారుల అభివృద్ధి,ఇ విద్యుత్ సౌకర్యం, పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ప్రభుత్వ ఆర్థిక సహాయం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి తాలూకు మరణ ధృవీకరణ పత్రం సచివాలయ సిబ్బంది మంజూరు చేయలేదని ఫిర్యాదు చేయడంతో సచివాలయ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కమీషనర్ డానియల్ జోసఫ్, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, షేక్ ఫిరోజ్, బుల్లా బాలబాబు, రిజ్వాన్, రబ్బాని, ఖాన్ ఇస్మాయిల్, కాశీం, కోట సురేష్‌బాబు, చింతం కిరణ్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**

ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి అందజేశారు. గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య వారి విజ్ఞప్తి మేరకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీ కృష్ణ డిసిసిబి వారు రూపొందించిన స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష సామాగ్రిని మండవ మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అందచేశారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉలిచి పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 2025 పబ్లిక్ పరీక్షలలో 500పైన మార్కులు ఎంత మంది విద్యార్థులు సాధిస్తే ఒక్కరికి 25వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి నిధులు ఇస్తానని, పాఠశాల అభివృద్ధికి ఎప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొగాకు ఉత్పత్తి దారులు సమాఖ్య మాజీ అధ్యక్షులు చుంచు శేషయ్య, దుగ్గినేని వెంకటరావు, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, పిల్లట్ల సుధాకర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, చుంచు సింగయ్య, ఎర్రంనేని వెంకట శేషయ్య, ఎర్రంనేని నరసింహారావు, చుంచు వాసుబాబు, నన్నపనేని వెంకటరావు, బోయిడి ఆంజనేయులు, మండవ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో "ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్" విద్యార్థుల సాధికారత కార్యక్రమం



**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**

ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 జనవరి 29 నుండి 31 వరకు "ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ వారి జనరేటివ్ ఏఐ " అనే అంశంపై విద్యార్థుల సాధికారత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తృతీయ సంవత్సరం ఏఐడిఎస్ మరియు ఏఐఎంఎల్ విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ఇన్ఫోసిస్ సౌత్ జోన్ మేనేజర్ మరియు అసోసియేట్ ట్రైనర్ పృధ్వి ఆదిశేష ముఖ్య అతిథిగా హాజరై, అప్లైడ్ జనరేటివ్ ఏఐ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ, జనరేటివ్ ఏఐ వివిధ రంగాల్లో సృజనాత్మక పరిష్కారాలు, డేటా విశ్లేషణ, అభివృద్ధి కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే, ఓపెన్ ఏఐ జి పి టి మోడల్స్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఆధునిక సాంకేతిక పరిష్కారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, సృజనాత్మకతను ప్రోత్సహించడం ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని చెప్పారు. ఈ అభివృద్ధి వినూత్న ఆలోచనలు, పరికరాలు, పరిష్కారాలను రూపొందించడానికి సహాయపడుతూ పరిశ్రమకు అనుగుణంగా మరిన్ని అవకాశాలు కల్పిస్తుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వి. కె. మూర్తి, మద్దిశెట్టి కళ్యాణ్, ఏఐడిఎస్ విభాగాధిపతి డాక్టర్ కె. సుధీర్ చక్రవర్తి, ఏఐఎంఎల్ విభాగాధిపతి హీనా కౌసర్, పేస్ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ స్పాక్ స్వర్ణలత, కార్యక్రమ సమన్వయకర్త కె. సురేష్ బాబు, ఇతర అధ్యాపక బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీకి మొండి చేయి చూపిన ఆంధ్ర కోడలు నిర్మలమ్మ

*- కేంద్ర బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్ - కొత్త సీసాలో పాత సారా*

*- కేంద్ర బడ్జెట్‌పై ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ సైదా కామెంట్*



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఈనెల 5వ తేదీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉంటే 1వ తేదీ హుడా వుడిగా బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆంతర్యం ఏమిటని ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ సైదా అన్నారు. ఇది ఢిల్లీ, బీహార్ ముందస్తు ఎన్నికల బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించడం సమంజసం కాదన్నారు .ఈ చర్యలతో బహుళార్థ సార్ధక ప్రాజెక్టు కాస్త చిన్నపాటి నీటి నిలుపుదల రిజర్వాయర్‌లా మారే అవకాశం అన్నారు. ఇది మరో ఎత్తిపోతల పథకం అన్నారు. కేవలం రూ.5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించడంపై ఎప్పటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది అని పేర్కొన్నారు.

## ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ వ్యాధికి కిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స




**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**

55 సవత్సరాలు గల మహిళా కుడి కనుగుడ్డు పక్కకి జరిగిపోయి వాపుకి గురై విపరీతంగా బాధ పడుతూ కిమ్స్ హాస్పటల్‌కి రావడం జరిగింది. ఇ.ఎన్.టి సర్జన్ డాక్టర్ కొనగళ్ల కార్తీక్ అన్నీ పరీక్షలు నిర్వహించి ఆమెకు ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ (కణితి) అను అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. మ్యూకోసీల్స్ సాధారణమైనప్పటికీ, ఇవి కన్నులోకి విస్తరించి దృష్టి కోల్పోయే ప్రమాదం చాలా అరుదుగా ఉంటుంది. ఇలాంటి వ్యాధికి మేజర్ కోతతో కుడినా సర్జరీ అవసరమైనా కానీ డాక్టర్ కార్తీక్ అత్యాధునికమైన ఎండోస్కోపీ పరికరంతో ఎటువంటి కోత లేకుండా చికిత్స నిర్వహించారు. ఎందుకనగా ఓపెన్ సర్జరీ చేసినట్లుయితే కన్ను విడిపోయి, నరాలు తెగిపోయి కనుచూపు పోయే ప్రమాదం ఉందని డాక్టర్ గారు పేషెంట్‌కి తెలిపారు. పేషెంట్ అంగీకారాలతో ఈ ఆరుదైనా సర్జరీ డా కార్తీక్ సమర్ధవంతంగా నిర్వహించారు. ఇలాంటి చికిత్స మెట్రోపాలిటన్ నగరాల్లోని ఆసుపత్రుల్లో మాత్రమే చేయగలరని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి హరిరెడ్డి తెలియజేసారు. ఇలాంటి చికిత్స ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్‌లో చేసినందుకు గర్వకారణంగా ఉందనీ తేలిపారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా అయినందుకు డాక్టర్ కార్తీక్ ఆనందం వ్యక్తంచేసారు. ఈ చికిత్సకు సహకరించిన వైద్య బృందంకి అభినందనలు తెలియజేసారు. ఇలాంటి అరుదైన వైద్యసేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందు ఉంటాయని ఇ.డి. టి. గిరినాయుడు తెలిపారు. కిమ్స్ హాస్పటల్స్ సి.ఓ.ఓ. కె. అంకిరెడ్డి సర్జరీ ని విజయవంతం చేసిన వైద్యబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## కేంద్రప్రభుత్వ బడ్జెట్ శుభపరిణామం: ఎమ్మెల్యే దామచర్ల



**ఒంగోలు, ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షలకోట్లు కేటాయించడం శుభపరిణామమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. గ్రామీణ అభివృద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతిని(ఎఫ్.ఆర్.బీ.ఎం) జీరోకి చేర్చారు. గతఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన ఏపీని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని, రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు.

## సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**కనిగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో శనివారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను లబ్దిదారులకు అధికారులు టిడిపినాయకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. 20వ వార్డులో తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, రబ్బానీ ఖాన్, అంజినాయుడు, 17వ వార్డు టీడీపీ ఆర్యవైశ్య నాయకులు దర్శి వెంకట సుబ్రహ్మణ్యం(యువరాజ్),కొతూతరులో తమ్మినేని సురేంద్రరెడ్డి,అచాల రవి,ఉండేలా శ్రీనివాసరెడ్డి, పునుగోడులో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు.

# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**



## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులో జరిగిన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. దారావారితోటలో దివ్యాంగులకు, కదలలేని స్థితిలో ఉన్న వారికి ఆమె నగదును అందించారు. అర్హులందరికి పెన్షన్‌లు అందించేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీఓ కే.లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ఒక్కసారిగా ఎందుకింత ఊరట..?

*- కొత్త పన్ను విధానంపైనే కేంద్రం ఫోకస్*

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆధాయ పన్నులో భారీ మార్పులు తీసుకువచ్చి మధ్య తరగతిని ఖుషి చేసింది. శనివారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.12లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో రూ.80 వేల వరకు మిగిలే అవకాశం ఉంది. ఓ వైపు వృద్ధి రేటు తగ్గడం, ప్రజలు కూడా ఖర్చులను కూడా తగ్గించుకోవడం, కీలక రాష్ట్రాల్లో ఎన్నిలక వంటి అంశాలు ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాత పన్ను విధానంతో పోలిస్తే కొత్తది చాలా సరళంగా ఉంది. ఇప్పటికే




పన్ను చెల్లింపు దారులలో దాదాపు 70శాతం మంది దీనిలోకి మారినట్లు గణంకాలు చెప్తున్నాయి. ఇప్పుడు తాజాగా కొత్త దానిలో మరిన్ని స్లాబ్‌లను తీసుకురావడంతో పాత విధానం ఇక దాదాపు చాలా మందికి పెద్దగా లబ్ది చేకూరే పరిస్థితి లేదు. మోదీ సర్కారు ఆదాయ పన్ను దారుల విషయంలో దయచూపడం లేదన్న విమర్శలు ఎప్పటినుంచో ఎదుర్కొంటుంది. చాలా వేదికలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌నే ప్రజల అసంతృప్తిని ప్రత్యక్షంగా చూశారు. 2022లో ప్రైస్ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం నేటి జనాభాలో 43.2 కోట్ల(31శాతం)మంది మధ్య తరగతి వారే. 2046 నాటికి వారి సంఖ్య వంద కోట్లకు దాటేస్తుందని అంచనా. ఇది నాటి జనాభాలో 61 శాతానికి సమానమవుతుంది. తాజాగా ఢిల్లీ, మరికొన్ని నెలల్లో బీహార్ ఎన్నికలు ఉన్నాయి. ప్రతిపక్షాలు ఇప్పటికే దీనిని బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. పన్ను మినహాయింపుతో పాటు తాజాగా అద్దెలపై కూడా టీడీఎస్ 2.4 లక్షల నుంచి 6లక్షలకు పెంచే నిర్ణయం కూడా మిడిల్‌క్లాస్‌ను లక్ష్యంగా చేసుకున్నదే. ఈ బడ్జెట్ నిర్ణయాలతో ఎఫ్ఎంసీడీ, ఆటో మొబైల్ రియల్ ఎస్టేట్ రంగాలకు లబ్ది చేకూరనుంది. దీంతో పాటు వస్తువులను ఆకర్షణీయంగా మార్చేందుకు కొన్ని రకాల వస్తువులపై పన్నులు తగ్గించారు. మొబైల్ ఫోన్లు, విడిభాగాలకు కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం వంటివి వీటిలో ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి సంబంధించి ప్రతి జిల్లాను క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 జిల్లా కేంద్రాల్లో క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పీఎంజన్ ఆరోగ్య యోజన కింద ఆర్యోగ భీమా కూడా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా కోటి మంది బిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరనుంది.

### కేంద్ర బడ్జెట్‌పై నిర్మలా సీతారామన్‌కు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబుః

ఎన్డీఏ కూటమిలో కీలకంగా వ్యవహరించిన టీడీపీ అధికారంలో ఉన్న ఏపీకి కూడా కొన్ని ప్రకటనలు చేశారు. గత కొత్త బడ్జెట్ సమయంలో వెనుకబడిన జార్ఖండ్‌తో సమానంగా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని నిర్మళాసీతారామన్ హామీ ఇచ్చారు. దీంతో చాలా కాలం తరువాత ఏపీకి బడ్జెట్‌లో తిరిగి ప్రాధాన్యత పెరిగింది. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వే కోట్లు ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. వివిధ ఆర్థిక సంస్థల నుంచి దీనికి అవసరమైన నిధులను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇదే క్రమంలో ఏపీ జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దేశ ఆహార భద్రతకు పోలవరం కీలకమని, రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ప్రకాశం జిల్లాపై దృష్టి సారిస్తామని నిర్మలాసీతారామన్ వెల్లడించారు. పోలవర నిర్మాణ పనులకు 30.436.95కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. నిర్మలాసీతారామన్‌కు హృదయపూర్వకం అభినందనలు తెలిపారు.ప్రజల సంక్షేమాన్ని, దేశాభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కేంద్ర బడ్జెట్‌పై ఎంపీ మాగుంట హర్షంః

బడ్జెట్లో పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్ద పీట ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు, అన్ని వర్గాలకు సమన్యాయం చేసే డ్రీమ్ బడ్జెట్ అని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్‌ల లక్ష్యాలను చేరుకునేలా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని మాగుంట పేర్కొన్నారు. శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకార సమైక్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్ద పీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్‌కంటాక్స్ పరిధిని రూ.12లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయంఅని, మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంఎస్ ఎంఈలు చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును రూ.5కోట్ల నుంచి రూ.10కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంప హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5936 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంటుకు రూ.3295 కోట్లు ఇంకా రాష్ట్రానికి రోడ్లు, వంతెనలు, ఇరిగేషన్‌ను లాంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం సంతోషకరమైన విషయం అన్నారు.



## హెచ్‌ఎం,ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసిన డీఈఓ కిరణ్‌కుమార్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

హైస్కూల్లో తగు రీతిలో లేని విద్యార్థుల విద్యాభివృద్ధి, సక్రమంగా లేని మధ్యాహ్న భోజనం, పాటవాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంతో జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్ హెచ్‌ఎం ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంతనూతలపాడు మండలం కొనగానివారిపాలెం హైస్కూల్‌ను శనివారం నాడు జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమ నిర్వహణ తీరును, విద్యార్థుల అభ్యసన స్థాయిలను డీఈఓ పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఆశించని స్థాయిలో లేవని, 45 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో పాల్గొనగా ఏడుగురు విద్యార్థులకు తగు మేరకు భోజనం సరిపోకపోవడం, భోజనం రుచికరంగా లేకపోవడం, పాటశాల స్థాయి లో పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉండటంపై డీఈఓ కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, బాధ్యతగా పనిచేయడం లేదని డీఈఓ కిరణ్ కుమార్ వారిపై మండిపడ్డారు. హెచ్‌ఎం గుణ ప్రసాద్, ఉపాధ్యాయులపై డీఈఓ కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంజాయిషీ కోరారు. డీఈఓ కిరణ్ కుమార్ వెంట పాల్గొన్న ఎంఈఓ డి.వెంకారెడ్డిని పాఠశాలను విజిట్ చేసి నివేదిక అందజేయాల్సిందిగా డీఈఓ కిరణ్ కుమార్ ఆదేశించారు.

## కేంద్రబడ్జెట్‌వల్ల రాష్టానికి ప్రయోజనం శూన్యం



**ఒంగోలు, ప్రభాతవార్త**

శనివారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నూతన ప్రాజెఓక్టులు నెలకొల్పడం గాని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించలేదు, గ్రామీణ ప్రాంత రైతులకు ఈ బడ్జెట్ వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు, వెనుకబడిన ప్రకాశం లాంటి జిల్లాలకు నిధులు కేటాయింపు లేదు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం అవివేకం, ఈ బడ్జెట్‌లో ఆంధ్రకు కేంద్రం మొండి చేయి చూపించిందన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పనకు పెద్దపీట వేసింది







*- అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి పరిశ్రమ లెదర్‌పార్క్*

*- వందలాది మందికి ఉపాధి కల్పించే పధకానికి సంపూర్ణంగా సహకరించండి*

*- లెదర్‌పార్క్ భవన నిర్మాణ భూమిపూజలో మంత్రి*

**రాచర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పనకు పెద్దపీట వేసిందని అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో మొట్టమొదటి పరిశ్రమ లెదర్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని ఈ ప్రాజెక్టు పూర్తయితే వందలాది మంది యువకులకు ఉపాధి లభిస్తుందని కాబట్టి ఇలాంటి కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతమై ప్రజలందరికీ మేలు చేకూరే విధంగా ఉండాలని కోరుకుంటూ ప్రతిఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని ఎడవల్లి సమీపంలో నూతన లెదర్ పార్క్ భవన నిర్మాణానికి శనివారం ఆయన రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2002వ సంవత్సరం ఈ లెదర్ పార్కు నిర్మాణానికి అప్పటి తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని అన్నారు. నిర్మాణం పూర్తిచేసి చేపట్టవలసిన పనులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఆ తరువాత ఏర్పడ్డ ప్రభుత్వాలు వీటి అభివృద్ధికి ఏమాత్రం సహకరించకపోగా నిర్వీర్యం చేశాయని అన్నారు. దీంతో 2014వ సంవత్సరం వరకు లెదర్ పార్కు ఒక్క ఇంచ్ కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఆయన తెలిపారు. 2014లో మరలా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని లెదర్ పార్కు అభివృద్ధికి నిధులు వెచ్చించి అనేక రకాలుగా అవాంతరాలు అభివృద్ధికి అడ్డు పడ్డారని అనంతరం 2019లో వారు అధికారంలోకి వచ్చిన తర్వాత లెదర్ పార్కుల మూసివేతకు కారకులయ్యారని ఆయన అన్నారు. 2024లో మరలా టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత లెదర్ పార్కుల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక నిధులు మంజూరు చేసిందని అందులో భాగంగా నూతన భవన నిర్మాణాలు, శిక్షణకు అవసరమైన యంత్ర సామాగ్రి, ఉపాధి కల్పనకు చేపట్టవలసిన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధాన రహదారి నుండి లెదర్ పార్కు వరకు రూ.60లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని ఆ పనులకు కూడా నిధులు సిద్దంగా ఉన్నాయని మంజూరు చేసి వాటిని త్వరలో పూర్తి చేస్తామని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో లెదర్ పార్కు ప్రారంభం జరుగుతుందన్నారు. మాదిగల అభివృద్ధికి, సంక్షేమానికి, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇది మేం చెప్పే విషయం కాదని మాదిగ సోదరులే బహిరంగంగా అంటున్న విషయం అని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో దివాలా తీసిందని లోటు బడ్జెట్‌తో ఉందని అయినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నారని కచ్చితంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తామని ఆయన తెలిపారు. జగన్ సృష్టించిన సంక్షోభాన్ని అధిగమిస్తూ నేడు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దోచుకోవడానికి దాచుకోవడానికి చూపిన ఆసక్తి మాదిగ జాతి అభివృద్ధిపై చూపలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగల పక్షపాతి అని వారి అభివృద్ధికి శక్తివంచన లేకఉండా కృషి చేస్తున్నారన్నారు. శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ పాలన సాగిస్తోందన్నారు. మన వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు లెదర్ పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని లెదర్ పార్క్ పునరుద్ధరణకు సహకారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామికి, లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావుకు ఆయన ప్రత్యేకంగా నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి డోలాకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలు పూలమాలలు, మేలతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబా, రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కటికె యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, జిల్లా బిజేపి నాయకులు డాక్టర్ జేవి నారాయణ, స్థానిక నాయకులు భవనం పుల్లారెడ్డి, లెదర్ పార్క్ భవన నిర్మాణ కాంట్రాక్టర్ భవనం శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, దూదేకుల సయ్యద్ మియా, ముత్తుముల రాజశేఖర్ రెడ్డి, కాశిరెడ్డి, పఠాన్ సనావుల్లా ఖాన్, పఠాన్ ఆఫీస్ ఖాన్, దప్పిలి కాశిరెడ్డి, ఆరు మండలాల టిడిపి, జనసేనా, బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల రాచర్ల మండలం ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి, ఇన్చార్జి తహశిల్దార్ ఆంజనేయరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, రాచర్ల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మంత్రి రాక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గిద్దలూరు అర్బన్ మరియు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కె సురేష్, జె రామకోటయ్య, రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, వారి సిబ్బంది, తదితరులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా గృహప్రవేశం చేసి తిరుగు ప్రయాణంలో తిరిగిరాని లోకాలకు

### - గిద్దలూరు - విజయవాడ హైవేపై యడవల్లి వద్ద రోడ్డు ప్రమాదం

### - ఒకరు మృతి, ఇరువురికి తీవ్రగాయాలు





**రాచర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రశాంతంగా గృహప్రవేశ కార్యక్రమం ముగించుకొని తిరిగి స్వగ్రామం చేరుకునేందుకు తిరుగు ప్రయాణం చేస్తూ రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు ఓ వ్యక్తి వెళ్ళగా మరో ముగ్గురు తీవ్ర గాయాలకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో గిద్దలూరు - తాటిచెర్ల హైవే రోడ్డు యడవల్లి గ్రామ సమీపంలో జరిగింది. వివరాలలోకి వెళితే గిద్దలూరు పట్టణం శ్రీనివాస సినిమా థియేటర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న బెల్లం చెన్నయ్య తన అన్న వదినలైన బెల్లం నరసింహారావు, రమాదేవీని తీసుకొని తమ బంధువుల గృహ ప్రవేశ కార్యక్రమానికి ప్రత్యేక వాహనం (కారు)లో విజయవాడకు బయల్దేరారు. కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తుండగా యడవల్లి గ్రామ సమీపంలోకి రాగానే కారు డ్రైవర్ నేరెళ్ల నరసింహారావు ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను క్రాస్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని తప్పించేందుకు ప్రయత్నించి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీని వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ ప్రక్కన కూర్చొని ఉన్న బెల్లం చెన్నయ్య (56) అక్కడికక్కడే మృతిచెందగా చెన్నయ్య అన్నా, వదినలైన నరసింహారావు, రమాదేవీలకు తీవ్రగాయాలయ్యాయి. డ్రైవర్ నరసింహులు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన రమాదేవీ, నరసింహారావు, నరసింహులులను గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రమాదేవీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైదనం కొరకు కర్నూలుకు తరలించినట్లు సమాచారం అందింది. రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేశారు. చెన్నయ్య మృతదేహాన్ని పోష్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## రైతులకు 50 శాతం రాయితీపై పురుగుమందులు పంపిణీ



**బేస్తవారిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని చెట్టిచెర్ల గ్రామంలో మండల వ్యవసాయ శాఖాధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో శనగ పంట సాగు చేసిన రైతులకు 50శాతం రాయితీపై పురుగు మందులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖాధికారిణి జక్కం మెర్సీ మాట్లాడుతూ జాతీయ ఆహార మరియు పోషక ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా శనగ సాగు చేసిన రైతులకు పురుగు మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న పురుగు మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్ రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామిని కలిసిన కంభం మండల బిజేపి నాయకులు



**కంభం రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పాల్గొనగా కంభం మండల బిజేపి అద్యక్షులు బాదం కిషోర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు డాక్టర్ జెవి నారాయణ, బిజేపి గిద్దలూరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ పల్లెం శ్రీనివాసులు, బిజేపి నాయకులు వేముల శ్రీనివాసులు, బాదం కిశోర్, సంజీవులు, వెంకటేశ్వర్లు, పులిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వామి



**బేస్తవారిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధే తెలుగుదేశం,జనసేనా,బిజేపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు.గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం మండలంలోని చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్‌టిఆర్‌పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఎన్టీఆర్ పింఛన్లను నేరుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేలు ఉన్న పింఛన్‌ను రూ.4వేలకు పెంచి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటుతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు ఇబ్బందులు పడకూడదు నిరుపేద ప్రజలకు ఆసరా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పింఛన్లను పెంచి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఇరువురు ప్రణాళికతో రాష్ట్రంలోని ప్రజల సంక్షేమంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.


**మంత్రి స్వామి గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటన చేయడం శుభపరిణామం :**

**- ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటన చేయడం శుభపరిణామమని నియోజకవర్గంలోని పింఛన్ల లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయనే స్వయంగా అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని తెలిపారు. మంత్రి స్వామి చేతుల మీదుగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు, బిజేపి జిల్లా నాయకులు డాక్టర్ జెవి నారాయణ, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పింఛన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దివాలా తీయించి పైగా విమర్శలకు దిగుతారా

### - వైకాపా తీరుపై ఎమ్మెల్యే కందుల ఆగ్రహం



**మార్కాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దివాలా తీయించి నేడు పని చేసే ప్రభుత్వంపై విమర్శలకు దిగుతారా అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైకాపా నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని పదో వార్డులో జరిగిన మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తెలుగుదేశం పార్టీపై బురద జల్లుతు సమర్థవ సమాధానాలు చెప్పుకోవడం జగన్ పార్టీకే చెల్లిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని అయినా దీనికి వెనుకడుగు వేయకుండా తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌బాబుల కృషి హర్షనీయమని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ ఎక్కడా వెనుకంజ వేయకుండా ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి ఇస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఒకటో తేదీకే జీతాలు పొందుతున్నారని ఇది ప్రజలు గమనించాలని అన్నారు. అధికారాన్ని కోల్పోయిన ఏడు నెలలకే వైసీపీ నాయకులు అభివృద్ధిపై ఒక్క లేక తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు వైసీపీ నాయకులు ఫీజు రియింబర్స్‌మెంట్‌పై ఆందోళన చేపట్టడం ఎంత వరకు సమంజసం అని గత వైసీపీ ప్రభుత్వంలోనే ఫీజు రియింబర్స్‌మెంట్ విద్యార్థులకు అందకుండా వారి ఉసురుపోసుకున్నారని అన్నారు. ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని ఎవరు ఎన్ని విమర్శలు చేసినా అభివృద్ధి ఆగదని కందుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, టీడీపీ పట్టణ నాయకులు డాక్టర్ మౌలాలి, ఎం.వెంకటరెడ్డి, మద్ది శ్రీను, కొప్పుల శ్రీను, పఠాన్ హస్సేన్ ఖాన్, షేక్ ఇబ్రహీం ఖాన్, సయ్యద్ వలి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రన్న స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**జరుగుమల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కాపు వెల్ఫేర్, డవలప్‌మెంట్ కార్పొరేషన్, తాడేపల్లి వారు చంద్రన్న స్వయం ఉపాధి స్కీం, (గ్రూపు ఎంఎస్ఎంఈ స్కీం ద్వారా కాపు కమ్యూనిటీ(కాపు, బలిజ, తెలగ, ఒంటరి) కింద 2024-25 సంవత్సరానికి 01-02-2025 నుండి 06-02-2025 వరకు ఓబీఎంఎంఎస్ పోర్టల్లో దరఖాస్తు చేసుకొనుటకు ఆదేశాలను ఆదేశించారు. కావున జరుగుమల్లి మండలంలోని లబ్దిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీఓ తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శులు ప్రోటోకాల్ పాటించాలి

### - ఎంపీపీ వాకా అరుణ - కోటిరెడ్డి



**మద్దిపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్దే ధ్యేయంగా ప్రతి అధికారి పని చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖ అధికారులు ప్రొటోకాల్ పాటించాలని ఎంపీపీ వాకా అరుణ- కోటిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్ నందు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వాకా అరుణ - కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తూ గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖ చేపడుతున్నటువంటి అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు గ్రామ స్థాయి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణం తదితర అంశాలపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం నందు గతంలో తీసుకొచ్చినటువంటి సమస్యలను మల్లవరం గ్రామ సర్పంచ్ ,మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు నారా వెంకట సుబ్బారెడ్డి తమ గ్రామంలోనే పంచాయతీలో చిన్న మల్లవరం నుంచి బోయపాటి వారి కుంటవరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా డొంక నందు జంగిల్ తొలగింపు బిల్లులు అడుగుతున్నా కూడా ఇవ్వట్లేదు అని ఏపీవో ధనుంజయ వర్మను సభ పూర్వకంగా నిలదీయక త్వరలోనే పని చేసి పెడతామని చెబుతూ ఏపీవో సమాధానం చెప్పడంతో గత సంవత్సరం నుంచి సర్వసభ్య సమావేశంలో గతంలో కూడా తమ వరకు తెలియపరిచిన కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు కేవలం జాబ్ కార్డు పొందినటువంటి వ్యక్తుల ద్వారా మాత్రమే పని చేయించాలని ఏపీవో వివరణ ఇవ్వడంతో తమ గ్రామంలోని గుండ్లకమ్మ నది నందు జంగిల్ తొలగించే క్రమంలో 54 కోట్ల రూపాయల నిధులను జాబ్ కార్డు పొందిన వారి ద్వారా పనిచేయించకపోగా మిషనరీ ద్వారా పనిచేయించినటువంటి కాంట్రాక్టర్‌కు పంచాయతీ వాళ్లకు తెలియకుండానే నిధులు ఎలా మంజూరు చేశారని గ్రామ సర్పంచ్ నిలదీశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో ఆయా గ్రామ పంచాయతీల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు ద్వారా సిమెంట్ రోడ్లు నిర్మాణంలో లెవలింగ్ విధానంలో జాబ్ కార్డు పొందిన వ్యక్తులు ద్వారా పని చేయకుండా అన్ని చోట్ల మిషనరీ ద్వారానే పని చేస్తున్నారని ఏపీవోను ఆయా పంచాయతీ సర్పంచ్‌లు నిలదీయగా పంచాయతీ రాజ్ ఏఈని అడగాలని సభా పూర్వకంగా తెలియజేయడం చాలా విడ్డూరంగా ఉందని వారు అన్నారు. గ్రామ పంచాయతీలో నిర్వహించే ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు పనులను పర్యవేక్షించాల్సినటువంటి బాధ్యత ఏపీవోకు లేదా అంటూ ప్రజాప్రతినిధులు సభా పూర్వకంగా ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలో సర్పంచ్‌కు తెలియకుండానే అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ దృష్టికి తీసుకురాగా కార్యదర్శులు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖపై డాక్టర్ తిరుమలరావు వివరణ ఇస్తుండగా మల్లవరం సర్పంచ్ ఇటీవల మల్లవరం గ్రామంలో తమ శాఖకు సంబంధించిన అధికారులు లేరని మత్స్యశాఖ సంబంధించినటువంటి అధికారి ఇన్సూరెన్స్ డబ్బులు, మిషన్ కొనమని ఇచ్చిన నగదును తన సొంత అవసరాలకు వాడుకుంటున్నారని ఎంపీపీ దృష్టికి తీసుకురాగా పశుసంవర్ధకశాఖ డాక్టరన తిరమలరావు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలుపగా సభకు హాజరైనటువంటి పలు గ్రామాలకు సంబంధించిన గ్రామ సర్పంచ్‌లు పశు సంవర్ధకశాఖ సంబంధించినటువంటి ఏడీ సుగన్యరావు ఏ సర్వసభ్య సమావేశానికి హాజరు కారని, స్థానిక మండల కేంద్రంలో ఆ శాఖకు సంబంధించినటువంటి భవనాన్ని కోట్ల రూపాయలు పెట్టి గత ప్రభుత్వం కట్టించిన కూడా పశు వైద్య సేవలు సక్రమంగా అందట్లేదని గత నెలలో సాంఘిక సంక్షే మశాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వాములు మద్దిపాడు గ్రామంలో జరిగిన గోకులం కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేసిన కూడా అతనిలో మార్పు రాకపోగా అధికారులకు తప్పుగా సమాచారం ఇచ్చి తప్పించుకున్నారని ఇప్పటికైనా ఏడీ సుగన్యరరావు పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ వీఎస్ ప్రసాద్‌ను ఎంపీపీ ఆదేశించారు. సర్వసభ్య సమావేశం నందు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ రాము, ఘడియపూడి సర్పంచ్ బొమ్మల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావులు ఆరోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖ, రెవెన్యూ శాఖ, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖ, గ్రామ పంచాయతీల తీర్మానాలపై విమర్శలు చేశారు. సమావేశం నందు మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అడిగినటువంటి ప్రశ్నలకు, సమస్యలకు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని , లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అధికారులను హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బెజవాడ శ్రీరామ్మూర్తి(రాము), ఎంపీటీసీ సభ్యులు వాకా కోటిరెడ్డి, పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, సర్పంచ్‌లు నారా వెంకటసుబ్బారెడ్డి, దాసరి శిల్ప సౌందర్య, రావిపాటి శేషయ్య, బొమ్మల రామాంజనేయులు, తహశీల్దార్ సుజన్‌కుమార్, ఆయా శాఖల మండల గ్రామ ఉన్నత స్థాయి అధికారులు ఇతర గ్రామాల ఎంపీటీసీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని వసతి గృహాలు నిర్వహిస్తే చర్యలు

### - బాలికల హాస్టల్స్‌ను తనిఖీ చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు

### - బత్తుల పద్మావతి



**చిన్నగంజాం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రభుత్వ అనుమతులు లేని వసతి గృహాలు నిర్వహిస్తే జువైనైల్ జస్టిస్(పిల్లల సంరక్షణ , రక్షణ) చట్టం 2015 ప్రకారం శిక్షకులు అవుతారని ఖచ్చితంగా వసతి గృహాలకు అనుమతులు పొందాలని లేనిచో చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని పలు వసతి గృహాలు, అంగన్‌వాడీ, కేజీబీవీ స్కూల్‌ను మండల తహశీల్దారన జే.ప్రభాకరరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావుతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీ స్కూల్, కళాశాల వసతి గృహంలో బాలికలకుఅందుతున్న వసతులను పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని వంటశాలను సందర్శించి మెనూను పరిశీలించారు. ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు నాణ్యమైన భోజనం తయారు చేయాలని, మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థినులకు వైద్యం ఖచ్చితంగా అందించాలని కళాశాల ప్రిన్సిపాల్‌ని ఆదేశించారు. పనితీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదనివార్డెన్ పద్మావతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులకు కనీస వసతులు, ఆహారం, ఆరోగ్య సేవలు, భద్రత కల్పించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వార్డెన్ పద్మావతిని హెచ్చరించారు. వసతి గృహంమునకు సీసీ కెమెరా ఏర్పాటు చేసేలా కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్లు తెలియజేశారు.

**అనుమతుల్లేని హాస్టల్ నిర్వాహకులపై ఆగ్రహం :**

మండలంలోని మున్నంవారిపాలెం పంచాయతీ నందు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టల్స్ బాలుర వసతి గృహాన్ని సందర్శించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు 38 మంది విద్యార్థులతో ఎలా నిర్వహిస్తారని ఏదైనా జరిగితే బాధ్యత ఏవరిదని నిర్వాహకులను ప్రశ్నించారు. అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తే జువెనైల్ జస్టిస్ చట్టం-2015 శిక్షార్హులు అవుతారని సదరు హాస్టల్‌పై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జే.ప్రభాకరరావు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ జయశ్రీ ప్రియ, ప్రభుత్వ వైద్యులు సాయి శ్రీ చరణ్, హెడ్ కానిస్టేబుల్ బి.సీతారామిరెడ్డి, వీఆర్వో ఆమంచి సత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్‌ఛార్జ్ దద్దాల



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాజీపురం పంచాయతీకి చెందిన వేల్పుల రామయ్య, వెంకటరత్నంల కుమార్తె లక్ష్మీప్రసన్న వెడ్స్ మల్లిఖార్జునరావుల వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, యారవ వెంకటరెడ్డి, చిట్యాల నాగార్జునరెడ్డి, దొడ్డా వెంకటేశ్వరరెడ్డి, కాశీం, డబ్బుకొట్టు రోశయ్య, బత్తుల రాములు, బత్తుల నాగయ్య, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్రరెడ్డి, గంజి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన సీఎస్‌పురంలో శనివారం జరిగింది. సీఎస్‌పురంకు చెందిన జగన్నాథం నాగేంద్రబాబు(25) మలవిసర్జన నిమిత్తం చెరువు కట్టపై మొదటి తూము ప్రదేశానికి వెళ్లాడు. మలవిసర్జన చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడిపోయాడు. నీటిలో పడిన వ్యక్తి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అటు వైపు వెళ్తున్న ఓ వ్యక్తి దీనిని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి నీటిలో మునిగి ఉన్న వ్యక్తిని బయటకు తీసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు అక్కడ వైద్యులు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి భార్య, ఒక బాలుడు, ఒక పాప ఉన్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ అవార్డు గ్రహీత సురేష్‌బాబును సత్కరించిన టీడీపి నేతలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న డి.సురేష్ బాబును సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ టీఎన్‌టీయుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణ స్వామి చౌదరి, టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, ఆళ్ల అవినాష్ తదితరులు ఉత్తమ ఎంపీడీఓ అవార్డు గ్రహీత సురేష్‌బాబును సత్కరించిన వారిలో ఉన్నారు.

## కంటి వైద్యశిబిరంలో 41 మందికి చికిత్సలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో శనివారం నాడు ఒంగోలు సర్వ నేత్రాలయ రెటీనా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 51 మందికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. రెటీనా స్పెషలిస్టు, కంటి వైద్య నిపుణులు ఆక్టర్ మానస పెనుమచ్చ వారి ఆధ్వర్యంలో టెక్నీషియన్స్ మొబైల్ వాహనం ద్వారా కంప్యూటర్ పరికరం ద్వారా రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో చికిత్సలు పొందిన వారికి సంతనూతలపాడు లక్ష్మీ మెడికల్స్ యాజమాన్యం చుండూరి సుధాకరరావు ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో చూపించుకున్న వారికి ఒంగోలులోని అంజయ్య రోడ్డు నందు గల సర్వ నేత్రాలయ రెటీనా కంటి హాస్పిటల్ నందు నెల రోజులు పాటు ఉచితంగా ఓపీ ఏర్పాటు చేశారు.

## ఉత్తమ ఎంపీడీఓ అవార్డు గ్రహీత సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీఓ అవార్డు అందుకున్న డి.సురేష్ బాబును పలు పార్టీల ఎస్సీ సెల్ నేతలు అభినందించి స్వీట్స్ పెట్టి సత్కరించారు. మాజీ ఏఎంసీ డైరక్టర్ కోతి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ నేతలు ఈస్టర్ల శ్రీనివాసరావు, సంకే సుబ్బారావు, అట్లూరి అశోక్, టి.శేషారావు, జి.చేజర్లయ్య, జి.దేవరాజు తదితరులు పాల్గొని ఉత్తమ ఎంపీడీఓ అవార్డు గ్రహీత సురేష్‌బాబును సత్కరించిన వారిలో ఉన్నారు.

## మాదిగ చర్మ డప్పు కళాకారుల నూతన సంవత్స క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండల రెవెన్యూ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమాల్లో మాదిగ చర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక మండల తహశీల్దార్ కిన్నెర శాంతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అర్హులైన పేదలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగ చర్మ డప్పు కళాకారుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎన్.నాగయ్య, అధ్యక్షులు నాగయ్య, జిల్లా అధ్యక్షులు బందూరి శ్యామ్, మండల అధ్యక్షులు పందిటి కిరణ్ కుమార్, పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా ట్రై సైకిళ్ళ పంపిణీ



**సంతమాగులూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా సంతమాగులూరు మండలంలోని వికలాంగులకు శనివారం ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ట్రై సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు తోడేటి కోటేశ్వరరావు, గురిశెట్టి ప్రభుదాసు, అద్దంకి శ్రీనివాసరావు, ఎం.శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్‌ను

## ప్రారంభించిన టీడీపి రాష్ట్ర కార్యదర్శి గోనుపూడి



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

పొదిలి శివాలయం ఎదురుగా ఉన్న ఐటీ క్లబ్ టీ షాపు నందు జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్‌ను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మోరబోయిన శ్రీనివాసులు, షేక్ రసూల్, సామి రాజా, యాసిన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ జిలాని, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా రూ.15వేలు, రెండో బహుమతి రూ.10వేలు, మూడో బహుమతి రూ.7వేలు చొప్పున గెలుపొందిన విజేతలకు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## రిజర్వాయర్‌లో చేప పిల్లలు విడుదల చేసిన మంత్రులు





**మద్దిపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని మల్లవరం వద్ద ఉన్న కందుల ఓబుల్‌రెడ్డి గుండ్లకమ్మ జలాశయంలో శనివారంసాయంత్రం మంత్రులు డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ , జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాల చేతుల మీదుగా మత్స్యశాఖ అధికారులు చేప పిల్లలను విడుదల చేయించారు. 20 లక్షల 6500 చేపల పిల్లలను విడుదల చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. ముందుగా అర్చకులు వేదమంత్రాలు చదివి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన తదుపరి చేప పిల్లలను విడుదల చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు తమ హయాంలోనే బాగు చేయించామని, రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసిన ఘనత తమదే నని చెప్పుకొచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏడు నెలల వ్యవధిలోనే రైతులకు, వృద్దులకు చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మత్స్యకారులకు అండగా నిలవడం కోసమే చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సమావేశం ఆద్యంతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను సర్వనాశనం చేశారు అంటూ నెపం వేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు వీరయ్య, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహశీల్దార్ సుజన్‌కుమారన, ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ వరప్రసాద్, మల్లవరం సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు, మండల టీడీపీ అధ్యక్షులు జయంతిబాబు, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జీ డీఎఫ్ఓ సర్గాని శ్రీనివాసులు, బాపట్ల ఇన్‌ఛార్జీ డీఎఫ్ఓ బెల్లంకొండ కృష్ణ, కిషోర్, ఎఫ్‌డీఓ సుభాని, రమేష్, రవీంద్ర, ఇన్‌స్పెక్టర్, రాము, గౌరిశంకర్, వీఎఫ్ఏలు, సాగర మిత్రలు, స్థానిక లైసెన్సుడు మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్



**పొన్నలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి డి.వరలక్ష్మీ పాల్గొని పంపిణీ చేశారు. మండలం మొత్తంలో అన్ని రకాల పింఛన్లు 6113 ఉండగా కొత్తగా మంలానికి 12 వితంతు పింఛన్లు మంజూరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ పి.సుజాత తెలిపారు. నాగిరెడ్డపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుములు సాంబశివరావు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లిన పెన్షన్ దారులు మూడు నెలలకు ఒక సారి అయినా పెన్షన్ తీసుకునే ఏర్పాటు ప్రభుత్వం చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. పెన్షన్ తీసుకుంటూ మరణించిన భాగస్వామికి మరుసటి నెలలోనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేద్దాం



**సింగరాయకొండ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
గంజాయి,మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేద్దామని ఎక్సైజ్ సీఐ ఎం.శివకుమారి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో గంజాయి మరియు మత్తు పదార్థాలు వలన కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలు వినియోగానికి దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాట తప్పక పాటించి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మత్తు పదార్థాలు వాడకం వల్ల మానవ శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరణ



**సింగరాయకొండ, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**
రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీన ఒంగోలులో జరిగే ఫీజు పోరు ధర్నాను విజయవంతం చేయాలని వైసీపీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్, పీ.ఏ.సీ సభ్యులు ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఫీజు పోరు పోస్టర్ ను సురేష్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ ధర్నా చేపట్టడం జరిగిందని, ఈ ధర్నాకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మసనం వెంకట్రావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీ నగదు అపహరణ



**దొనకొండ ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**
దొనకొండ మండలం పెద్దన్నపాలెం వెల్ఫేర్ అసిస్టెంట్ దగ్గర 2.64.000 రూపాయలు దొంగిలించిన గుర్తుతెని వ్యక్తులు..వెల్ఫేర్ అసిస్టెంట్ సొంతూరు చందవరం నుంచి పెద్దన్నపాలెం పింఛన్ పంచడానికి వస్తుండగా..బాధాపురం సమీపంలో బండి ఆపి, వెల్ఫేర్ అసిస్టెంట్ ని కొట్టి అతని దగ్గర ఉన్న 2.64.000 లాక్కొని వెళ్ళిన దొంగలు శనివారం ఉదయం దొనకొండ పంచాయతీ పరిధిలోని బాధాపురం కొండ దిగువన చందవరం గ్రామానికి చెందిన రంగారెడ్డి , ఇదే మండలంలోని పెద్దన్నపాలెం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ,ఎప్పట్లాగే పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నిన్న రాత్రి కెనరా బ్యాంక్ నుంచి నగదు విత్ డ్రా చేసుకొని ఈరోజు పెద్దనపాలెం లో పింఛన్లు పంపిణీ చేయడానికి ఊరు నుంచి బయలుదేరగా మార్గమధ్యంలో బాధాపురం దగ్గర ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతని వెంబడించి, అతన్ని బెదిరించి , అతన్ని పక్కనే ఉన్న పంట పొలాల్లోకి నెట్టివేసి అతని దగ్గర నుంచి నగదు సంచిని దుండగులు అపహరించడం జరిగింది, వెంటనే అతను జరిగిన విషయాన్ని పోలీసు వారికి తెలియజేయగా సంఘటనా స్థలానికి త్రిపురాంతకం సిఐ జి అస్సాన్, దొనకొండ ఇన్చార్జి ఎస్ఐ మనిపాటి శివ, ఒంగోలు నుంచి డాగ్ స్క్వాడ్ సిబ్బంది జీ వరప్రసాద్, కే రంగారావు చేరుకొని అక్కడ పరిసరాలను పరిశీలించి, వెల్ఫే అసిస్టెంట్ రంగారెడ్డి ద్వారా అక్కడ జరిగిన సన్నివేశాన్ని గురించి తెలుసుకొని డాగ్ స్క్వాడ్ దుండగులు వెళ్లిన దారిలో డాగ్ కూడా వెళ్లి కొన్ని పరిసరాలను పరిశీలించింది, అనంతరం సీఐ మాట్లాడుతూ ఈ కేసుని వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి , త్వరలోనే కేసు దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దొనకొండ , త్రిపురాంతకం పరిధిలోని పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇది సంక్షేమ బడ్జెట్



**దొనకొండ ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**
పేదల పెన్నిధి నరేంద్రమోడి గారు దేశంలోని పేదలు యువత రైతులకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేస్తుంది మహిళా సాధికారత పెంచి యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే బడ్జెట్ ఇది బిజెపి ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనం

## టీటీడీ దేవస్థానము వాహనసేవలకు వ్యాఖ్యాతగా పొన్నూరి



**ఒంగోలు - ప్రభాతవార్త**
తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది నిర్వహించే రధసప్తమి వేడుకలకు వ్యాఖ్యాతగా తనకు ఆహ్వానం అందినట్లు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. 4వ తేది మంగళవారం తిరుపతిలోని గోవిందరాజ స్వామికి జరిగే ఏడు వాహన సేవలలో మూడు వాహనసేవలకు వ్యాఖ్యాతగా అవకాశం లభించిందని అన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు వరుసగా జరిగే పెద్దశేషవాహనం, ముత్యాలపందిరి వాహనం, సర్వభూపాల వాహన సేవలకు వ్యాఖ్యతగా వ్యవహారిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కూడా తిరుమలలో రెండు వాహన సేవలకు, తిరుపతిలో ఒక వాహన సేవకు వాఖ్యానం చెప్పే అవకాశం కల్పించిన టిటిడి వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల పలువురు కవులు, రచయితలు, ఆధ్యాత్మిక సేవా సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## వైన్‌షాపులో చోరికి పాల్పడిన ఏడుగురు దొంగలు అరెస్టు

### - 1.31లక్షల మద్యం స్వాధీనం - డిఎస్‌పి వెల్లడి



**అద్దంకి , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
వైన్‌షాపులో చోరికి పాల్పడిన దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1,31,370 రూపాయలు విలువ కలిగిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చీరాల డిఎస్‌పి మహమ్మద్ మొయిన్ వెల్లడించారు. శనివారం స్థానిక పట్టణ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన పత్రిక వారి సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ మద్యానికి, చెడు అలవాట్లుకు బానిసలై చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతున్న మోండూరి శ్రీరామ, తోమాటి చరణ్, సిద్దబత్తుల రామసాయి, పోలా వెంకటరెడ్డి, నక్కా లక్ష్మణరావు, షేక్ చిన్న షరీద్ బాషా, వేముల నాగరాజులు గత నెల 28వ తేదిన బల్లికురవ, గొర్రెపాడు, వైన్ షాపులలో 685 మద్యం సీసాలను వారు వెంట తెచ్చుకున్న కారులో దొంగిలించుకొని వెళ్ళినట్లు ఆయన వివరించారు. అదే విధంగా బల్లికురవ మండలం గొర్రెపాడు రోడ్డులోని మద్యం దుకాణంలో 37,760 రూపాయల నగదును దొంగిలించుకొని వెళ్ళినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆరోజు నుండి అద్దంకి పట్టణ సి.ఐ.సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి, ఈ దొంగతనాలు చేసినవారిపై నిఘూ పెట్టి, దొంగలను అరెస్టు చేసి, వారు వినియోగించిన కారును కూడ స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. వీరు రోడ్డు ప్రక్కన వున్న మద్యం దుకాణాలను టార్గెటుగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని, వినుకొండ పట్టణంలో వీరు నివాసం వుంటూ ఆటోలు నడుపుకుంటూ బేల్దార్ పనులు చేసుకుంటూ, చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలు చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామాలకు దూరంగా వున్న మద్యం దుకాణాలను లక్ష్యంగా ఎంచుకొని, దొంగతనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనల్లో ముద్దాయలను త్వరగా పట్టుకున్నందుకు పట్టణ సి.ఐ. సుబ్బరాజు, ఎస్.ఐ. ఖదార్‌బాషా, వీరికి సహకరించిన పోలీస్ సిబ్బందికి డిఎస్‌పి మొయిన్ రివార్డులను అందజేశారు.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణీ



**బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని పదిమంది దివ్యాంగులకు శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలోని కొత్తపాలెం, గంగపాలెం, కొత్తూరు, వల్లాపల్లి, కొప్పెరపాడు, ఉప్పుమాగులూరు, సంబంధించిన 10 మంది దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ఛార్జింగ్ ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను మంత్రి రవికుమార్ లబ్దిదారులకు అందజేశారు. వీటి విలువ సుమారు 5 లక్షలకు పైగా ఉంటుంది. ఈ ట్రై సైకిళ్లను జైపూర్ అలింకో సంస్థ ద్వారా అందిస్తున్నారని, ఇప్పటికి అద్దంకి నియోజకవర్గం లోని దాదాపు 40 మందికి అందజేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హత ఉన్నటువంటి దివ్యాంగులకు ఇవి అందజేయడం జరుగుతుందని, అందుకు నా పూర్తి సహకారం అందజేస్తానని మంత్రి రవికుమార్ దివ్యాంగులకు హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం బల్లికురవ మండల దివ్యాంగుల అధ్యక్షులు దమ్ము అంజయ్య చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్ ఇన్‌ఛార్జి మలినేని గోవిందరావు, మండల వికలాంగుల అధ్యక్షులు దమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**కొరిశపాడు , ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని జాతీయ రహదారిపై గ్లాస్ ఫ్యాక్టరీ సమీపంలో శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక మహిళ మృతి చెందింది. ఈ సంఘటనపై విఆర్ఒ ఫిర్యాదు మేరకు కొరిశపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతిచెందిన మహిళ కూడ వివరాలు తెలియాల్సి వుంది.

# మేదరమెట్లలో సామాజిక పెన్షన్‌లు పంపిణీ

### - పాల్గొన్న డిప్యూటీ సి.ఇ.ఒ.



**కొరిశపాడు , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
మండలంలోని మేదరమెట్ల గ్రామంలో శనివారం సామాజిక పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదే విధంగా తిమ్మనపాలెం గ్రామంలో దుర్గాభవానీ ఆధ్వర్యంలో పెన్షన్‌లు పంపిణీ జరిగింది. ఈ రెండు గ్రామాలలో పెన్షన్‌లు పంపిణీని డిప్యూటి సి.ఇ.ఒ. బాలమ్మ పరిశీలించారు. ఆమె వెంట ఎంపిడిఒ రాజ్యలక్ష్మి తదితరులు వున్నారు.

# రైతులకు ఆన్‌లైన్ గుర్తింపు కార్డులు

**కొరిశపాడు , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
రైతులకు ఆధార్ బదులుగా ఆన్‌లైన్ గుర్తింపు కార్డులను ప్రత్యేక నంబరుతో అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి పి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఈ కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించినట్లు, దీనిద్వారా ఎప్పటికప్పుడు వాతావరణానికి సంబంధించి వ్యవసాయ పథకాల సంబంధించి, పంటల నష్టం, ప్రకృతి వైపరీత్యాలు, బీమా పరిహారం తదితర విషయాలను తెలుసుకోవాడానికి ఈ గుర్తింపు కార్డు ఉపయోగపడుతుందని ఎ.ఒ. వివరించారు. ఈ రిజిస్ట్రేషన్‌కొరకు రైతులు ఆధార్‌కార్డు, రైతు పొలం పాస్‌బుక్, 1బి ఆధార్ లింకు వున్న మొబైల్ నంబరుతో రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని, సంబంధిత రైతుకు 14 అంకెలతో కూడిన వ్యక్తిగత గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారని ఎ.ఒ. పేర్కొన్నారు.

## వాగ్దానాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి పెంచిన చంద్రబాబు

### - మంత్రి గొట్టిపాటి వెల్లడి



**జె.పంగులూరు , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ ఉమ్మడి కూటమిపై ప్రజలు వుంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలుపుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క సంతకంతో సామాజిక పెన్షన్‌ను వెయ్యి రూపాయాలు పెంచారని, రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని ముప్పవరం గ్రామంలో పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. పించన్ల విషయంలో జగన్ రెడ్డి వెయ్యి రూపాయాలు పెంచడానికి నాగేళ్ళు పట్టిందని, అదే కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచి అవ్వ తాతలకు తానున్నానని బరోసా ఇచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. దేశంలోనే అత్యధికంగా 64లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమేనని, మంత్రి వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కపల్లి ఏడుకొండలు, గ్రామ కార్యదర్శి షేక్ జానీబేగంతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 19 మందికి ట్రై సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



**జె.పంగులూరు , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం మండలంలోని ముప్పవరం గ్రామంలో 19మంది దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళును ఉచితంగా అందజేశారు. గ్రామంలో పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమానికి హజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైకిళ్లును అందజేశారు.

# భవిష్యత్ త్రిఎక్స్ ఉక్కుదే

### - అవగాహన సదస్సులో మార్కెటింగ్ అధికారి వెల్లడి



**అద్దంకి , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
భవిష్యత్ కాలంలో త్రిఎక్స్ ఉక్కు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, మార్కెటింగ్ ఉన్నతాధికారి మురళీధరన్ అన్నారు. స్థానిక కళ్యాణమండపంలో రాఘవేంద్ర ట్రెడర్స్ అధినేత సోము పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బిల్డర్లు, బెల్దార్ మేస్త్రిలు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మురళీధరన్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్మాణాలకు త్రిఎక్స్ ఉక్కు అత్యుత్తమ ఎంపికగా నిలబడుతుందని, భూకంపాలకు కూడ చెక్కుచెదరని, రక్షణగా మన్నిక కలిగిన శక్తివంతమైన ఉక్కుగా నిలబడునున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిల్డర్‌లు, బేల్దార్ మేస్త్రిలు పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి గోపుర శంకుస్థాపన ప్రార్ధన కూడికల మహోత్సవాలు



**పెద్దారవీడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
స్థానిక పెద్దారవీడు తెలుగు బాప్టిస్ట్ చర్చి గోపుర శంకుస్థాపన ప్రత్యేక ప్రార్ధన కూడికల రెండు రోజుల కార్యక్రమములు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధన కూడికలకు అధ్యక్షత వహించిన స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి బిషప్ రెవరెండ్ గుర్రం శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రార్ధన కూడికలలో పాల్గొన్న దైవ సేవకులు మాట్లాడుతూ సర్వ సృష్టికర్త అయిన యేసుక్రీస్తు బోధనలు పాటించి ఆయనను అనుసరించడం ద్వారా సర్వ మానవాళికి పాప విముక్తి కలుగుతుందని తెలిపారు. దేవుడు మిమ్ములను ప్రేమించినట్లుగానే మీరు కూడా మీ పొరుగువారిని ప్రేమించడం ద్వారా నిత్యము ఆనందం పొందుతారని తెలిపారు. ప్రజలందరూ ప్రేమ, సహనం, ఐక్యతతో జీవించాలని, సర్వ మానవాళి బాగుండాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రతాపన్ చెన్నై, రెవరెండ్ దోరపల్లి జాన్ అగస్టీన్ సీనియర్ పాస్టర్ జేఎంబి చర్చి ఒంగోలు, మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జముళ్ళమూడి దేవానందం, రెవరెండ్ యం చార్లెస్ విజయవాడ, రెవరెండ్ డాక్టర్ ఎస్ విజయభాస్కర్ ఎస్ఐబి చర్చి మార్కాపురం, పెద్దారవీడు తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు, యవ్వనస్తులు, సంఘస్తులు పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన భక్తిగీతములు చిన్నారుల కోలాట నత్యములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కోలాటం పంతులు (శిక్షకులు) రామావత్ మంత్రునాయక్ భక్తి గీతములతో గ్రామంలోని చిన్నారులతో ప్రత్యేకంగా అలంకరించిన విద్యుత్ దీపముల వెలుగులలో గొప్ప ప్రదర్శనను ఏర్పాటు చేయడంతో తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు, గ్రామస్తులు ఆయనను గౌరవంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటి గడప వద్దే పింఛన్లు అందజేత




**సింగరాయకొండ, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**
ప్రతి నెల ఒకటవ తారీఖు క్రమం తప్పకుండా తెల్లవారుజామున సామాజిక ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వృద్ధులు , వితంతువులు ,వికలాంగులు ఇంటి గడప వద్దకె కూటమి ప్రభుత్వం పింఛన్ ను అందజేస్తుందని టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సన్నీ బోయిన శ్రీనివాసులు నాయుడు అన్నారు. దీనిలో భాగంగా మండలం పరిధిలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదును ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పక్షవాతం వ్యాధికి గురైన అడుసుమల్లి కోటేశ్వరరావుకు 15వేలు పింఛన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరాల సుధాకర్,సచివాలయం సిబ్బంది నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కోర్టు స్పెషల్ పిపిగా గొట్టిపాటి నియామకం



**అద్దంకి , ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా ప్రభుత్వ ఫోక్సో కోర్టు స్పెషల్ పిపిగా గొట్టిపాటి శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. మహిళలపై, బాలికలపై అత్యాచారాలకు సంబంధించిన బాదితులకు సత్వర న్యాయం చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ నియామాకాన్ని చేసింది. ఈ సందర్భంగా గొట్టిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యాయాన్ని నేరవేర్చిందుకు బాధితులకు అండగా నిలిచి, వారికి సత్వర న్యాయం జరిగి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెలు, ఎంపిలకు గొట్టిపాటి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిపాటి శ్రీనివాసరావును అద్దంకి బార్ అసోసియేషన్ సభ్యులు నాదెండ్ల దశరధ రామయ్య, బత్తుల రామకోటయ్య, శ్రీనివాసరావు, రమణయ్య, శ్రీహర్ష, నాగేశ్వరమ్మ, సత్యవతి, అనూషా శుభాకాంక్షలుతెలిపి అభినందించారు.

# హిమపాతంతో వాహనదారులకు ఇక్కట్లు





**బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
గత వారం రోజులుగా విపరీతమైన హిమపాతం రహదారులను కప్పేస్తుంది. మంచు పరదాల మాటున వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ భానుడి ప్రతాపాగ్ని కూడా హిమ పాతం ముందు వెలవెలబోతుంది. విపరీతమైన పొగ మంచు కారణంగా రహదారులపైన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే పై శనివారం వాహనదారులు మంచు తీవ్రతకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులైతే ఉదయం 10గంటల తర్వాత గాని బయటకు వెళ్లే పరిస్థితి లేదు. తీవ్రమైన హిమపాతం ప్రజలకు ఓ వైపున ఉత్తర భారతాన్ని తలపించే చలిని, ఆహ్లాదాన్ని కలుగజేస్తూ, మరో వైపు కాశ్మీరి వాతావరణాన్ని తలపిస్తూ ఆనందం కలిగిస్తుంది.

# మాటల గారడీతో మోసం చేస్తున్న ప్రభుత్వం

### - ధర్నాను విజయవంతం చేయండి



**బల్లికురవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 5వ తేదీన బాపట్ల కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తరలిరావాలని మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో వైసీపీ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రజా సమస్యలపై అధికార పార్టీ విధానాలను ఎండగడుతూ వైసీపీ కార్యకర్తలంతా సమిష్టిగా పోరాడదాం అన్నారు. గతంలో నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వైసీపీ ప్రభుత్వం బాలికలకు ఎంతో భరోసా కల్పించిందన్నారు. నేడు మహా కూటమి ప్రభుత్వం బాలికా దినోత్సవం జరుపుకుంటున్న నేటి రోజుల్లో సైతం ఆడ పిల్లల కోసం ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోవడం విడ్డూరమన్నారు. తల్లికి వందనం పథకం ఏమైందన్నారు. బాలికల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు మంగళం పాడుతూ తాము ప్రకటించిన పథకాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. మహాకూటమి ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయడంలో విఫలమైందని, వారు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకుతాము గ్రామ స్థాయి నుండి కార్యకర్తలను చైతన్య పరుస్తూ పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రయోజిత పథకాలు గత ప్రభుత్వం అమలు చేసిన మరికొన్ని పథకాలను అమలు చేయడం మినహా, మహాకూటమి ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం కొత్తగా ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఇంట్లో పిల్లలు ఎంత మంది ఉన్నా అంత మందికి రూ.15వేలు తల్లికి వందనం వేస్తామని ప్రకటించి, ఇప్పుడు చేతులెత్తేసింది అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల హామీల పథకాలు అంతులేకుండా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సహకారసంఘం మాజీ అధ్యక్షులు రామకృష్ణయ్య,శ్రీరామ్‌మూర్తి పాల్గొన్నారు.

# 94 శాతం పింఛన్లు పంపిణీ

**సంతమాగులూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం సామాజిక పింఛన్లు శనివారం 94శాతం పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ది అధికారి జి.జ్యోతిర్మయి తెలిపారు. మండలంలోని 8210 పింఛన్లు ఉండగా సుమారు 7766 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది శనివారం ఉదయం నుండి లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు.

### అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని

## జడ్పీ సీఈఓకు విజ్ఞప్తి చేసిన అనుములు సాంబయ్య



**పొన్నలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని గ్రామాల మధ్య లింకు రోడ్లకు, గ్రామాలలో అంతర్గత రోడ్లకు, మండల కాంప్లెక్స్‌లో అంతర్గత రోడ్లకు, జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబయ్య కోరారు. శనివారం నాడు మండల పర్యటనకు వచ్చిన జడ్పీ సీఈఓను మండల పరిషత్ కార్యాలయం వద్ద అనుములు సాంబయ్య కలిసి మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకముందు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ బాల శంకరరావుతో కలిసి కే.అగ్రహారంలో వాటర్ ట్యాంకు పైపులైన్ నిర్వహణను పరిశీలించారు. చెన్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు, హాజరు రిజిష్టరు, రికార్డు రూమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ రికార్డు నిర్వహణకు సంబంధించి మండల పరిషత్ సిబ్బందికి జడ్పీ సీఈఓ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత, పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, ఏపీవో, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాపురంలో పింఛన్లను పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



**పెద్దారవీడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు పంచాయితీ శివాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శివాపురం గ్రామం నందు శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయం 10గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90శాతం పింఛన్లను పంపిణీ చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్‌దారులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

# కాపు కార్పొరేషన్ రుణాల దరఖాస్తులు స్వీకరణ

### - ఎంపీడీఓ మహబూబ్ భాషా



**వెలిగండ్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని కెనరా బ్యాంకు పరిధిలోని పంచాయతీలకు చెందిన కాపుల రుణాల మంజూరుకు అర్హత ఉన్న లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ షేక్ మహబూబ్‌భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ఉదయం నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్క యూనిట్ ధర రెండు లక్షల రూపాయలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ఓబీ ఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కెనరా బ్యాంకు పరిధిలోని గ్రామాలకు చెందిన కాపులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం



**తాళ్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని ఈబీసీ కింద కాపు(బలిజ) తెలగ, ఒంటరి కులాలకు కాపు కార్పొరేషన్ పథకాలకు సంబంధించి 2024-2025 సంవత్సరం చంద్రన్న స్వయం ఉపాధి పథకం రుణాలకు ఆయా లబ్దిదారులు ఈనెల 6వ తేదీ లోపు ఏపీ ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్లో దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని ఎంపీడీఓ దారా హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారులు ఆయా ఆన్‌లైన్ పోర్టల్లో సబ్సిడీతో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు నమోదు చేసుకోవాలని, అర్హత కలిగిన లబ్దిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## వైఎస్సార్‌సీపీ ఫీజు పోరును విజయవంతం చేయండి

### - ఇన్‌ఛార్జ్ దద్దాల పిలుపు



**కనిగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జరిగే వైఎస్సార్‌సీపీ ఫీజు పోరును విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్, తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలను నిలిపేశారన్నారు. ఏ ఒక్క తల్లి, తండ్రి పిల్లలను చదివించలేమని బాధపడకుండా పరిపాలన చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన పథకాలను క్రమం తప్పకుండా అమలు చేశారన్నారు. చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ అంటూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను, విద్యార్థులను మోసం చేశారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు రూ.3900 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థి విభాగాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మండల కన్వీనర్లు భువనగిరి వెంకటయ్య, గోవపరపు బొర్రారెడ్డి, హెచ్‌ఎంపాడు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు సూరసాని మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు దాసరి మురళి, పులి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలసేకరణ చేయాలంటూ ఎమ్మెల్యే ఉగ్రకు వినతి



**కనిగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ఇందిరా కాలనీ, బీసీ కాలనీ, ఎన్జీవో కాలనీల కు చెందిన ముస్లిం కుటుంబాలు సుదీర్ఘకాలంగా తమ ప్రాంతంలో స్మశానటిక స్థలం లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తగిన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ కనిగిరి పెద్ద చెరువు వద్ద వెళ్లాలంటే దూర భారం అవుతుందని కనిగిరిలోని మరొక స్మశాన వాటిక స్థలం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ విషయంలో అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ ఆరేటి కోటమ్మ

## వర్ధంతిలో భాగంగా విద్యార్థులకు స్లేట్స్, ప్యాడ్స్ పంపిణీ



**సంతనూతలపాడు, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మినేనివారిపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం నాడు మాజీ మంత్రి ఆరేటి కోటయ్య సతీమణి రిటైరన్డ టీచర్ ఆరేటి కోటమ్మ వర్ధంతిలో భాగంగా వారి కుటుంబీకులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పలకలు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. 6,7,8 తరగతుల్లో ముందంజలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదును, పాఠశాల అభ్యున్నతకు రూ.5వేలను కోటమ్మ కుమారుడు ఆరేటి సుందర్ రాజా, కుమార్తెలు సుగుణ జ్యోతి, విజయ జ్యోతి, ఇందిరా జ్యోతిలు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. తమ స్వగ్రామమైన ఎండ్లూరు గ్రామంలో పాఠశాల విద్యార్థులకు వీటిని అందించడం తమకు ఎంతగానో ఆనందదాయకంగా ఉందని కోటమ్మ కుటుంబీ కులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాలకు మాజీ మంత్రి ఆరేటి కోటయ్య జ్ఞాపకార్థం గతంలో గ్రంథాలయ భవనాన్ని వారు స్వచ్ఛందంగా నిర్మింపచేశారు. పాఠశాల అభ్యున్నతకు పాటుపడుతున్న మాజీ మంత్రి ఆరేటి కోటయ్య, రిటైర్డ్ టీచర్ కోటమ్మ కుటుంబీకులను సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం జి.శేషిరెడ్డి, ఉపాధ్యాయులు తమ ప్రసంగాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వి.ప్రియాంక, ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి, శివ నారాయణ రెడ్డి, భాగ్యం, మేరి సృజన, విజయ్ నిర్మల, ప్రసూనదేవి, రాధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో 92.76 శాతం మేరకు పెన్షన్లు పంపిణీ



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలంలో శనివారం సాయంత్రానికి 92.76 శాతం మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. మండలంలో 6729 పెన్షన్లకు గాను శనివారం సాయంత్రం 5.30గంటల వరకు 6242 మంది అన్ని వర్గాల వారికి ఈ పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 487 మంది మిగిలిన లబ్ధిదారులకు మరో రెండు రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు కోట్ల 87 లక్షల 22 వేల 50 రూపాయలకు గాను 2 కోట్ల 65 లక్షల 60 వేల రూపాయలను ఈ మేరకు పెన్షన్ లబ్ధిదారులకు ఇంటింటా సచివాలయ సిబ్బంది పంపిణీ చేశామన్నారు. సంతనూతలపాడు క్రిస్టియన్‌పాలెంలో మొదటగా శనివారం నాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీఓ సురేష్‌బాబు మండలంలోని మంగమూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ప్రశాంత్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు ఆళ్ల అవినాష్, పావులూరి నారాయణస్వామి చౌదరి, అబ్బూరి శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## హైస్కూల్‌కు కుర్చీలను బహుకరించిన దాత శిద్దా సుధీకర్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు హైస్కూల్‌కు పారిశ్రామిక వేత్త, చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులుశిద్దా సుధాకర్ 25 కుర్చీలను బహుకరించారు. హైస్కూల్ అభ్యున్నతకు తన వంతు సహకరించున్నట్లు పారిశ్రామిక వేత్త శిద్దా సుధీకర్ ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ ఏడాది హైస్కూల్‌కు సంబంధించి పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ప్రోత్సాహం కింద రూ.5వేలు అందజేయనున్నట్లు శిద్దా సుధాకర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. విద్యార్థులు భాగా చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా దాత సుధాకర్‌ను ఎంఈఓ డి.వెంకారెడ్డి, హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం ఎస్ ఫణీవద్యకుమారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త శిద్దా సుధాకర్ సతీమణి జయభారతి లక్ష్మీ, కుమారుడు కుమార్ కేశవ సాయి, ప్రముఖ సంతనూతలపాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, ఆర్యవైశ్య చీమకుర్తి మండల నాయకులు మద్ది వెంకటరావు, నూకల సుబ్రహ్మణ్యం, అలపాటి శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు రమాణజనేయులు, చంద్రమౌళి, హైస్కూల్ సిబ్బంది సెక్రటరీ వజ్జల మాధవిలత, పీడీలు మల్లికా రాణి, శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు మందులు పంపిణీ



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక సమీపంలో శనివారం సాయంత్రం శాలోమ్ కమనాల్ హోమ్‌లోని మానసిక వికలాంగులకు ఒక నెలకు సరిపడా మెడిసిన్స్‌ను డ్రైవర్స్ ను మహా ఫౌండేషన్ వినుకొండ వారు పంపిణీ చేశారు. మహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు వసేకర్ సీఐ ఎమినేని నాగరాజు ఒంగోలు తాలూకా ఎస్సై ఉయ్యూరు హరిబాబు సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు, మాచవరపు వసంతరావు తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాఫౌండేషన్ ట్రస్టీ చెరుకూరి రమేష్, చింతల పెద్ద వెంకట రాయుడు, మహా ఫౌండేషన్ సెక్రటరీ జీవం రవికుమార్ గుప్తా, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు. ట్రస్టీ రమేష్‌మాట్లాడుతూ శాలోమ్ కమనాల్ సిబ్బంది వికలాంగులకు చేస్తున్న సేవలను అభినందించారు. భవిష్యత్తులో మహాఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## శుభవార్త వింటారు - ఓపిక పట్టండి..! - మంత్రి డోలా



**రాచర్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

రాచర్ల మండలంలోని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు శనివారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాలవీరాంజనేయ స్వామిని ఎడవల్లి లెదర్ పార్క్ వద్ద కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించగా స్పందించిన ఆయన త్వరలో శుభవార్త వింటారు ఓపిక పట్టండి అని వారికి తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమను వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి పనులకు తమను ఉపయోగించుకుంటున్నారని ఇన్ని శాఖలకు సంబంధించి పనులు చేయడం వలన తమకు ఒత్తిడి ఎక్కువైందని ఈ ఒత్తిడితో చేసే పనికి న్యాయం చేయలేకపోతున్నామని వారు ఆయనకు తెలిపారు. తమకు ఏదైనా ఒక శాఖకు సంబంధించి పని పూర్తిగా అప్పజెబితే ఆ పనికి పూర్తి న్యాయం చేస్తామని విధిలేని పరిస్థితుల్లో మరి ఏదైనా పని అప్పజెప్పిన ఆ పరిస్థితిని బట్టి చేసేందుకు ప్రయత్నిస్తామని అలా కాకుండా అన్ని శాఖలకు సంబంధించి పనులు చేయమంటే తమకు పని ఒత్తిడితో ఇబ్బందిగా ఉందని వారు తెలిపారు. వారి మాటలకు స్పందించిన మంత్రి మీ సేవలను తప్పకుండా ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మేము ఆ పనిమీద ఉన్నామని త్వరలో మీకు పదోన్నతి లేదా మరో మార్గం కల్పిస్తూ మీరు చేయవలసిన పనులు మ ఈకు అప్పజెబుతామని కొద్దిగా ఓపిక పడితే శుభవార్త వింటారని అన్నారు. మంత్రి హామీ ఇవ్వడంతో వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుములవీడు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినయ్, గుడిమెట్ట ఇంజనీరింగ్ అసిస్టెంట్ విష్ణు, సోమిదేవిపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ బషీర్, సత్యవోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాహుల్, యడవల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరేష్, జేపి చెరువు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్, చోళ్ళవీడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ భూషన్, ఆకవీడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్, రాచర్ల ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాయబ్ రసూల్, చిన్నగానిపల్లె ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కనిగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మేళతాళాలతో పండితుల వేద మంత్రాల నడుమ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కనిగిరి పట్టణంలోని ఆర్యవైశ్యులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దీవెనలతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అందరికి శుభాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఉభయకర్తలు, కనిగిరి ఆర్యవైశ్యులు పాల్గొనటంతో పాటు రాచపూటి వెంకటేశ్వర్లు, దేవకి శ్రీనివాసులు, బచ్చు రమేష్, కొలిపర్తి వెంకటస్వామి, నార్లపాటి మల్లిఖార్జున, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలోపాల్గొని ఇంటింటికి తిరిగి పెన్షన్ దారులకు పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల అభివృద్దే లక్ష్యంగా కూటమి ఎనిమిది నెలల పాలనలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందన్నారు. 8 నెలల కూటమి పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రరాష్ట్ర పునర్నిర్మాణానికి 2024 విజనరీగా తీర్చిదిద్దుతున్న మన ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచ దేశాల్లో ఆంధ్రరాష్ట్ర ఖ్యాతి గడించేందుకు నిరంతరం పడుతున్న తపన మనం చూస్తున్నామన్నారు. దీంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి ప్రజలకు దరిచేస్తున్న కూటమి పాలనను మనందరం ఆదరించాలన్నారు. ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దావోస్ పర్యటన, ప్రజల సేవలను వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మన కూటమి ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి క్రమం తప్పకుండా ఒకటో తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తున్న గొప్ప ప్రభుత్వం మన మంచి ప్రభుత్వమన్నారు. గుంతలు లేని రోడ్లను చూస్తున్నాం, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను దర్శిలో జరుగుతున్న అభివృద్ధిని కులమతాలకు అతీతంగా వర్గ వైశ్యమ్యాలు విడనాడి అభివృద్ధికి సహకరించాలని మరొక్కసారి కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ప్రజాధారణ కోల్పోయిన వైసీపీ నేతలు కొందరు ఉనికి కోసం చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**దర్శి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

దర్శి, ముండ్లమూరు మండలం ఉల్లగల్లు వాస్తవ్యులు వల్లేటి వీరేంద్రబాబు, శ్రీదేవిల పెళ్లి రోజు సందర్భంగాదర్శిలోని కురిచేడు రోడ్డులో గల శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో శనివారం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. 5వ తేదీ వారి పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమానికి 100 కేజీల బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రమేష్, శివ, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం



**దర్శి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి . ఈ బడ్జెట్లో టాక్స్ పేయర్స్‌కి 12 లక్షల వరకు వెసులుబాటు, మధ్య తరగతి రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా రూ.5లక్షల వరకు రుణ పరిమితి పెంపు, కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు వెసులుబాటు అన్ని వర్గాల ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల విషయంలో పెద్దఎత్తున రుణాలు మంజూరు కోసం దానికి అనుగుణంగా బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ప్రజలను ఆకట్టుకున్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు



**వేటపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి ఓల్డ్ క్యాంపస్ వద్ద, ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ కార్యదర్శి దశరథ రామిరెడ్డి, స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి ముక్కలను పెంచుతున్నారు. పాఠశాలకు చెందిన ఏడో తరగతి స్టూడెంట్స్ దశరథ రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు ఆధ్వర్యంలో మైక్రో గ్రీన్ పార్కు షాపులో పాల్గొన్నారు. ఈ వర్క్ షాపులో స్టూడెంట్స్ ఆవాలు, మెంతులు మొదలగు విత్తనాలను, చిన్న చిన్న ట్రేలలో మట్టి, కోకో పిట్టు కలిపి తయారు చేసుకున్న మిశ్రమంలో చల్లడం జరిగింది. స్టూడెంట్స్‌ను నాలుగు గ్రూపులుగా విభజించడం జరిగింది. వీరు ప్రతి రోజు ట్రేలలో ఉన్న మట్టిని, విత్తనాలను పరీక్షించి, నీళ్ల అందించి వారం రోజులు అనంతరం మొక్కలు పెరిగిన తర్వాత ఏ గ్రూపు వాళ్ళు, ఆ గ్రూపుకి చెందిన ట్రేలలో నుంచి వచ్చిన మైక్రో గ్రీన్స్ కట్ చేసుకుని సంచుకుంటామని చెప్పారు. ఈ మైక్రో గ్రీన్స్‌లో అనేక పోషక పదార్ధాలు ఉంటాయి. పిల్లలకు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడంలో శిక్షణ ఇచ్చి, వారి చేత మైక్రో గ్రీన్స్ వర్క్ షాపు నిర్వహించినందుకు ఓల్డ్ స్టూడెంట్స్ స్కూల్ సొసైటీకి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాల్‌రావు, ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసనం విద్యాధర్, నంగు రామిరెడ్డి, సన్నబోయిన యశోద పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేసిన దాత బండారు



**చీరాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

పందిళ్లపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థి తమిళనాడు తిరువూరు నివాసి బండారు మోహన్‌రావు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు రూ.25వేలు విలువైన క్రీడా దుస్తులు బహుకరించారు. జూనియర్ అండర్-14 బాలికలకు 15 జతలు, జూనియర్స్ అండర్ బాలురకు 15 జతలు, సీనియర్స్ అండర్-17 బాలికలకు 15 జతలు, మొత్తం 60 జతల క్రీడా దుస్తులు బహుకరించారు. ఈ సందర్భంగా దాత బంగారు మోహన్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తులో పందిళ్ళపల్లి స్టూడెంట్స్ రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అవసరమైన వస్తువులను అందించడానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా దాత బండారు మోహన్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తులో పందిళ్ళపల్లి స్టూడెంట్స్ రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలని, భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అవసరమైన వస్తువులను అందించడానికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా దాత బండారు మోహన్‌రావును ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, ఫిజికల్ డైరెక్టర్స్ కర్ణ నాగేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిటి వేణుగోపాలరావు, బుద్ధి మోహనరావు, గుంటూరు శివశంకర్, ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్

## వాకర్స్ అసోసియేషన్‌కు దాతల సాయం



**చీరాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరాలలో 8సంవత్సరాల క్రితం స్థాపించబడి, రూ.15వేలు మంది సేవకులతో విరాజిల్లుతూ, అనేక రాష్ట్రాలలో సేవలు అందిస్తున్న శ్రీ భ్రమరాంబికా సేవా సమితి ట్రస్టు, చీరాల అధ్యక్షులు వారికి శ్రీశైలం నందు భక్తుల సౌకర్యార్థం వసతి గదుల నిర్మాణానికి శ్రీశైలం దేవస్థానం వారు 50 సెంట్ల స్థలాన్ని కేటాయించి, సదరు భవన నిర్మాణానికి రూ.50లక్షలు సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సిందిగా కోరారు. రూ.40లక్షలు వసూళ్లు అయింది, కొరవ డబ్బులకు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీఎస్ మహాలక్ష్మీ వాకింగ్ సభ్యులను గ్రౌండ్‌నకు వచ్చి సహాయం చేయమని కోరగా, మా వాకింగ్ సభ్యులు గుద్దంటి రమేష్‌బాబు, వంగర పూర్ణచంద్రరరావు, చెక్కచెన్న నారాయణ, ఒక్కొక్కరు రూ.25,116లు చొప్పున రూ.75,348లు డొనేషన్ అందజేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, వీరాంజనేయులు, తిరుపతిరావు, సుబ్బారావు, రామారావు, శ్రీకృష్ణ ప్రసాద్, రవి, భాస్కర్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై హర్షం



**చీరాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం నేడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ అన్ని వర్గాల వారికి ఆనందం నింపి, వారి యొక్క ఆదాయం పెంపుదలకు అనేక మార్గాలను చూపింది. ముఖ్యంగా రైతాంగానికి రైతు కార్డును రూ.3లక్షల నుంచి ఏడు లక్షల వరకు పెంపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తి సామాగ్రిని కొనుగోలు చేసుకొనుటకు ఉపయోగపడుతుంది. అదే విధంగా మధ్యతరగతి వర్గాలకు ఆదాయ పన్ను విషయంలో చాలా ఊరట కల్పించింది. 12 లక్షల లోపు ఉన్న వారికి ఎటువంటి ఆదాయ పనులు లేకుండా ప్రకటించడం హర్షించదగ్గ విషయం. అదే విధంగా వ్యవసాయ పరిశ్రమలకు చక్కటి మినహాయింపులు, ప్రోత్సాహకాలను కేటాయించుట మరింతగా రైతు పుంజుకోవడానికి అవకాశం. అదే విధంగా మత్స్య ఉత్పత్తిదారులకు అనేకమైనటువంటి అవకాశాలను మెరుగుపరిచింది ఈ బడ్జెట్. పార్లమెంట్‌లో 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తిగా నిలిచిన ఆర్థిక శాఖామాత్యులు నిర్మలాసీతారామన్‌కి అభినందనలు తెలియజేయడం జరిగింది. మధ్య తరగతి ప్రజలకు చక్కటి ప్రోత్సాహక బడ్జెట్ ప్రవేశపెట్టినటువంటి ఎన్డీఏ ప్రభుత్వ అధినేత, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు ఈ సందర్భంగా కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్, సహాయ కార్యదర్శి చుండూరు నాగాంజనేయులు, నున్నా శివప్రసాద్, మురళీకృష్ణ, శరత్‌బాబు, చంద్రశేఖర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న రగడ



**వేటపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

దేశాయిపేట సిలోన్ కాలనీలోని వేటపాలెం రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు 370 నందు ఎటువంటి అనుమతులు లేకుండా పాకాలు వేశారు అనే సమాచారంతో వేటపాలెం మండల తహశీల్దార్ పోలీసు వారిని తీసుకుని ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. పాకాలు వేసిన స్థలం కొరకు సిలోన్ కాలనీ వాసులుకు, ఎలక్ట్రిసిటి డిపార్టుమెంట్ వారికి మధ్య చాలా కాలంగా వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో సదరు వివాదం కోర్టు వరకు చేరింది. ప్రస్తుతం సిలోన్ కాలనీ వాసులు ఆ స్థలంను ఆక్రమించి పాకాలు వేయగా మండల తహశీల్దార్ వారిని పిలిపించి ఆ స్థలం ప్రస్తుతం కోర్టు పరిదిలో ఉందని , ఇటువంటి చర్యలు చేపట్టడం నేరమని వారికి వివరించి వారిచే స్వచ్ఛందంగా పాకాలను తీయించి వేశారు. పాకాలు తీసిన స్థలంలో ఈ స్థలం కోర్టు కేసులో ఉందని ఇసుక తవ్వడం గాని ఆక్రమించడం గాని నేరం అని ఒక బోర్డును పెట్టించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పార్వతి, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఎలక్ట్రికల్ ఈఈ పాల్గొన్నారు.

## పల్లెనిద్రపై పోలీసులు అవగాహన



**వేటపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

దేశాయిపేట గ్రామ పంచాయతీలోని విజయనగర్ కాలనీ నందు పల్లెనిద్ర కార్యక్రమం గ్రామ మాజీ సర్పంచ్ నాసిక వీరభద్రయ్య అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, సెల్ ఫోన్‌ల వలన చిన్న పిల్లలకు కలిగే నష్టాలు, మైనర్ బాలికల వివాహాన్ని అరికట్టడం వంటి మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గణతంత్రదినోత్సవం రోజు అవార్డు అందుకున్న చీరాల డీఎస్పీ నాసిక వీరభద్రయ్య శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ, సీఐ, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కవిత, బమాభూ, వెంకట సుబ్బారావు, హేమ సుందరరావు, దుర్గా మల్లేశ్వరి, శివ నాగమల్లేశ్వరి, భరత్ సాంబశివరావు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ




**వేటపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం కటారిపాలెం బైపాస్ రోడ్డు కూడలి వద్ద గల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఉదయం 9.30గంటలకు పల్నాటి అంకమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం అన్న సమారాధన జరుగుతున్న సందర్భంగా వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు భద్రత ఏర్పాట్ల దృష్ట్యా ఆలయ నిర్వాహకులతో జరుగుతున్న కార్యక్రమం వివరాలు తెలుసుకున్నారు. సదరు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భద్రత కల్పిస్తున్నట్లు తెలుపుతూ రద్దీలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది కనుక వచ్చిన భక్తులు తమ వస్తువుల విషయంలో తగు జాగ్రత్త వహించాలని, గుడి రోడ్డు మార్గంలో ఉంది కనుక రాకపోకల సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## మండలంలో చేతి పంపులు మరమ్మతులు

**ముండ్లమూరు, ఫిబ్రవరి 1ప్రభాతవార్త**


ముండ్లమూరు మండలంలో క్రేష్ ఫోగ్రాం ఈనెల 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగుతుందని ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ అన్నారు. ఈ ఫోగ్రాంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో చేతి పంపుల మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ బాబు, మండల విద్యాశాఖాధికారి సుబ్బారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



**CHANGE OF SURNAME**
I, KATHULAPALLI SIREESH (Old Name) D/o Ramana Reddy resident of Uppalapadu Village & (Post) C.S.Puram Mandal, Prakasam District- 523112, Andhra Pradesh, India, I have changed my surname as DUGGIREDDY SIREESHA (New Name) W/o.DUGGIREDDY PRATAP, Hereafter my name is known as DUGGIREDDY SIREESHA (New Name) W/o.DUGGIREDDY PRATAP,

1-2P5.qxd:1-2P5.qxd 01/01/01 9:10 AM Page 1





# కృత్రిమ మేధ రేస్‌లోకి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ (ఎఐ)లో రేసు జోరందు కుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఎఐ శాసించనుంది. ప్రస్తుతం జిడిపిలో దాదాపు 7.5 శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10 శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030 నాటికి ఎఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా.

**భారత్ అడుగులు..**

ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఎఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఎఐ పూర్తిగా మార్చేసింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఎఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టెయినబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జిపిటి, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది.

> రూ. 500 కోట్లతో ఎఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు
>
> జిడిపిలో 7.5 శాతం ఈ రంగం నుంచి రాక

**ప్రస్తుతం భారత్ ఎక్కడ..?**

ప్రస్తుతం భారత్‌లో ఎఐ మోడల్ 10,000 జిపియులను దాటింది. 18,600 జిపియులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జిపియులు, చాట్‌జిపిటి 4 వెర్షన్‌ను 25,000 జిపియులతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఎఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీనికి సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు.

**దూసుకెళుతున్న అమెరికా, చైనా..**

2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికా ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జిపిటి.. అమెరికా ఆధిపత్యానికి గండికొట్టింది



# కేంద్ర బడ్జెట్ 2025-26

# మిత్రదేశాలకు భారీ సాయం

## మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈసారి విదేశాలకు అందించే సాయం కింద రూ.5.483 కోట్లు కేటాయింపులు జరిగాయి. గత ఏడాదితో పోల్చితే కాస్త తగ్గుదల కనిపించింది. కేంద్ర విదేశాంగ శాఖకు మొత్తం కేటాయింపులు రూ.20,516 కోట్లుగా ఉన్నాయి. ఇక ఈ సారి మాల్దీవులకు సాయం పెరగ్గా భారత్ నుంచి ఎక్కువ లబ్ధి పొందుతున్న దేశంగా భూటాన్ నిలిచింది. భారత్ నుంచి ఎక్కువ మొత్తంలో విదేశీ సాయం పొందుతున్న దేశంగా భూటాన్ కొనసాగుతోంది. 2025-26 బడ్జెట్‌లో ఆ దేశానికి 2,150 కోట్ల కేటాయింపు చేయగా, గత ఏడాదితో పోల్చితే మాత్రం కాస్త తక్కువే. అయినప్పటికీ, భూటాన్ ప్రాథమిక అభివృద్ధి భాగస్వామిగా భారత్ ఉంది. అక్కడి మౌలిక సదుపాయాలు, జల విద్యుత్ ప్రాజెక్టులు తదితర రంగాల్లో భారత పెట్టుబడులు కొనసాగుతున్నాయి. మాల్దీవులకు ఆర్థిక సాయం రూ.470 కోట్ల నుంచి రూ.600 కోట్లకు పెరిగింది. గతంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోగా భారత్‌తో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మాలే ప్రయత్నిస్తున్న సమయంలో ఈ కేటాయింపులు జరిగాయి. అఫ్ఘాన్‌కు సాయం రెట్టింపయింది. గత ఏడాది రూ.50 కోట్లు కేటాయించగా ఈసారి అది రూ.100 కోట్లకు పెరిగింది. మయన్మార్‌కు సాయం ఈసారి తగ్గింది. గత ఏడాది రూ.400 కోట్లు కేటాయించగా ఈసారి రూ.350 కోట్లకు సాయం తగ్గింది. ఇక నేపాల్‌కు రూ.700 కోట్లు, శ్రీలంకకు రూ.300 కోట్లు, బంగ్లాదేశ్‌కు రూ.130 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఆఫ్రికా దేశాలకు సాయం రూ.225 కోట్లకు పెరిగింది. మంగోలియాకు అత్యల్పంగా రూ.5కోట్లు కేటాయించింది.

# రక్షణకు స్వల్పంగా పెంపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో రక్షణ శాఖకు ఈ ఏడాది కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. గత ఏడాది కేటాయించిన 6.21 లక్షల కోట్ల రూపాయల నిధులకంటే ఈసారి 6.81,210 కోట్ల రూపాయలను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కేవలం 60 వేల కోట్ల రూపాయలను మాత్రమే పెంచడం గమనార్హం. పొరుగున వున్న చైనా రక్షణ శాఖకు కేటాయిస్తున్న భారీ నిధులతో పోలిస్తే భారత రక్షణ శాఖకు జరిగిన కేటాయింపులు ఎంతమాత్రం సరిపో వని రక్ష ణ రంగ నిపుణులు అంటున్నారు. బడ్జెట్ కేటాయింపుల సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ రక్షణ రంగ సామర్థ్యాలను పెం చడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించగా అత్తెసరు కేటాయింపులతో ఇది ఎలా సాధ్యమవుతుందని రక్షణ రంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం బడ్జెట్‌లో మూలధన వ్యయం 1.91,387 కోట్ల రూపాయలను కేటాయించా రు. మూల ధన వ్యయంలో కొత్త ఆయుధాలు, విమా నాలు, యుద్ధ విమా నాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్లలో పెట్టుబడులు పెడతారు. 2024..25 మూలధన వ్యయం 1.72 లక్షల కోట్లు వుండగా ఈ ఏడాది దానిని సవరించి అంచనాలను 1.92.387 కోట్లుగా నిర్ణయించారు. రక్షణ శాఖ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం 4.88,222 కోట్లుగా వుంది. ఇందులో రోజువారి నిర్వహణ ఖర్చులు, జీతభత్యాలు, ఫించన్లు వుంటాయి. సైనిక సిబ్బంది ఫించన్లకు 1.60,795 కోట్ల రూపాయలను కేటా యించారు. రక్షణ శాఖకు పెరిగిన కేటాయింపులతో సైనిక దళాల ఆధునీకరణ చేబట్టనున్నారు. ఇదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చు కోవడానికి కూడా తగిన నిధులను వెచ్చించనున్నారు. దీంతో పాటు చైనా, పాక్ సరిహద్దుల్లో గల సైనిక స్థావరాలలో మౌలిక వసతులను మరింత పెంచనున్నారు.

> మొత్తం కేటాయింపు రూ.6.81 లక్షల కోట్లు
>
> గత బడ్జెట్ కంటే రూ. 60 వేల కోట్లు ఎక్కువ

**రక్షణ శాఖకు కేటాయింపులు చాలావంటున్న రక్షణరంగ నిపుణులు**

ఇదిలావుండగా రక్షణ శాఖకు బడ్జెట్‌లో జరిగిన కేటాయిపులు చాలావని రక్షణ రంగ నిపుణులు అం టున్నారు. పొరుగునే వున్న చైనా గత ఏడాది 18.66 లక్షల కోట్ల రూపాయల నిధులను రక్షణ శాఖ కు కేటాయించిందని, అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 7.2 శాతం ఎక్కువని వారు ఉదహ రిస్తున్నారు. ప్రపంచంలో రక్షణ శాఖకు అత్యధికంగా కేటాయింపులు జరుపుతున్న దేశం అమెరికా. అమెరికా రక్షణ శాఖకు 840 బిలియన్ డాలర్లు కేటాయిస్తుండగా ఆ తరువాత ద్వితీయ స్థాన ంలో చైనా నిలిచింది. చైనా మనతో నిత్యం జగడాలకు వస్తున్న నేపథ్యంలో రక్షణ శాఖకు అదనపు కేటాయింపులు జరపాలని వారు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో పాకిస్తాన్ మాత్రమే కాకుండా బంగ్లాదేశ్ సరిహద్దులు కూడా ఉగ్రవాద పీడిత ప్రాంతాలుగా మారే ప్రమాదం వుందని, వీటన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే త్రివిద దళాలు మరింత పటిష్టంగా వుండాల్సిన అవసరం వుందిన, ఈ క్రమంలో మరిన్ని కేటాయింపులు వుండాలని వారు కోరుతున్నారు.



# గిగ్‌వర్కర్లకు గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** అసంఘటిత రంగాల ఉద్యోగులు(గిగ్‌వర్కర్లకు) కేంద్రం శుభవార్త చెప్పింది. కేంద్ర బడ్జెట్‌లో వారికి గుర్తింపుతోపాటు ఆరోగ్యబీమా సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. ఈనిర్ణయంతో కోటిమంది గిగ్‌వర్కర్లకు లాభం చేకూరుతుంది. ఈశ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశంతోపాటు ఆరోగ్యబీమా సదుపాయం కల్పించాలని నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌ప్రసంగంలో వివరించారు. ఈనిర్ణయంతో గిగ్‌వర్కర్లకు గుర్తింపుకార్డులు ఇస్తారు. అలాగే ప్రధానమంత్రి ఆరోగ్య యోజనకింద ఉద్యోగి కుటుంబానికి ఏడాదికి ఐదు లక్షలవరకూ ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తారు. గిగ్‌వర్కర్ల సామాజిక భద్రతకోసం త్వరలోనే ప్రత్యేక పథకం తెస్తామని సీతారామన్ ప్రకటించారు. తాత్కాలికంగా తమకు ఉన్న వీలును బట్టి ఉద్యోగాలుచేసేవారిని గిగ్‌వర్కర్లు అటారు. యాప్‌లద్వారా సేవలందించే ఉద్యోగాల్లో వీరు ఎక్కువమంది ఉన్నారు. డెలివరీ యాప్‌లు, రైడ్ యాప్‌లలోపనిచేసే ఉద్యోగులతోపాటు ఫ్రీలాన్సర్లు, ఆన్‌లైన్ ట్యూటర్లు ఈ విభాగంలోకి వస్తారు. అయితే వీరికి ఉద్యోగభద్రత ఉండదు. అది కల్పించాలని ఉద్యమాలుచేస్తున్నారు. ఇపుడు దేశవ్యాప్తంగా పదికోట్లకుపైగా గిగ్‌వర్కర్లు ఉన్నట్లు అంచనా. 2030 నాటికి ఆసంఖ్య 23 కోట్లకు చేరుతుందని నీతి ఆయోగ్ అంచనావేస్తోంది. గత బడ్జెట్‌లో గిగ్‌వర్కర్లకు ప్రతిపాదనలుచేసినా ఆచరణలోకి రాలేదు. ఈసారి బడ్జెట్‌లో కచ్చితమైన నిర్ణయాలు ప్రకటించారు.

# సీనియర్ సిటిజన్లకు భారీ ఊరట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మంచి ఊరటనిచ్చారు. వీరికి ఉపయోగపడేలా కీలకమైన పన్ను మినహాయింపులుప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు వడ్డీపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.50 వేలనుంచి 1.00,000కు పెంచుతున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. సీనియర్‌సిటిజన్లు ఎంతో స్వాగతిస్తున్నారు. దీనివల్ల మెరుగైన ఆర్థిక ఉపశమనం ఉండటంతోపాటు వారిపై పన్నుభారం తగ్గుతుందని వారు భావిస్తున్నారు. అంతేకాకుండా వారిలో పొదుపును పెంచే లక్ష్యంగా ఈనిర్ణయం ఉన్నట్లు తెలుస్తోంది. పొదుపును ఉపసంహరించుకనే అవకాశం ఉందని వీటిపై ఎలాంటిపన్నులు విధించబోమని సీతారమన్ చెప్పారు. చాలామంది సీనియర్ మరియు వెరీసీనియర్ సిటిజన్లు చాలా పాత జాతీయ పొదుపుపథకం ఖాతాలతో ఉన్నారు. అలాంటి ఖాతాలపై వడ్డీ ఇకపై చెల్లించడదు కాబట్టి2024 ఆగస్టు 29 లేదా ఆ తర్వాతనుంచి వ్యక్తులు ఎన్ఎస్ఎస్‌నుంచి చేసే ఉపసంహరణలకు కూడా మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. సాధారణ ఎన్‌పిఎస్‌ఖాతాలకు అందుబాటులో ఉన్న విధంగానే ఎన్‌పిఎస్ వాత్సల్యఖాతాలకు కూడా పరిమితులకు లోబడి ఇలాగే అనుమతించాలని ప్రతిపాదిస్తున్నట్లుచెప్పారు. ఈచర్యలు సీనియర్ సిటిజన్లకు ఎంతోమేలుచేస్తుందని నిపుణులు చెపుతున్నారు. పొదుపు పెంచడంతోపాటు వినియోగం కూడా పెరుగుతుందని చెపుతున్నారు. టిసిఎస్ పరిమితిని రూ.7 లక్షలనుంచి రూ.10 లక్షలకు పెంచడంసీనియర్ సిటిజన్లకు టిడిఎస్‌పరిమితిని రెట్టింపుచేయడం మంచి ఉపశమనం ఇస్తోంది. సీనియర్ సిటిజన్లకు పన్ను బాధ్యతల్ని తగ్గించడం ద్వారా పదవీ విరమణచేసిన వారికి వృద్ధులకు ఎక్కువ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తుందని వృద్ధాప్యంలో ఉన్న పొదుపరులు చెపుతున్నారు.



# శ్రీహరికోటలో మూడో ప్రయోగ వేదికకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు



షార్‌లోని రెండో ప్రయోగ వేదిక

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో ఇస్రోకు 13,416.2 కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటిం చారు. గత ఏడాది 13,042.75 కోట్లు కేటాయించగా, ఈ సారి 2.86 శాతం పెరిగింది. ఈ బడ్జెట్‌లో ఇస్రో పాత ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు కూడా ఉండటం విశేషం. ముఖ్యంగా శ్రీహరి కోటలో మూడవ లాంచ్ ప్యాడ్ కోసం నిధులు కేటా యించారు. ఇటీవలే ఈ మేరకు అత్యంత ఆధునిక రీతిలో ఈ థర్డ్ లాంచ్‌ప్యాడ్ నిర్మాణం చేపట్ట నున్నట్లు కేంద్ర ప్రభుత్వం, ఇస్రో కూడా ప్రకటించింది. వీటితో పాటు కొత్తగా ఎస్‌సిఇ-200 ఇంజన్ అభివృద్ధి, ఎల్‌విఎం3 మరింత సాంకేతికత, ఎల్‌ఎంఇ-1100 ఇం జన్ అభివృద్ధి, తమిళ నాడులోని కుల శేఖర పట్టణంలో నాలుగవ లాంచ్ ప్యాడ్ వంటివి కొత్తగా చేర్చారు. అయితే

**చంద్రయాన్-4తోపాటు శుక్రయాన్ కూడా..**

ఇప్పుడు కేటాయించిన నిధులతోనే గతంలో ప్రకటించిన చంద్రయాన్-4, శుక్రయాన్, న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్, భారతీయ అంతరిక్ష స్టేషన్, గగన్‌యాన్ వంటివి ఉండటం విశేషం. దీనితో నిధులు ఎక్కువ కేటాయించినట్లు కనిపిస్తున్నా, ఇంతకుముందు ప్రకటించిన ప్రాజెక్టులతో పాటు నూతన ప్రాజెక్టులను చేర్చడం వలన ఇస్రోకు ఈ నిధులు సరిపో తాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కేంద్ర బడ్జెట్‌లో కొత్త ఉడాన్ పథకం

**4 కోట్ల మందికి విమానప్రయాణం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** తాజా బడ్జెట్‌లో కేంద్ర మంనరతి నిర్మల కొత్త ఉడాన్ పథకం ప్రకటించారు. మరో 120 రూట్లలో విమాన ప్రయాణాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వచ్చే 10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యం అని మంత్రి తెలిపారు. బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా విమానమెక్కాలనుకుంటారు. ఆకాశ మార్గాన విహరించాలని కోరుకుంటారు. అయితే ఈ సంకల్పంతో ప్రారంభించే ఉడాన్ పథకం. 2016లోనే ఈ పథకాన్ని ప్రారంభించింది కేంద్రం. ఆర్భాటంతో ప్రారంభించిన ఈ పథకం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఉడాన్ పథకం అమలు ఆశించిన స్థాయిలో లేదంటూ కేంద్ర ప్రభుత్వానికి కాగ్ అక్షింతలేసింది కూడా.

# వరాలపై నితీష్‌కుమార్ హర్షం

**పాట్నా, ఫిబ్రవరి 1:** కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీహార్‌కు ప్రాధాన్యం కల్పించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ హర్షం వ్యక్తంచేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. బడ్జెట్‌లో బీహార్‌కు ప్రాధాన్యం కల్పించినందుకు ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నా. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కేంద్ర బడ్జెట్ సహాయపడుతుంది అని నితీశ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం బీహార్‌పై వరాలు కురిపించింది. రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మిథిలాంచల్ ప్రాంతంలో 50,000 హెక్టార్లకు ప్రయోజనం ంచేకూర్చే వెస్టర్న్ కోసి కెనాల్‌కు ఆర్థికసాయం అందిస్తామని పేర్కొంది. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుచేసేందుకు నిర్ణయం తీసుకుంది. దీనిపై స్పందించిన నితీశ్ మోడీ సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు. కాగా బీహార్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. కాబట్టే బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యమిచ్చింది అంటూ బిజెపిపై ఆరోపణలు చేశాయి.

# బీహార్‌కు వరాల జల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఈ యేడాది (2025) చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు జరిగాయి. బిహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి బిహార్‌లో అధికారంలో ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటనలపై బిహార్‌లోని ఎన్‌డీఏ కూటమి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. తమ రాష్ట్రానికి సముచిత ప్రాధాన్యం దక్కిందని అంటున్నారు. 'బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని ఏర్పాటు చేయనుండటం సంతోషకరం.

దీనివల్ల రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం బలోపేతం అవుతుంది. దీనివల్ల రైతుల ఆదాయాలు పెరుగుతాయి. పంట ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుంది' అని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. 'బిహార్‌లో మఖానా బోర్డ్ ఏర్పాటు మంచి విషయం. దీనివల్ల రాష్ట్రంలోని రైతులు, వ్యాపారులకు కొత్త తలుపులు తెరుచుకుంటాయి. వ్యవసాయ రంగానికి ఊతం లభిస్తుంది. ఫలితంగా ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ ప్రక్రియలు కూడా వేగాన్ని పుంజుకుంటాయి' అని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా తెలిపారు. ఈ బడ్జెట్‌లో బిహార్‌కు దక్కినవి ఇవే... బిహార్ పరిధిలో మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం మఖానా బోర్డు ఏర్పాటు,పశ్చిమ(వెస్టర్న్) కోసి కెనాల్ ప్రాజెక్టుకు నిధులను కేటాయించనున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రాష్ట్రంలోని మిథిలాంచల్ ప్రాంతంలో దాదాపు 50వేల హెక్టార్ల సాగుభూమి ఉంది.

**ఐఐటి పాట్నా విస్తరణకు సహాయ సహకారాలు**

బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు, బీహార్ రాజధాని పాట్నాలో ఉన్న విమానాశ్రయ విస్తరణ,రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సౌకర్యాల కల్పన, బిహార్‌లో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు,ఐఐటీ పాట్నా విస్తరణకు హామీ.

**మధుబని చీరతో నిర్మలాసీతారామన్**

శనివారం బిహార్‌కు చెందిన మధుబని కళా రూపంతో కూడిన చీరను ధరించి పార్లమెంటుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చారు. చీరపై అందమైన చేపల ఆకారాల ప్రింట్స్ కూడా ఉన్నాయి. ఈ చీరను పద్మశ్రీ దులారీ దేవీ 2021 సంవత్సరంలో నిర్మలకు బహుమతిగా ఇచ్చారు. బిహార్‌లోని మధుబని జిల్లాకు నిర్మల వెళ్లినప్పుడు ఈ చీరను దులారీ దేవీ ఇచ్చారు. బడ్జెట్ ప్రసంగం చేసే సమయంలో దీన్ని ధరించాలని కోరారు.

> మఖానా బోర్డు, ఫుడ్ టెక్నాలజీల ఏర్పాటు
>
> కేటాయింపులపై ఎన్నికల ప్రభావం!



**బీహార్‌కు బొనాంజా ఎపికి మొండి చెయ్యి: కాం గ్రెస్**

పార్టీ కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ పెదవి విరిచింది. ఈ బడ్జెట్ బిహార్‌కు బొనాంజా ఇచ్చినట్టుగా కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి మాత్రమే పెద్దపీట వేశారని ఆయన విమర్శించారు. ఎన్‌డీఏ కూటమికి మరో పునాది లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరీ దారుణంగా ఎందుకు విస్మరించారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. అంగన్‌వాడీ అండ్ పోషణ్ 2.0 స్కీం ద్వారా అంగన్‌వాడీ పాఠశాలల్లో అల్పాహారం, గ్లాసు పాలు ఇవ్వాలనే డిమాండ్‌ను ఆర్థిక మంత్రి నేటికీ పరిగణనలోకి తీసుకోలేదన్నారు. కర్ణాటకలో అమలవుతున్న క్షీర భాగ్య స్కీం ద్వారా ఇవన్నీ మా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోంది. అంగన్‌వాడీ వర్కర్ల గౌరవ వేతనాన్ని కూడా మేం పెంచాం" అని ఆయన పేర్కొన్నారు.

1-2P6.qxd:1-2P6.qxd 01/01/01 9:11 AM Page 1






# బీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రిప్రవేశపెట్టిన 2025-26 సంవత్సర బడ్జెట్‌లో బీమారంగానికి పెట్టుబడుపరిమితిని పెంచారు. విదేశీ ప్రత్యక్షపెట్టుబడులను బీమారంగంలో ప్రస్తుతం ఉన్న 74శాతంనుంచి 100 శాతానికి పెంచాలనినిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈనిర్ణయాన్ని బీమా కంపెనీలు స్వాగతించాయి. అయితే చట్టపరంగా ఉన్న కొన్ని రిస్కులను అధిగమించాల్సి ఉంటుందని అన్నారు. అయితే మొత్తం ప్రీమియం భారత్‌లోనే పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఇది వరిస్తుంది. ప్రస్తుతంఉన్న నిబంధనలను మరింత పరిశీలించి విదేశీ సంస్థల పెట్టుబడులను సరళీకృతంచేసినట్లు సీతా రామన్ చెప్పారు. ఈపరిమితి నూరుశాతానికి పెంచడంవల్ల భారత్ బీమా మార్కెట్‌లోకి మరిన్ని విదేశీ పెట్టుబడులు, సంస్థలు రాగలవని ఆమె అంచనావేసారు. ఈపరిమితులను సడలించడంవల్ల బీమారంగానికి మరింత వృద్ధి ఇచ్చినట్లవుతుందని నిపుణులు చెపుతున్నారు. కొత్తగా పెట్టుబడులు రాగలవని అచనావేస్తున్నారు.




# చెప్పులు, తోలు పరిశ్రమకు మద్దతు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** చెప్పులు, తోలు పరిశ్రమకు మద్దతు ఇవ్వనున్నట్లు, కేంద్రీకృత ఉత్పత్తుల పథకం తీసుకుని వస్తామని కేంద్రం మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాదరక్షలు, తోలు పరిశ్రమలో ఉత్పాదకత, నాణ్యత, పోటీతత్వాన్ని పెంపొంచవచ్చని చెప్పారు. ఇందులో భాగంగా సృజనాత్మకత, అధిక నాణ్యత పాదరక్షలను సృష్టించడానికి డిజైన్ సామర్థ్యాలను పెంచుతామన్నారు. అదేవిధంగా కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ ద్వారా నాన్ లెదర్ క్వాలిటీ పాదరక్షలకు అవసర మైన కాంపోనెట్స్ ఉత్పత్తికి మద్దతుని స్తామన్నారు. అదేవిధంగా లెదర్, నాన్ లెదర్ చెప్పుల ఉత్పత్తికి అవసరమైన అధునాతన యంత్రాలకు అనుమతులను సులభతరం చేస్తామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 22 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రూ.400 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతుందని, రూ.11 లక్షల కోట్లకుపైగా ఎగుమతులు జరుగుతాయని అంచనా వేశారు. కొన్ని

## బొమ్మల తయారీ రంగానికి ప్రోత్సాహం

ప్రాంతాలను గుర్తించి నైపుణ్యం గల బొమ్మల తయారీని ప్రోత్సహిస్తామన్నారు. దీనికోసం ఒక పథకాన్ని తీసుకువస్తామని, జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. బొమ్మల తయారీకి దేశాన్ని ప్రపంచ కేంద్రంగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కొత్త పథకాన్ని తీసుకొస్తామన్నారు. దీనివల్ల బొమ్మల ఉత్పత్తిని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక క్లస్టర్లను సృష్టిస్తామన్నారు.

# ‘కిసాన్ క్రెడిట్’ కింద రూ.5 లక్షల రుణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికబడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. కిసాన్ క్రెడిట్ కార్డుదారులైన రైతులకు ఇపుడిస్తున్న మూడు లక్షల రుణాలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. రైతులకు ఉత్పాదకత, రుణసౌలభ్యాన్ని మెరుగుపరచడం వల్ల సుమారు 1.7 కోట్లమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆర్థికమంత్రి ప్రకటించారు. అలాగే వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణల కోసం విజయవంతమైన పరిశోధనలు, వాటి అభివృద్ధి ఫలితాలకోసం ఆర్థికప్రోత్సాహకాలను పులు, పత్తి ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక మిషన్, బీహార్‌లో మకానాబోర్డు ఏర్పా ట ు చ ే స ి ం



## వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ధన్‌ధాన్య యోజన
## అసోంలో భారీ యూరియా ప్లాంట్ ప్రతిపాదన
## పత్తి సాగును పెంచేందుకు ప్రత్యేక మిషన్

సుస్థిరత, మార్కెట్ సౌలభ్యాన్ని పెంచడంపై బడ్జెట్ దృష్టిపెట్టిందన్నారు. ప్రధానంగా వ్యవసాయంపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకుగాను 100 జిల్లాలను లక్ష్యంగాచేసుకుని ధన్‌ధాన్యకృషియోజనను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్స హించడం ద్వారా అందించేందుకు రీసెర్చి లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను బడ్జెట్‌లోప్రవేశపెట్టారు. అధిక దిగుబడి ఇచ్చే వాతావరణం తట్టుకునే పంటల అభివృద్ధిని వేగవంతంచేయడం ఈపథకం లక్ష్యం. అలాగే కిసాన్‌క్రెడిట్‌కార్డు రుణం పెంపుద్వారా దేశంలో 7.7 కోట్లమందిరైతులకు మేలుజరుగుతుందని వెల్లడించారు. యూరియా సరఫరాకోసం అసోంలో భారీ ప్లాంట్ ఏర్పాటుకు కేటాయిం బడ్జెట్‌లోప్రతిపాదించారు. చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయల ఉత్పత్తిపెంపుకోసం ప్రత్యేక పథకాలను ప్రకటించారు. విత్తన నమోదుకోసం వన్‌నేషన్ వన్ లైసెన్స్ విధానం ప్రతిపాదించింది. రైతులకు అధిక నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందు బాటులో ఉండేలా చూ సేందుకు ఇది ఎంతో ఉపయోగమని సీతా రామన్ అన్నారు. వ్యవ సాయ పెట్టు బడులకు జీఎస్టీ సరళీకృతం చేసారు. నిత్యావసర వస్తువులు మరింతచౌకగా సుస్థిరంగా మార్చేందుకు బడ్జెట్‌లో సడలింపులు తెచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ విస్తరణలో కీలకంగా ఉన్న ఉద్యానవనవిభాగం, పశుసంపద, చేపల పెంపకం వంటి అధిక విలువల ఆధారిత రంగాల వృద్ధికి బడ్జెట్‌లోప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

# జిల్లా ఆస్పత్రుల్లో 200 డేకేర్ కేన్సర్ కేంద్రాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో పెరుగుతున్న కేన్సర్ మహమ్మారిని నియంత్రించేందుకు కేంద్రబడ్జెట్‌లో కొత్తప్రతిపాదనలు తెచ్చారు. శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా 200 డేకేర్ కేన్సర్‌కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా ఆసుపత్రుల్లోనే ఈడేకేర్ కేన్సర్ కేంద్రాలు పనిచేస్తాయి. ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిననిర్మలా సీతారామన్ కేన్సర్‌రోగుల కోసం కొన్ని ఉపశమనాలు ప్రకటించారు. కేన్సర్‌తోపాటు అత్యంత అరుదైన వ్యాధులు, ఇతర మొండి వ్యాధుల నియంత్రణకోసం ఉద్దీపనలు కూడా ఇచ్చారు. మొత్తం 36 జీవాధార మందులపై సుంకాలను రద్దుచేసారు. ఇతర కొన్ని కీలకమందులపై ఐదుశాతానికి సుంకాలను తగ్గించారు. అలాగే 13 రోగి సహాయక పథకాలుకూడా ప్రకటించారు. వీటిన్ని సుంకాలనుంచి మినహాయించారు. పార్మాకంపెనీలు కూడా వీటిని ఉచితంగా పంపిణీచేస్తాయని అన్నారు. ఈ 200 డేకేర్‌కేన్సర్ కేంద్రాల ఏర్పాటువల్ల అందుబాటులోకి కేన్సర్‌వైద్యం వచ్చినట్లవుతుందని, గ్రామీణప్రాంతాల కేన్సర్‌రోగులకు ఈ కేంద్రాలు ఎంతో మేలుచేస్తాయని కేంద్రం చెపుతోంది. ప్రత్యేకించి కేన్సర్ చికిత్స ఆసుపత్రులకు తోడుగా జిల్లా ఆసుపత్రుల్లో ఈ కేన్సర్ చికిత్సకేంద్రాలు ఏర్పాటువల్ల మెట్రోపాలిటన్ ఆసుపత్రులపై భారం కూడా తగ్గించగలిగినవారం అవుతామని ఆర్థికమంత్రి తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ప్రసంగం గంటా 14 నిమిషాలు

## ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ రికార్డులిలా..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశ ఆర్థిక ప్రగతిలో ఎంతో కీలకమైన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మాలా సీతారామన్ క్రమంటా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే నరేంద్ర మోడీ హయాంలో వరుసగా అత్యధిక బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు.

**2 గంటల 42 నిమిషాలు..**

ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాలపాటు ఆమె ప్రసంగించారు. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపట్టిన బడ్జెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# కొత్తపన్ను శ్లాబ్‌తో కోటి మందికి ఊరట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు భారీ ఊరటనిస్తూ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ భారీప్రకటన చేసారు. కొత్తపన్ను విధానంలో రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్ను చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటిమందికిపైగా ప్రజలకు పన్ను భారంనుంచి ఊరట లభించిందని తెలిపారు. శనివారం బడ్జెట్‌ప్రసంగం తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో ఆదాయపన్ను శ్లాబుల సవరణలతోప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకూ రూ.30 వేలు పన్నుకట్టేవారని ఇకపై ఏమీ కట్టనవసరం లేదని అలాగే మిగిలిన శ్లాబ్‌ల్లో ఉన్నవారికి కూడా ఊరటనిచ్చామన్నారు. రూ.12 లక్షలవరకూ ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటిమందికిపైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ తెలిపారు. ఆర్థికవ్యవస్థలోని ప్రతి అంశాన్ని స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించామని ఖర్చుచేసే ప్రతిరూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించామన్నారు. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నామని విత్తనం నుంచి మార్కెట్‌వరకూ అన్నిరకాల మార్పులకు శ్రీకారంచుట్టామన్నారు. పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతిస్తున్నామని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులద్వారా రుణసదుపాయాన్ని మరింత మెరుగుపరిచామన్నారు. ఈ బడ్జెట్‌లో విద్యుత్ తయారీ పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుత్ ఉత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చామని అన్నారు. అవసరమైన మూలధన వ్యయం కూడా కేటాయింపులుచేసామని ఆర్థికమంత్రి వివరించారు.

## తాగునీరు, పారిశుద్ధ్యం కోసం

# రూ.74,226 కోట్లు

## జల్‌జీవన్ మిషన్‌కు అధిక శాతం నిధులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** తాగునీరు, పారిశుద్ధం కోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.74,226 కోట్లు కేటాయిపులు చేశారు. గ్రామీణ గృహాలకు తాగు నీటి కనెక్షన్లు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్న జల్ జీవన్ మిషన్‌కు(జెజెఎం) ఇందులో ఎక్కువ నిధులు కేటాయించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనా రూ.29,916 కోట్ల కన్నా గణనీయంగా నిధులు పెరిగాయి. అయితే 2024-25 బడ్జెట్‌లో ఈ శాఖకు మొదట కేటాయించిన రూ.77,390.68 కోట్ల కంటే ఈ నిధులు తక్కువే. కాగా, 15 కోట్ల గ్రామీణ ఇళ్లకు నల్లాలు, నీటి కనెక్షన్లు అందించే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన ప్రధాన కార్యక్రమమైన జల్ జీవన్ మిషన్‌కు అత్యధికంగా రూ.67,000 కోట్లు కేటాయించారు. 2024-25లో సవరించిన అంచనాలు రూ.22,694 కోట్లుగా ఉండగా ప్రస్తుతం ఇది గణనీయంగా పెరిగింది. ఈ మిషన్‌ను 2028 వరకు పొడిగించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మరోవైపు జేజేఎం కింద సమాచారం, విద్య, కమ్యూనికేషన్ల కోసం రూ.80 కోట్లు, మిషన్ నిర్వహణకు రూ.13.50 కోట్లు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వాటర్ అండ్ శానిటేషన్‌కు రూ. 89.53 కోట్లు కేటాయించారు. కాగా, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖకు ఈ బడ్జెట్‌లో రూ. 25,276.83 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల నుంచి రూ.21,640.88 కోట్లు పెరిగింది. నమామి గంగే మిషన్-2 కింద నదిని శుభ్రపరచడం, పునరుజ్జీవింప చేయడం కోసం రూ.3,400 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.3,000 కోట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్ర ప్రదేశ్‌లో తాగునీరు, నీటి పారుదల సౌక ర్యాలకు లక్ష్యంగా పెట్టుకున్న పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించారు. ఇతర కీలక ప్రాజె క్టులలో భూగర్భ జల నిర్వహణ పథకమైన అటల్ భుజల్ యోజనకు రూ.1,780 కోట్లు, భూగర్భ జల నియంత్రణకు రూ.509 కోట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. కాగా, గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) పరిస్థితిని కొనసాగింపు, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల అమలుకు లక్ష్యంగా పెట్టుకున్న స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)కు గత సంవత్సరం మాదిరిగానే రూ. 7,192 కోట్లు కేటాయింపులు చేశారు. అత్యంత దుర్బల గిరిజన వర్గాలకు నీరు, పారిశుద్ధ్య సౌకర్యాల పథకం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కోసం రూ. 341.70 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు.




# విద్యా రంగంలో ఎఐ.. కొత్త ఐఐటిల విస్తరణ

## కేంద్ర బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్ల కేటాయింపు





**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులను కేటాయిస్తూ.. విద్యారంగంలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగిం చనున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో సాంకేతిక, విద్యా రంగాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలలో ఏఐ కోసం రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 1,28,650 కోట్లను కేటాయించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఏఐలో మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈవో) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం.. విద్యా రంగంలో దాని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యంగా కేంద్ర మంత్రి ప్రకటించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషనల్ సెక్టార్‌లో ఏఐ ఆధారిత ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వనున్నారు. ఈ ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అధునాతన పరిశోధన, ఏఐ ఎనేబుల్డ్ లెర్నింగ్ టూల్స్, పరిశ్రమ విద్యా సహకారంపై దృష్టి సారించి విద్యార్థులను నైపుణ్యాలతో అభివృద్ధి చెందేలా చేస్తామని ప్రకటించారు. ఆటోమేటెడ్ అసెస్‌మెంట్‌లు, ఏఐ ఆధారిత ట్యుటోరియల్ సిస్టమ్‌లతో సహా విద్యాపరమైన అనువర్తనాల కోసం ఏఐ నమూనాలను అభివృద్ధి చేయడానికి ఈ కేంద్రాలు ప్రముఖ విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ సంస్థలతో భాగస్వామ్యం అవుతాయన్నారు. సీవోఈతో పాటు 2014 తర్వాత స్థాపించబడిన ఐదు ఐఐటీల్లో మౌలిక సదుపాయాల విస్తరణను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 6,500 మంది విద్యార్థులకు అదనపు విద్య, హాస్టల్ సౌకర్యాలను కల్పిస్తుందని, తద్వారా భారతదేశ ఇంజనీరింగ్, సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. వీటి ద్వారా ఐఐటీ భిలాయ్, ఐఐటీ ధార్వాడ్, ఐఐటీ గోవా, ఐఐటీ జమ్మూ, ఐఐటీ తిరుపతిలు ప్రయోజనం పొంద నున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని సెకెండరీ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు.

# ఐదేళ్లలో అదనంగా 75 వేల వైద్యవిద్య సీట్లు

## బడ్జెట్‌లో కేంద్ర మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** వ్యవసాయ రంగంతోపాటు విద్యావైద్యఆరోగ్యరంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చిన కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వైద్యసీట్ల పెంపును కూడా ప్రస్తావించారు. ప్రభుత్వం గడచిన దశాబ్దకాలంలో 1.1 లక్షల అండర్ గ్రాడ్యు యేట్ వైద్యవిద్యాసీట్లనుపెంచిందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. వచ్చే ఏడాది మరో పదివేల సీట్లను కేటాయిస్తున్నామని, వైద్య కళాశాలలు, బోధనా సుపత్రుల్లో ఈ సీట్ల కేటాయింపులుం టాయని ఆర్థికమంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో అదనంగా 75 వేల వైద్య విద్యసీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ ప్రకటించారు. వీటితోపాటే వైద్యపర్యాటకాన్ని కూడా పెంపొందించనున్నట్లు తెలిపారు. ఇందు కోసం ప్రైవేటురంగంతో భాగస్వామ్యం అయి వీసా నిబంధనల్లో కూడా సడలింపులు ఇస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న రోగులు భారత్ లో వైద్య చికిత్సలు పొందేవిధంగా ఆరోగ్య పర్యాటక రంగం వృద్ధికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. గడచిన పదేళ్లలో 23 ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య 100 శాతానికి పైగా పెరిగిందన్నారు. కొత్తగా ఐదు ఐఐటిలను ఏర్పాటు చేస్తున్నామని దీనివల్లమరో 6500 మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందని అన్నా రు. ఐఐటీల్లో అదనపు వసతులనున సమ కూరు స్తున్నామని విద్యారంగంలో కృత్రిమ మేధను వినియోగిస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.






# రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు

## చరిత్రాత్మక నిర్ణయం: కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



**విజయవాడ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త ప్రతినిధి:** బడ్జెట్ లో రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం చరిత్రాత్మకమని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ తరహా నిర్ణయం గతంలో ఎప్పుడూ తీసుకోలేదని చెప్పారు. దీంతో మధ్యతరగతికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ నిర్ణయం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హర్షించాల్సిన విషయమన్నారు. బడ్జెట్‌పై ఏపీకి చెందిన కూటమి ఎంపీల నిర్వహించిన మీడియా సమావేశంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ గురజాడ అప్పారావు మాటలను గుర్తుచేస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించడం తెలుగువారందరికీ గర్వకారణమని రామ్మోహన్‌నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు దఫాలుగా కేంద్రంతో సీఎం చంద్రబాబు సంప్రదింపులు జరిపారన్నారు. జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టే పనుల గడువు ముగుస్తున్నందున వాటిని పొడిగించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారని, బడ్జెట్‌లో ఈ మేరకు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ పనులను 2028 వరకు పొడిగించారన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరు అందించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. గత ప్రభుత్వం రూ.15 వేల కోట్ల జల్‌జీవన్ మిషన్ నిదులను వినియోగించు కోలేదని రామ్మోహన్ విమర్శించారు. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారని దీని ద్వారా ఏపీకి ప్రయోజనాలు దక్కనున్నాయని తెలిపారు. ఉడాన్ పథకాన్ని మరో 10 ఏళ్ల పొడిగించడంపై నిర్మాలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరలు పాల్గొన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ఇది అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంను ఆమోదిస్తూ బడ్జెట్‌లో ప్రస్తావన ఉందని తెలిపారు. సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఏపీకి ఇస్తామని బడ్జెట్ స్పష్టం చేసిందని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు.

# రాష్ట్రంలో అందరికీ పని, ఆదాయం కల్పించడం ప్రభుత్వ లక్ష్యం: సిఎం చంద్రబాబు

- రాష్ట్రానికి ఇంధనరంగంలో భారీగా పెట్టుబడులు
- రూ.2లక్షల కోట్లకుపైగా పారిశ్రామిక సంస్థల ఒప్పందాలు



**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అందరికి పని,ఆదాయం కల్పించడం కీలక లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో పరిపుష్టం చేస్తున్నామన్నారు. ఒక కచ్చితమైన విజన్‌తో తాము తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తోంది. పారిశ్రామికరంగంలో భారీగా పెట్టుబడులకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే రూ. 2లక్ష కోట్లుకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. "ఎక్స్' వేదికగా ఆయన రాష్ట్రంలో నూతన పరిశ్రమలు, తద్వారా ఉపాధి అవకాశాల కల్పన, సంపద సృష్టిపై తదితరంశాలపై పలు వివరాలు వెల్లడించారు. హైటెక్ సిటీ తరహాలోనే అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం నిర్మించేందుకు కార్యచరణ చేపట్టినట్లు సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమవుతు న్నాయన్నారు. నేటి యువత భవిష్యత్ డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి టెక్నాలజీపైనే ఆధారపడి ఉంటుందని చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించామని, ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో ఉత్పన్నమయ్యే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ఉండాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు ఐటీ సంస్థలు, ఐటీ డెవలపర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహంపైనా సీఎం చర్చించారు. 2029 కల్లా రాష్ట్రంలో 5 లక్షల వర్క్ స్టేషన్లు, 2034 కల్లా 10 లక్షల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కోవర్కింగ్ స్పేస్‌లు, కార్యాలయ సముదాయాల నిర్మాణానికి అవసరమైన భూములు సబ్సిడీపై లీజుకి ఇవ్వడం, సింగిల్ విండో విధానంలో మోలిక వసతుల కల్పనకు అనుమతులు ఇవ్వడం, ఐటీ సంస్థలకు ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ కింద తీసుకురావడం వంటి అంశాలపై అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేసామన్నారు. స్టార్టప్ పాలసీలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానంగా 5 జోనల్ ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుపై సీఎం వివరించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర, గోదావరి, ఉత్తరాంధ్ర ఇలా 5ప్రాంతాల్లో జోనల్ హబ్‌లకు కేంద్రంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన క్లీన్ ఎనర్జీ పాలసీతో పలు సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి వస్తున్నట్లు సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కొత్తగా ఐదు సంస్థలు రూ. 83 వేల కోట్ల పెట్టుబడితో వివిధ ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నాయి.

దీంతో కేవలం క్లీన్ ఎనర్జీ రంగంలోనే రెండున్నల లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ఏఎం గ్రీన్ అమ్మోనియా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడలో 592 ఎకరాల్లో 1 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థంతో గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత అమ్మోనియా మాన్యుఫాక్చరింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తోంది.

# జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి ఎస్.పల్లవికి సిఎం అభినందన



**విజయవాడ. ఫిబ్రవరి1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఉత్తరా ఖండ్ వేదికగా జరుగుతున్న 38వ జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారిణి ఎస్. పల్లవి అత్యు త్తమ ప్రతిభకనబరచడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా అభినందనలు తెలిపారు. విజయనగరానికి చెందిన ఎస్.పల్లవి వెయిట్ లిఫ్టింగ్ 71కేజీల మహిళా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆమెకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందన్నారు. మరిన్ని పురస్కారాలు సాధించడానికి సహకరిస్తోందన్నారు. ఇక పల్లవి ప్రతిభ పట్లశాప్ ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. విజయనగరానికి చెందిన ఎస్.పల్లవి వెయిట్ లిఫ్టింగ్ 71కేజీల మహిళా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి పల్లవిని ఫోన్ ద్వారా శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారిణి పల్లవి విజయం రాష్ట్రప్రజలందరూ గర్వించదగ్గ విషయమన్నారు.

# ఎఎస్ఒలుగా డిజిటల్ అసిస్టెంట్లు

**విజయవాడ,.ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లను ఖాళీగా ఉన్న మండలాల్లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసరు (ఎఎస్ఒ)గా ప్రభుత్వం నియమించనుంది. ఇందుకు సంబంధించిన జిఓ ఆర్‌టి నెంబరు 20ను ప్లానింగ్ డిపార్టుమెంట్ విడుదల చేసింది. స్వర్ణాంధ్ర2047 విజన్ అమలు చేసే కార్యక్రమంలో భాగంగా విద్యార్హతతో పాటు అర్హత ఉన్న 277 మంది డిజిటల్ అసిస్టెంట్లకు ఎఎస్ఒగా ప్రమోషన్ దక్కనుంది. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలంటూ ప్రభుత్వం పేర్కొంది.

# భక్తులందరు మెచ్చేరీతిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- 400 సిసి కెమెరాలు ఏర్పాటు
- 13రోజుల పాటు భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం
- దేవాదాయ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనంరామనారాయణరెడ్డి,రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ తదితరులు

**తొట్టంబేడు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు సమర్ధవంతంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా 13రోజుల పాటు నిర్వహించుటకు జిల్లాలోని రెవెన్యూ, పోలీసు అధికారులతో సమీక్షించామని మంత్రులు తెలిపారు. భక్తులందరు మెచ్చేరీతిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రముఖ శైవక్షేత్రమైన వాయులింగక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తిలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనంరామనాయారాణరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి, రాష్ట్రరెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్, ఎస్పి హర్షవర్ధన్‌రాజు, ఆర్డీవోభాను ప్రకాష్‌రెడ్డిలు విచ్చేశారు. వీరితో పాటు ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డిలు విచ్చేయగా వీరికి ఆలయ అర్చకులు దక్షిణగోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ముందుగా అన్నిశాఖల అధికారులతో చర్చించిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో సమీక్షలు చేయమని శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆదేశించారన్నారు. అన్ని ఆలయాల్లో పరిశీలనలు, సమీక్షలు నిర్వహించిన అనంతరం సిఎంకు నివేదిక ఇస్తామన్నారు. అధ్యాత్మికత ఉట్టిపడేలా ఈఏడాది శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రతి ఏడాది రూ. 5కోట్లు బడ్జెట్ ఇస్తారని దీంతోపాటు మరో రూ. 2కోట్లు కలిపి మొత్తం ఈఏడాది రూ. 7కోట్లుతో ఉత్సవాలు చేపడుతున్నామన్నారు. 13రోజుల పాటు విచ్చేసి స్వామిఅమ్మవార్లను దర్శించుకునే భక్తులకు లడ్డు ప్రసాదం దేవదాయశాఖ ద్వారా ఉచితంగా అందిస్తామన్నారు. శ్రీకాళహస్తి ఆలయంలో అన్ని క్యూలైన్లు భక్తులు విచ్చేసే క్యూలైన్లు, బయటకు వెళ్ళే మార్గాలను పరిశీలించామన్నారు. స్థానిక ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలనునిర్వహిస్తామన్నారు. అమ్మవారిని దర్శించుకున్న మహిళా భక్తులకు అమ్మవారి జాకెట్టు, పసుపు, కుంకుమ, ప్రసాదాలు అందించేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అభివృద్ధి పనులకు డోకా లేదని నిధుల కొరత లేదని తేల్చి చెప్పారు. ప్రతి భక్తుడు రూ.50 నుంచి రూ.500వరకు టిక్కెట్టు తీసుకుని దర్శనానికి వెళ్ళవచ్చన్నారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు క్యూలైన్లో వేచి ఉన్న వారికి మినరల్ వాటర్‌బాటిళ్ళు, చిన్నారులకు పాలు, వృద్దులకు మజ్జిగ పంపిణీచేయాలని ఆదేశించామన్నారు. పట్టణంలో 13రోజుల పాటు 400 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని వచ్చిన ప్రతి భక్తుడు తిరిగి వెళ్ళేవరకు సిసి కెమెరాల నిఘా ఉంటుం దన్నారు. 14సంవత్సరాల లోపు చిన్నారులకు జిపిఎస్ వాచీని ఏర్పాటు చేస్తామని తప్పి పోయిన వారిని దీంతో గుర్తించవచ్చున్నారు. 27వ తేదీన మహాదర్శనంతో స్థానికులందరికీ ఉచిత దర్శన విధానం కల్పించనున్నామన్నారు.

# తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ షురూ!

## - తిరుమలేశుని దర్శించుకున్న విశ్రాంత జడ్జి సత్యనారాయణమూర్తి



**తిరుపతి,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు జనవరి 8వతేదీ రమ్మని పిలిచి సరైన సౌకర్యాలు, భద్రత కల్పించలేకపోవడంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణంగా మారింది. అంతా సవ్యంగానే ఉందని, భక్తుల రద్దీ నియంత్రణలో ఏమాత్రం నిర్లక్ష్యంవుండదనే టిటిడి అధికారులు, పోలీసుఅధికారుల అతివిశ్వాసంతోనే జనవరి 8వతేదీ రాత్రి తిరుపతిలో ఆరుగురు భక్తుల ప్రాణాలు తీయడం విషాదంగా జరిగిపోయింది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో సమగ్రవిచారణకు రాష్ట్రప్రభుత్వం నియమించిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. విచారణకు ముందు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడ నుండి ఆయన తిరుపతికి వెళ్ళారు. శనివారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లుపై సంబంధిత పోలీసు,రెవెన్యూ, టిటిడి అధికారుల నుండి సమాచారం రాబట్టేందుకు సమీక్షించారనే తెలుస్తోంది. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, ఇందిరామైదానంకు సమీపంలో రోడ్డుపైనే, శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంగణంలోపల, విష్ణునివాసంలోపల, సత్యనారాయణపురం ప్రాంతాల్లో ఇలా భక్తులను నిరీక్షింపజేశారు. భక్తులందరికీ తగిన ఆహారం, తాగునీరు, టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోయింది. మధ్యాహ్నం నుండి రాత్రివరకు టోకెన్లు జారీచేసే దాదాపు అన్ని కేంద్రాల్లో కనీసం సౌకర్యాలు లేకపోయాయి. దీంతో భక్తులు బైరాగిపట్టెడ, ఇందిరామైదానం, విష్ణునివాసం, శ్రీనివాసంల లోని క్యూలైన్ల నుండి చాలావరకు ఉన్నచోటు నుండి కదలలేకపోయారు. ఉన్నపళంగా 8వతేదీ రాత్రి 9గంటల ప్రాంతంలో టోకెన్లు జారీకి ఆదేశాలిచ్చారు. అయితే ఎక్కడికక్కడ పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా లేకున్నా ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగిందనేది సమాచారం. అక్కడ ఓ డిఎస్పీ చేసిన నిర్వాకంతో దారుణం జరిగిందనేది జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ నివేదిక. ఆ రోజు పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది క్యూలైన్లను నియంత్రించలేకపోవడం, దూసుకువచ్చిన వారిని క్రమబద్దీకరించలేదని బాధితులు ఆరోపించారు. ఏకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ శ్యామలరావుపై సిఎం చంద్రబాబు కూడా ఆగ్రహం వెలిబుచ్చిన విషయం విదితమే. ఈ ఘటనలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడింది. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఇప్పుడు న్యాయవిచారణకు నియమితులైన జస్టిస్ సత్యనారాయణమూర్తి టిటిడి ఇఒ, జెఇఒ,జిల్లా కలెక్టర్‌ను విచారణ చేసి ఆ తరువాత ప్రత్యక్షసాక్షులు, బాధితులనుండి కూడా సమాచారం రాబట్టనున్నారనేది తెలుస్తోంది. ఎంతమందికి నోటీసులు ఇవ్వనున్నారు, ఎవరెవరిని విచారణకు పిలవనున్నారనేది ఇప్పుడు పోలీసు వర్గాల్లోనేగాక టిటిడిలోకూడా గుబులురేకెత్తిస్తోంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్



**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరికి కనీస బాధ్యతని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రధానంగా చిత్తడి నేలలు పరిరక్షించుకోవాలన్నారు. ప్రకృతిలో అత్యంత విలువైన పర్యావరణ వ్యవస్థలలో చిత్తడి నేలలు శనివారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ తన కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేసారు. ఇదే అంశాన్ని "ఎక్స్'వేదికలో పేర్కొన్నారు. పర్యావరణంలో చిత్తడి భూముల ప్రాధాన్యాన్ని అందరం గుర్తించాలి. ఇవి సహజ నీటి శుద్ధి కేంద్రాలు... కార్బన్ నిల్వ కేంద్రాలు, వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే అసాధారణమైన ప్రదేశాలు. ఈ భూములు భూకంప ఉధృతిని తగ్గించడంలో, వాతావరణ మార్పులను నియంత్రించడంలో, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25,000 పైగా చిత్తడి నేలలు ఉన్నాయి. వీటిలో ప్రముఖమైనది కొల్లేరు సరస్సు. ఇది రామ్‌సర్ సైట్‌గా గుర్తింపు పొందిన భారతదేశంలోని అతి పెద్ద తీపినీటి సరస్సులలో ఒకటి. అలాగే, దేశంలో రెండవ అతి పెద్ద ఉప్పు నీటి సరస్సైన పులికాట్ సరస్సు, సముద్ర జీవజాలానికి కీలకమైన ఉప్పుటేరు వాతావరణ వ్యవస్థ కూడా ఉన్నాయి. ఈ భూములు పక్షుల సంరక్షణకు, మత్స్య సంపదకు మాత్రమే కాదు... వ్యవసాయానికి ఉపయోగపడుతూ వేలాది మంది ప్రజలకు జీవనాధారం అందిస్తున్నాయి. ఈ విలువైన వనరులను రక్షించడానికి మన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణలను నివారించేందుకు, భౌగోళిక పరిమితులను ఖచ్చితంగా నిర్ధారించేందుకు కృషి జరుగుతోంది. అయితే, పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు... మన అందరి బాధ్యత. మనం దానిని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. స్వప్రయోజనాలను తగ్గించుకోవడం ద్వారా మాత్రమే ప్రకృతిని కాపాడగలం. ప్రతి చిన్న ప్రయత్నం సమష్టిగా మొదలైతే పెద్ద మార్పుకు దారి తీస్తుంది. అవగాహన, ప్రామాణికమైన పద్ధతులు, ప్రకృతిపట్ల గౌరవం కలిగినప్పుడు మాత్రమే ఈ విలువైన పర్యావరణ వ్యవస్థలను రాబోయే తరాలకు అందించగలం. మన భవిష్యత్తు కోసం మనం ఈ రోజు నుంచే కార్యాచరణ ప్రారంభిద్దామని పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు.

# 1400 ఆలయాలకు త్వరలో పాలకమండళ్లు

## దేవాదాయ మంత్రి ఆనం నారాయణరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్రంలోని సుమారు 1400 ఆలయాలకు త్వరలోనే పాలకమండళ్ళను నియమించనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం తరువాత మంత్రి ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాలకు పాలకమండళ్ళను నియమించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అయినా పాలకమండళ్ళు వేయకపోవటం పట్ల కార్యకర్తల్లో ఉన్న నిరుత్సాహాన్ని మంత్రి దృష్టికి తెచ్చినపుడు ఆయన ఇలా వివరించారు. గతంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానేఅప్పటి వరకు ఉన్న పాలకమండళ్ళను రద్దు చేసి అధికారాలను లాక్కున్నారని అయితే తెలుగుదేశం ప్రభుత్వం నాయకుడు అలా చేయలేదన్నారు. గతంలో నియమించిన పాలకమండళ్ళకు డిసెంబర్ చివరి వరకు కాలపరిమితి ఉండగా ఆ కాల పరిమితి వరకు తాము వాటి జోలికి పోలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వానికి ఒక బ్రాండ్ ఉందన్నారు. జివో తెచ్చామన్నారు. గవర్నర్ ఆమోదం పొందిందన్నారు. కాబట్టి ఆలయాలకు పాలకమండళ్ళను నియమించే సందర్భంగా కూటమికి చెందిన అందరు ఉంటారని మంత్రి వివరించారు. తొసులాట తొక్కిసలాట అంత జనం ఉండరు: ఇటీవల చోటు చేసుకున్న తిరుపతిలోని వైకుంఠ ఏకాదశి, సంఘటన, అలాగే మహాకుంభమేళలో చోటు చేసుకున్న దుర్ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని వివరణ కోరగా రాష్ట్ర వ్యాప్తంగా పేరెన్నిక గన్న ఆలయాలున్నాయి. ఒకే చోట అంతమంది గుమిగూడే అవకాశం ఉంది. అయితే జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమకు దిశ దెశ నిర్దేశం చేసారన్నారు. రాష్ట్రంలోని శ్రీశైలం,కోటప్పకొండ,

శ్రీకాళహస్తి, గుడిమల్లం,ద్రాక్షారామంలు ఉన్నాయని అక్కడక్కడే జనం సర్దుకుంటారని మంత్రి వివరిం చారు. అయినా ముఖ్యమంత్రి ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచిం చారన్నారు. హోంశాఖ మంత్రి రావాల్సి ఉండగా అత్యసర పనుల మీద హాజరు కాలేక పోయారని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

# రాష్ట్రంలో 7500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు

## - జిఒ 117 ను రద్దు చేసి నూతన విధానం అమలు!

**విజయవాడ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 7500 ఆదర్శ ప్రాథమిక స్కూళ్ళను ఏర్పాటు చేయాలని ఏపీ పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 1-5 తరగతులు ఉండే ఈ పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయించనుంది. కనీసం 60 మంది ఉండాలనే నిబంధన పెట్టినా 50 మంది ఉన్నప్పటికీ ఆదర్శ బడులుగా గుర్తించాలని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయంలో ప్రాథమికబడుల నుంచి 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించారు. వీటిని వెనక్కి తీసుకొచ్చి తల్లిదండ్రులు కమిటీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభిప్రాయాల మేరకు ప్రాథమిక బడుల్లో విలీనం చేస్తారు గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117 ను రద్దు చేసి, కొత్త విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకురాబోతోంది.. పాఠశాలల మధ్య దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రాథమిక బడులను కొనసాగిస్తారు. ఇక్కడ 1-5 తరగతులు ఉంటాయి, కానీ వీటిల్లో విద్యార్థుల ఆధారంగా టీచర్లను ఇస్తారు. జీఓ-117 రద్దుతర్వాత తీసుకురాబోయే సంస్కరణలపై ప్రాథమికంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదనలు సిద్దం చేశారు. మున్సిపాలిటీల్లో వార్డు యూనిట్‌గా తీసుకొని ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం జరుగుతుందన్నారు.

# తెలంగాణపై బిజెపి వివక్షకు నిదర్శనం బడ్జెట్

## తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా?

## టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** తెలంగాణపై బిజెపి వివక్షకు నిదర్శనం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు 'దేశమంటే మట్టి కాదోయ్, దేశ మంటే మనుషులోయ్' కవితను ఉఠంకిం చా రనీ అంతగొప్ప ఆలోచనతో ఏకీభవించిన ఆమె తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారని అనుకున్నారా? అని నిలదీశారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు ఆమెకు టీపీసీసీ తరపున శుభాకాంక్షలు అని అన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని నిందించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీరని అన్యాయం చేశారని ఆవేదన చెందారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీహార్ విషయంలో ఎన్నికల బడ్జెట్ లాగా ఉంది. ఎన్నికల కోసమే బీహార్‌కు నజరణాలు ఇచ్చా రని ఆరోపించారు. బీజేపీ రాజకీయకోణంలో చూస్తూ తెలంగాణను ఆర్థికంగా దెబ్బ తీయా లని చూస్తుందని ఆరోపించారు. 50.65 లక్షలకోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలం గాణకు ఒక్క పైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదని దుయ్యబట్టారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్ ను ఉపయోగించుకుంటుంది. దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బడ్జెట్‌లో అందరికి సమానంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసారని గతంను నెమరేసుకున్నారు. రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాల మూరు రంగారెడ్డి నీటిపారుదల ప్రాజెక్టు జాతీ య హోదా, ఐ.టి.ఐ.ఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టుల కోసం నిధుల కేటాయించక పోవడం దుర దృష్టం అని అన్నారు. రాష్ట్రం నుంచి 40 వేల కోట్ల జిఎస్టీ రూపాయలు కేంద్రానికి వెళ్తున్నా యన్నారు.

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్


## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని, పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఒక వరం అన్నారు.

ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదని అన్నారు.

2-2pg10.qxd:2-2pg10.qxd 01/01/01 9:16 AM Page 1







## థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..

# ముగిసిన భారత్ పోరు

**ఢిల్లీ:** థాయ్ లాండ్ మాస్టర్స్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. పురుషుల, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్ మూడు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులు ఓటమి పాలయ్యారు. పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్, మహిళల సింగిల్స్‌లో రక్షిత శ్రీ క్వార్టర్ ఫైనల్లోను, పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాయిప్రతీక్-పృథ్వీ కృష్ణమూర్తి ఓడిపోయారు. బ్యాంకాక్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో శ్రీకాంత్ 17-21, 16-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో పరాజయం పాలవగా, శంకర్ ముత్తుస్వామి 21-19, 18-21, 13-21తో చైనాకే చెందిన జు జువాన్ చెన్ చేతిలో ఓటమి చెందాడు. ఇక మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ 21-19, 14-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ధ మోన్ వన్ నితిత్ క్రాయ్ చేతిలో పరాజయం పాలయింది. కాగా పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్‌కే చెందిన సాయి ప్రతీక్-పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ జోడీ 19-21, 18-21తో ఇండోనేషియాకు చెందిన డేనియల్ మార్టిన్-షోహిబుల్ ఫిక్రీ ద్వయం చేతిలో ఓడిపోయింది.



## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# యూకీ బాంబ్రీ ఓటమి

**ఢిల్లీ:** మోంట్ పెలియర్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారుడు యూకీబాంబ్రీ- క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ ద్వయానికి నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ యూకీ బాంబ్రీ-ఇవాన్ డోడిగ్ ద్వయం 4-6, 5-7తో ఫ్రాన్స్‌కు చెందిన మాన్యుయెల్ గినార్డ్-గ్రెగోరి జాక్ జంట చేతిలో ఓటమి పాలైంది. పారిస్‌లో 92 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్ లో ఇండో-క్రొయేషియన్ జంట తమ సర్వీస్‌ను రెండు సార్లు చేజార్చుకుంది. యూకీ-డోడిగ్ జోడీకి 5,500 యూరోల (రూపాయల్లో..4 లక్షల 95 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## హాకీ ఇండియా లీగ్‌లో..

# ఫైనల్‌కు హైదరాబాద్ తూఫాన్స్, బెంగాల్ టైగర్స్

**ఢిల్లీ:** హాకీఇండియా లీగ్(హెచ్ఐఎల్)లో హైదరాబాద్ తూఫాన్స్, ప్రాచీరార్ బెంగాల్ టైగర్స్ జట్లు ఫైనల్‌కు దూసుకెళ్లాయి. రూర్కెలాలో జరిగిన సెమీ ఫైనల్ పోటీల్లో హైదరాబాద్ తూఫాన్స్ 3-1 గోల్స్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై విజయం సాధిం చింది. అలాగే హోరా హోరీగా సాగిన హాకీ ఇండియా లీగ్ మరో పోరులో ప్రాచీ రార్ బెంగాల్ టైగర్స్ షూటౌట్లో తమిళనాడు డ్రాగన్స్‌పై గెలుపొందింది. హైదరా బాద్ జట్టు తరఫున అమన్‌దీప్ లక్రా (25వ



నిమిషంలో), జాకబ్ అండర్సన్ (35వ నిమిషంలో), నీలకంఠ శర్మ (43వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. ప్రత్యర్థి జట్టు సూర్మ హాకీ క్లబ్ తరఫున మ్యాచ్ చివరి నిమిషంలో జెరెమీ హెవార్డ్ (60వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టాడు. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం కనబర్చిన హైదరాబాద్ తూఫాన్స్ ప్రత్య ర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఇక మరోపక్క బెంగాల్ టైగర్స్, తమిళనాడు డ్రాగన్స్ మధ్య తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగిన మరో సెమీ ఫైనల్ పోటీలో నిర్ణీత సమయంలో ఇరు జట్లు 2-2 గోల్స్‌తో సమంగా నిలిచాయి. బెంగాల్ టైగర్స్ తరఫున ప్రదీప్ సింగ్ సంధు (30వ నిమిషంలో), స్యామ్ లేన్ (53వ నిముషంలో) చెరో గోల్ చేయగా, డ్రాగన్స్ తరఫున నాథన్ ఎప్రామ్స్ (18వ నిముషంలో), సెల్వం కార్తి (32వ నిముషంలో) ఒక్కో గోల్ కొట్టారు. దీంతో ఫలితం తేల్చేందుకు షూటౌట్ నిర్వహించగా, బెంగాల్ టైగర్స్ జట్టు సడెన్ డెత్‌లో 6-5 గోల్స్ తేడాతో తమిళనాడు డ్రాగన్స్‌పై గెలిచింది. ఇక ఈ నెల 2వ తేదీన జరగనున్న తుదిపోరులో టైటిల్ కోసం బెంగాల్ టైగర్స్‌తో, హైదరాబాద్ తూఫాన్స్ పోటీపడనుంది.






ఆట

# భారత్ కెప్టెన్‌కై అన్వేషణ

### ఈ యేడాది రోహిత్ గుడ్ బై

### రేస్‌లో యశస్వి, బుమ్రా, రిషబ్

### కసరత్తు చేస్తున్న క్రికెట్ బోర్డు

**ఢిల్లీ;** టీమిండియా కెప్టెన్ కోసం బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అన్వేషణ చేస్తోంది. ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై కసరత్తు జరుగుతోంది. ఆస్ట్రేలియా సిరీస్‌తోనే రోహిత్ శర్మ టెస్టు కెరీర్ కూడా ముగుస్తుందని జోరుగా ప్రచారం జరి గింది. కానీ భారతకెప్టెన్ అక్కడ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరి కొంత కాలం టెస్టుల్లో కొనసాగుతానని తేల్చాడు. కానీ టెస్టు కెరీర్‌ను రోహిత్ మరీ ఎక్కువ కాలంసాగదీసే అవకాశాలైతే కనిపించడం లేదు. 38వ పడికి చేరువ అవు తున్న రోహిత్ ఈ ఏడాది ఏదో ఒక సమయంలో టెస్టులకు గుడ్ బై చెప్పడం ఖా యంగా చర్చ జరుగుతోంది. దీంతో అతడి వారసుడు ఎవరవుతారన్న దానిపై పలు వురు ప్లేయర్లు పోటీలో ఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా, యశస్వీ జైస్వాల్, రిషబ్ పంత్ కెప్టెన్ రేసులో ఉన్నారు. యువ ఓపెనర్ యశస్విని కెప్టెన్ చేసే విషయంలో బీసీ సీఐ స్మిత్ ప్రయోగాన్ని అనుసరించనున్నట్లుగా కనిపిస్తోంది. రోహిత్ తర్వాత టెస్టు కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు నెల ముందు జస్ప్రీత్ బుమ్రా పేరే ప్రధానంగా వినిపిం చింది. అతను ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ అందుబాటులో లేని తొలి మ్యాచ్‌కు నాయకత్వం వహించి జట్టుకు ఘన విజయాన్నందించాడు. సారథిగా తనేంటో రుజువుచేసుకున్నాడు. అతను జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. కానీ బుమ్రాను కొన్నేళ్ల నుంచి ఫిట్నెస్ సమస్యలువెంటాడుతున్నాయి. మధ్యలో ఏడాదిన్నర పాటు జట్టుకు దూరమయ్యాడు. పునరాగమనం తర్వాత కూడా ఎక్కువ పని భారాన్ని తీసుకునే స్థితిలో లేడు. ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే స్థితిలో ఉన్నాడు. 31 ఏళ్ల వయసులో బుమ్రా ఈఫిట్నెస్‌తో కెరీర్‌ను ఎంతమేర పొడిగించుకోగలడనే అనుమానాలున్నాయి. దీంతో ఆస్ట్రేలియా సిరీస్‌పై జరిగిన సమీక్షలో బుమ్రానే కెప్టెన్ చేసే విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. మరి రోహిత్ వారసుడెవరు అనే ప్రశ్నకు కోచ్ గౌతమ్ గంభీర్ యశస్వి పేరును సూచించగా, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం రిషబ్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే రిషబ్ బ్యాటింగ్‌లో మరీ దూకుడుగా ఆడతాడు. బాధ్య తారాహిత్యంగా షాట్లు ఆడతాడనే విమర్శలున్నాయి. కెప్టెన్ అయ్యాక ఇలా ఆడితే కష్టం. అలా అని కెప్టెన్సీ కోసం శైలి మార్చుకున్నా ఇబ్బందే అనే భావనతో బిసిసిఐ ఉన్నట్లు వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 23 ఏళ్ల వయస్సున్న యశస్వి పేరు తెరమీదకు వచ్చింది. అతను ఇప్పటి దాకా 19 టెస్టులే ఆడాడు. ఇంత తక్కువ అనుభవంతో, చిన్న వయసులో టెస్టు జట్టుకు కెప్టెన్ కావడమేంటి అనే ప్రశ్న తలెత్తుతోంది. కానీ ఇలా తక్కువ వయసులో కెప్టెన్లు అయి గొప్పగా విజయవంతమైన ఆటగాళ్లతో బేరీసు వేస్తోంది. దక్షి ణాఫ్రికా దిగ్గజ ఆటగాడు గ్రేమ్ స్మిత్ 22 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. 16 టెస్టుల అనుభవం తోనే దక్షి ణాఫ్రికా అతణ్ని కెప్టెన్ చేసింది. 2000 నాటి మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంతో సఫారీ కెప్టెన్ హాన్సీ క్రానే చిక్కు కోవడంతో అతడి స్థానంలో స్మిత్ తెరపైకి వచ్చాడు. ఓపెనర్గా సత్తా చాటుకోవడంతో వయసు, అనుభవం చూడకుండా అతణ్ని సారథిని చేశారు. ఈ ప్రయోగం గొప్ప ఫలితాన్ని చ్చింది. స్మిత్ బ్యాటర్ ఇంకా ఎదిగాడు. జట్టునూ గొప్పగా నడిపించాడు. టెస్టులు, వన్డేల్లో దక్షి ణాఫ్రికాను బలమైన శక్తిగా తీర్చి దిద్దాడు. స్మిత్ ఏకంగా 109 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించి 53 మ్యాచ్లో విజయాలం దించాడు. చివరగా అతను నాయకత్వం వహించిన 12 విదేశీ సిరీస్‌లో దక్షి ణాఫ్రికా ఒక్కటీ ఓడిపోలేదు. వీటన్నింటీని బేరీజు వేసుకునే పనిలో బిసిసిఐ నిమగ్నమైంది.

## రంజీ ట్రోఫీలో.. కోహ్లి విఫలమైనా

# గెలిచిన ఢిల్లీ టీమ్

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ పునరాగమనంలో విరాట్ కోహ్లి ఘోరంగా విఫలమైనా, అతడి జట్టు ఢిల్లీ మాత్రం ఘన విజయం సాధించింది. రైల్వేస్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. 374 పరుగుల మేర మెరుగైన స్కోరు సాధించిన ఢిల్లీ శనివారం నాటి మూడో రోజు ఆటలో రైల్వేస్ కథను ముగించింది. కోహ్లి విఫలమైనప్పటికీ ఎలైట్ గ్రూప్ డిలో రైల్వేస్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో రైల్వేస్‌ను 241 పరుగులకు ఆలౌట్ చేసిన బదోని సేన, తమ మొదటి ఇన్నింగ్స్‌లో 374 రన్స్ స్కోరు చేసింది. టాపార్డర్‌లో ఓపెనర్లు అర్పిత్‌రాణా(10),సనత్ సంగ్వాన్(30), వన్డౌన్



బ్యాటర్ యశ్‌ధుల్(32) ఎక్కువ సేపు నిలవ లేకపోయారు. మరోవైపు కోహ్లి 6పరుగులకే అవుట్ కాగా, ఆయుశ్ బదోని కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 77 బంతుల్లోనే 99 పరుగులు చేసి సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఔటయ్యాడు. ఇక బదోనికి తోడుగా సుమిత్ మాథుర్ 86 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటర్ ప్రణవ్ రాజువన్షీ 39 రన్స్‌తో ఫర్వాలేదనిపించాడు.

**6 రన్స్‌తో నిరాశ పరచిన కోహ్లి**

రైల్వేస్ జట్టుతో 2రోజుల క్రితం మొదలైన మ్యాచ్ సందర్భంగా కోహ్లి ఢిల్లీ తరపున సొంత మైదానంలో అడుగుపెట్టాడు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఢిల్లీ తొలుతబౌలింగ్ ఎంచుకోవడంతో తొలిరోజుకోహ్లికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఇక శుక్రవారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా బ్యాట్‌తో అతడు మైదానంలో అడుగుపెట్టాడు. కరతాళ ధ్వనులు, కోహ్లి కోహ్లి అనే అభిమానుల నినాదాల మధ్య ఉదయమే అతడు క్రీజులోకి వచ్చాడు. అయితే కోహ్లి కేవలం 6 పరుగుల వద్దే హిమాన్షు క్లీన్‌బౌల్డ్ చేయడంతో అభిమానులకు నిరాశే ఎదురైంది.

# వాణిజ్యం

## రుణపరపతి రూ.10 కోట్లకు పెంపు

## స్టార్టప్‌లకు రూ.20 కోట్లు

# ఎంఎస్ఎంఇ రంగానికి ఇతోధిక సాయం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కేంద్ర బడ్జెట్‌లో ఊతం ఇచ్చారు. ఎంఎస్ఎంఇ రంగానికి అరక్షిత రుణాలను కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ సారి వారికి 10 కోట్ల వరకూ రుణపరపతిని కల్పించేందుకు నిర్ణయించింది. ఇప్పటివరకూ ఈ రంగానికి కేవలం ఐదు కోట్లకు మించకుండా రుణపరపతి అందించేవారు. ఇపుడు ఆరుణం పదికోట్లకు పెంచడం ద్వారా ఈ రంగంలో 7.5 కోట్ల మంది పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీ, ఉద్యోగ భద్రత కల్పించినట్లవుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇప్పటికే స్టార్టప్ లకు నిధులు ఎక్కువ కేటాయించిన వారికి బడ్జెట్‌లో మరింత ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఫండ్ ఆఫ్ ఫండ్స్ కింద ఎక్కువ మంది పనిచేసే కార్మికులున్న స్టార్టప్‌లకు ఎంఎస్ఎంఇలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించారు. అలాగే స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు ఆర్థికసాయం, రుణపరపతిని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చే రంగాల్లో ఎంఎస్ఎంఇ రంగం రెండో కీలక రంగమని అందువల్లనే ఈ సారి ఉత్పాదకతను పెంచడం ద్వారా ఈ రంగంలో స్వయం సమృద్ధికి మరింత ఊతం ఇస్తున్నట్లు




ఆర్థికమంత్రి ప్రకటించారు. ఎంఎస్ఎంఇ రంగం పరిధిలోకే వచ్చిన బొమ్మల తయారీ రంగానికి కూడా ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ రంగానికి ప్రత్యేక ఊతం ఇచ్చేందుకుగాను మరోకొత్త పథకం తీసుకు వస్తున్నట్లు తేలింది.

# కిసాన్ క్రెడిట్ కార్డులపై రూ.5 లక్షల వరకూ రుణం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ లో రైతులకు ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. అయితే పిఎం కిసాన్ ఆర్థికసాయం ఆరువేల నుంచి పదివేలకు పెంచుతారన్న ఆశలపై ఆర్థికమంత్రి నీళ్లు చల్లారు. బడ్జెట్ ప్రసంగంలో ఆప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. అయితే ఇపుడు రైతులకు అందిస్తున్న కిసాన్‌క్రెడిట్‌కార్డుల రుణ పరపతిని మాత్రం పెంచారు. ప్రస్తుతం మూడు లక్షల వరకూ ఇస్తున్న రుణపరపతిని కొత్త సంవత్సరం నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా సుమారు 7.7 కోట్ల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని అంచనా వేసారు. అలాగే వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకుగాను ప్రధానమంత్రి ధన్‌ధాన్య యోజన కార్యక్రమం ప్రకటించారు. గోదాములు, నీటిపారుదల, రుణకల్పన వంటి వాటితో సుమారు 1.7 కోట్లమంది గ్రామీణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆర్థికమంత్రి వివరించారు. ఇక పప్పుదినుసులకు కూడా ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చారు.





కంది, మినుములు, పెసర వంటి పప్పు ధాన్యాలను కేంద్రం నేరుగా కొనుగోలు చేస్తుందని, అధికో త్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పత్తిరైతులకు మేలుచేసేందుకుగాను దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తిమిషన్ ఏర్పాటు, యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి కొత్తఫ్యాక్టరీల ఏర్పాటు వంటివి ప్రకటించారు.

# స్వల్పపరిమితితో యుపిఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు

## రూ.30వేల పరిమితితో జారీకి ఆమోదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో సామాన్య మధ్య తరగతిని బ్యాంకింగ్ రంగానికి చేరువచేయడంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు విశేష కృషిజరిపింది. అందులో భాగంగానే జన్‌ధన్‌యోజన కింద జీరో బ్యాలెన్స్ ఖాతాలను ప్రోత్సహించింది. దేశవ్యాప్తంగాకోట్లాది ఖాతాలు ఏర్పాటయ్యాయి. ఇపుడు రుణపరపతిని సులభమార్గంలో అందుకునేందుకు వీలుగా 30 వేల పరిమితితో యుపిఐ లిక్ చేసిన క్రెడిట్‌కార్డులు అందిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇప్పటికే పలు ప్రైవేటు బ్యాంకులు 30 వేల పరిమితితో ఈజీ క్రెడిట్‌కార్డులు అందిస్తున్నాయి. కోటక్,యాక్సిస్, ఇండస్‌ఇండ్, హెచ్‌డిఎఫ్‌సి ఇలా అన్ని ప్రైవేటు బ్యాంకులు కూడా ఈ స్వల్పమొత్తాల పరిమితులతో క్రెడిట్‌కార్డులు అందిస్తున్నాయి. కస్టమర్ల క్రెడిట్‌స్కోరును పరిగణనలోనికి తీసుకుని తర్వాత వాటి పరిమితిని పెంచుకునే సౌలభ్యం ఏర్పాటుచేసారు. అదేవిధంగా ఇపుడు బీమా రంగంలో 100శాతం విదేశీపెట్టుబడులకు అనుమతులిస్తామని చెపుతోంది. ప్రస్తుతం 74శాతం వరకూ ఈ పరిమితిఉంది. ప్రీమియం సెగ్మెంట్ మొత్తం భారత్‌లోనేఉండాలన్న షరతుతో నూరు శాతం పెట్టుబడులకు కేంద్రం ఆమోదించనున్నట్లు ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో పొందు పరిచారు.



# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఫిబ్రవరి 1:** ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వాణిజ్య సిలిండర్ల ధరలు దాదాపు రూ.7 తగ్గాయి. తగ్గిన ధరలు 19 కిలోల వాణిజ్య సిలిండర్లపై మాత్రమే వర్తిస్తాయి. అయితే వంటింటి సిలిండర్ల ధరలలో ఎటువంటి మార్పు లేదు. గత నెలలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 6 నెలల్లో మొదటిసారిగా 19 కిలోల సిలిండర్ ధరను రూ.14.5 తగ్గించింది, దీంతో మెట్రో నగరాల్లో రూ.16కి తగ్గింది. కొత్త సంవత్సరం 2025 నుండి 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర వరుసగా రెండవ నెలలో కూడా తగ్గింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు 1 ఫిబ్రవరి 2025 నుండి 19 కిలోల సిలిండర్‌పై ఎల్‌పిజి ధరలను రూ.4 నుండి రూ.7 వరకు తగ్గిస్తూ ప్రకటించాయి. ప్రతి నెల 1వ తేదీన ఎల్‌పిజి సిలిండర్ల ధరలను సవరిస్తాయి. నివేదికల ప్రకారం, ఇండియన్ ఆయిల్ విడుదల చేసిన తాజా రేటు ప్రకారం, ఢిల్లీలో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర ఫిబ్రవరి 1 నుండి రూ.1797గా మారింది. అంతకు ముందు జనవరిలో దీని ధర రూ.1804. ఈసారి కూడా డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ల ధరలో ఎలాంటి తగ్గింపు లేదు. కానీ చివరిసారిగా ఆగస్టు 2024లో 14కేజీల ఎల్‌పిజి సిలిండర్‌లలో తగ్గింపు జరిగింది. ఢిల్లీలో 14 కిలోల ఎల్‌పిజి సిలిండర్ రూ.803. లక్నోలో ధర రూ.840.50 కాగా, కోల్‌కతాలో రూ.829, ముంబై రూ.802.50, చెన్నైలో రూ.818.50గా ఉన్నాయి. లిశిబి ధరలలో ఈ మార్పు ఫిబ్రవరి 1, 2025న బడ్జెట్ 2025 కంటే ముందే వచ్చింది. పెట్రోలియం ఉత్పత్తులపై సుంకంలో మార్పులను శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నుండి భావిస్తున్నారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన ఏవైనా సంస్కరణలను ఆర్థిక మంత్రి ప్రకటిస్తారా అనేది చూడాల్సి ఉంది.



# ఉమాంగ్ యాప్ ద్వారా పిఎఫ్ విత్‌డ్రా..

**ముంబై, ఫిబ్రవరి 1:** ఉద్యోగులకు మేలుచేసేలా కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూఏజ్ గవర్నెన్స్ (ఉమాంగ్) యాప్ పౌరులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వినియోగదారులు స్కాలర్‌షిప్ స్కీమ్‌ల గురించి సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు. అలాగే విస్తృత అవసరాల కోసం యాప్‌ని ఉపయోగించుకోవచ్చు. వీటిలో పెన్షన్లు, పాస్‌పోర్ట్‌లు, ఎల్‌పీజీ గ్యాస్, నివాస ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సేవలు పొందవచ్చు. అలాగే ఉద్యోగుల విషయానికి వస్తే వినియోగదారులు తమ ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతాల నుంచి డబ్బును సులభంగా విత్‌డ్రా చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. వినియోగదారులు ఎలాంటి పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండా తమ పీఎఫ్ ఖాతాల నుండి డబ్బును సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఉమంగ్ యాప్‌ను మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నేషనల్ ఇ గవర్నెన్స్ డివిజన్ సంయుక్తంగా నిర్వహిస్తుంది. వివిధ డిజిటల్ సేవలను యాక్సెస్ చేయడానికి వినియోగదారులకు ఏకీకృత ప్లాట్‌ఫారమ్‌ను అందించడానికి రూపొందించారు. 200 కంటే ఎక్కువ విభాగాల నుంచి 1,200కి పైగా సేవలను అందిస్తున్న ఉమంగ్ ముఖ్యమైన ప్రభుత్వ సేవలనుపొందడాన్ని సులభతరం చేస్తుంది. వినియోగదారులు పీఎఫ్ బ్యాలెన్స్‌లను తనిఖీ చేయడం, నిధుల బదిలీ, ఉపసంహరణలు చేయడం వంటి అనేక రకాల ఈపీఎఫ్ఓ సేవలను యాప్‌లోనే పొందవచ్చు. పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవడానికి అర్హతలు పీఎఫ్‌కు సంబంధించిన యూఏఎన్ కచ్చితంగా ఆధార్ నంబర్‌కు లింక్ అయ్యి ఉండాలి. అలాగే కేవైసీ వివరాలు (ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా) ఈపీఎఫ్ఓ పోర్టల్‌లో అప్‌డేట్ చేసి ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఉద్యోగం కోల్పోయినా, నిరుద్యోగులైనా, రిటైర్ అవుతున్నా, మెడికల్ ఎమర్జెన్సీని అనుభవిస్తున్నా, విద్యను అభ్యసించాలనుకున్నా లేదా ఇల్లు కొనాలనుకున్నా పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చు. ముందుగా గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి ఉమంగ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలి.




# ఈ నెలలో 14 రోజులు బ్యాంకులకు సెలవులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశం మొత్తం ఆర్బీఐసెలవు క్యాలెండర్‌లో మొత్తం14బ్యాంకులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఏ తేదీలో, ఏ కారణంతో ఏ రాష్ట్రంలో బ్యాంకులకు సెలవులు ఉండబోతున్నాయో చూద్దాం. ఫిబ్రవరి 02, ఆదివారం- బ్యాంకులకు వారంతపు సెలవు.ఫిబ్రవరి 03, సోమవారం సరస్వతి పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఫిబ్రవరి 08, శనివారం - రెండో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంక్లకు హాలిడే. ఫిబ్రవరి 09, ఆదివారం - బ్యాంకులకు వారంతపు సెలవు. ఫిబ్రవరి 11, మంగళవారం - థాయ్ పూసం సందర్భంగా చెన్నైలో బ్యాంకులకు సెలవు. ఫిబ్రవరి 12, బుధవారం - శ్రీ రవిదాస్ జయంతి సందర్భంగా సిమ్లాలో బ్యాంకులకు సెలవు. ఫిబ్రవరి 15, శనివారం - ఇంఫాల్‌లో సందర్భంగా బ్యాంకులకు సెలవు.ఫిబ్రవరి 16, ఆదివారం - బ్యాంకులకు వారంతపు సెలవు. ఫిబ్రవరి 19, బుధవారం - ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బేలాపూర్,ముంబై, నాగ్‌పూర్‌లో బ్యాంకులకు హాలిడే. ఫిబ్రవరి 20, గురువారం - మిజోరం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అవతరణ దినోత్సవాల సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో బ్యాంక్‌లు మూసి ఉంటాయి. ఫిబ్రవరి 22, శనివారం - నాలుగో శనివారం సందర్భంగా దేశ వ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు. ఫిబ్రవరి 23, ఆదివారం - బ్యాంకులకు ఆదివారం వారం సెలవు.ఫిబ్రవరి 26, బుధవారం - మహాశివరాత్రిపండుగ సందర్భంగా దేశవ్యా ప్తంగా బ్యాంకులకు సెలవు.




ఫిబ్రవరి 28, శుక్రవారం-లోసార్ సందర్భంగా గ్యాంగ్ టక్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps